Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 221 Issue No : 221 | గురువారం Thursday | జూన్ 18, 2026 18 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అందరిని పీడించి ఏడ్పించే కార్యాలయమా..!

- లంచాల కోసం పేదల బ్రతుకులనే లూటీ చేస్తారా..
- దళితులంటే అంత చిన్న చూపా..
- పట్టా భూములకు కూడా పరిరక్షణ కరువా..
- నకిలీ పట్టాలకు ఏది అడ్డురాదా..
- మొన్న పూడి బత్తెమ్మ..నేడు పారి రవి..
- ఇంకెన్ని కొంపలు కూలుస్తుంటారు ఈ అధికారులు..
- అనర్హులకు అడ్డగోలుగా పట్టాలివ్వచ్చా..
- పత్రికా విలేకరులంటే కొమ్ములు ఉంటాయా..
- అక్కడ ఇచ్చిన అక్రమ పట్టాలెన్ని,సక్రమ పట్టాలెన్ని..
- పట్టాలు ఇచ్చేది వీరే..పొట్టలు నింపుకునేది వీరే..
- పేదల పొట్ట కొట్టేది వీరే..
- లంచాల కోసం ఇన్ని లుచ్చా పనులు చేస్తారా..
- పొలము ఉండేది ఎంత... పట్టాలు ఇచ్చేది ఎన్ని..
- ఎవడు రాసాడు ఈ అడ్డగోలు రాజ్యాంగం.
- ఏ రాజ్యాంగం చెప్పింది ఇలా అడ్డగడ్డి తినమని.
- పేదల బ్రతుకులు ఛిద్రమవుతున్నా పై అధికారులు పట్టుంచుకోరా
- పట్టాలిచ్చేటప్పుడు వీరి కళ్ళకు కనపడలేదా
- నోట్ల కట్టల కోసం పేదల నోటికాడి కూడు దూరం చేస్తారా
- ఇదేనా గ్రామ స్వరాజ్యమంటే
- ఇది గ్రామ స్వరాజ్యమా..అవినీతి రాజ్యమా
- పేదవాడి బ్రతుకుకు అర్థం లేదా
- ఈ అవినీతి అధికారుల అవినీతికి అడ్డుకట్ట పడేదెన్నడు...?

# అది ఏర్పేడు రెవెన్యూ కార్యాలయమా..?






(రామమోహన్ రెడ్డి) :

తహసీల్దార్ కార్యాలయం (మండల రెవెన్యూ కార్యాలయం లేదా (ఎం.ఆర్.ఓ.ఆఫీస్) మండల స్థాయిలో రెవెన్యూ పాలన, భూ రికార్డుల నిర్వహణ, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూసే అత్యంత కీలకమైన ప్రభుత్వ విభాగం. ఇది జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. తహసీల్దార్ కార్యాలయంలో భూముల వివరాలు, పహాణీలు, అడంగల్, మరియు హక్కుల పత్రాలను (ఆర్.ఓ.ఆర్-1బీ) జారీ చేయడం. కుల, ఆదాయ, నివాస, మరియు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్లను జారీ చేయడం. కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డు) కోసం దరఖాస్తులను స్వీకరించడం మరియు మార్పులు చేయడం. భూమి శిస్తు, వ్యవసాయేతర భూముల అంచనా మరియు ఇతర ప్రభుత్వ బకాయిలను వసూలు చేయడం. వ్యవసాయ భూములకు సంబంధించిన వివరాల నమోదు, రైతు భీమా మరియు ప్రభుత్వ సహాయం అందేలా పర్యవేక్షించడం ప్రధాన బాధ్యత గా పరిగణిస్తారు. గ్రామ స్థాయిలో భూ రికార్డుల నిర్వహణ, రెవెన్యూ వసూళ్లు, మరియు ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన ఒక కీలకమైన ప్రభుత్వ యంత్రాంగం వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి) వ్యవస్థ.

2 మిగతా..




# ఒప్పందం ఫైనల్ కాదు..

**» ఇరాన్ దురుసుగా ప్రవర్తిస్తే..మళ్లీ బాంబులు వేస్తాం : ట్రంప్**

పారిస్ : ఇరాన్‌తో అమెరికా శుక్రవారం కుదుర్చుకోనున్న అవగాహన ఒప్పందం ఫైనల్ కాదని.. ఒకవేళ ఇరాన్ దురుసుగా ప్రవర్తిస్తే కచ్చితంగా దానిపై మళ్లీ బాంబులు వేస్తాం అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి హాజరైన ట్రంప్ తన సహచరుడు ఈజిప్టు అధ్యక్షుడు అల్ సిసితో కలిసి బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రంప్ ఇరాన్ ఒప్పందం గురించి మాట్లాడారు. 'ఇరాన్‌తో కుదిరే ఒప్పందం ఫైనల్ కాదు. ఇరాన్ ప్రవర్తన నచ్చకపోతే దానిపై మళ్లీ బాంబులు కురిపిస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ ఒప్పందం పట్ల మార్కెట్లు చాలా సంతోషంగా ఉన్నాయి అని ఆయన అన్నారు.

- మిగతా 2లో..



## టెలిగ్రామ్ పై నిషేధం ప్రధాని మోడీ కొత్త ఎత్తుగడ

**» రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ : 'టెలిగ్రామ్ పై నిషేధం' అనేది ప్రధాని మోడీ కొత్త ఎత్తుగడ అని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పేపర్ లీక్ మాఫియాపై చర్యలు చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్రం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటుందని బుధవారం ఎక్స్ లో పేర్కొన్నారు. నీట్ -యుజి ప్రశ్నాపత్రాల లీక్ ఆందోళన నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్ పై కేంద్రం మంగళవారం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. 'టెలిగ్రామ్ పై నిషేధం' దొంగను పట్టుకోవడానికి బదులుగా, బాధితుడి ఇంటి తలుపుకు తాళం వేయడం వంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో..

## యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి



**» 21 యోగా దినోత్సవానికి పటిష్టంగా ఏర్పాట్లు చేయాలి » అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు సూచన**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో, ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 'యోగాంధ్ర-2026' ఏర్పాట్లపై బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. యోగా దినోత్సవాన్ని కేవలం కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు. శాఖల మధ్య సమన్వయం మరింత బలంగా ఉండాలని, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయి

2 మిగతా..

## ధైర్యం ఉంటే చర్చకు రావాలి

**» వైఎస్.జగన్ కు మంత్రి లోకేష్ ఛాలెంజ్**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లి నివాసానికి సమీపం నుంచి ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఛాలెంజ్ చేశారు. తాడేపల్లిలోని జగన్ ఇంటికి కేవలం 200 మీటర్ల దూరంలో ఉండి మాట్లాడుతున్నానని, గొడ్డలి పార్టీ నేతల్లా బురద చల్లి పారిపోయే రకం తాము కాదన్నారు. ఎపి మెగా డీఎస్సీ (ఇూజ) నిర్వహణ, టీచర్ పోస్టుల నియామకాలపై ప్రతిపక్షాలకు ఎలాంటి అనుమానాలున్నా, వాటికి సమాధానం చెప్పేందుకు తానే స్వయంగా సిద్ధంగా ఉన్నానని, ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.

జగన్ ఎన్ని జన్మలెత్తినా ఎపి లో డీఎస్సీ నియామకాలను ఆపలేరని లోకేష్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లా 'సాక్షి క్యాలెండర్' కాకుండా, తాము నిరుద్యోగుల కోసం నిజమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నామని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించి ఉంటే వారికి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియపై అవగాహన

2 మిగతా..




## గుజరాత్ వడోదరలో రోడ్డు ప్రమాదం

**» ఆరుగురు మృతి**
**» 20 మందికిపైగా గాయాలు**

అహ్మదాబాద్ : గుజరాత్ వడోదరలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ట్రక్కును ఓ ప్రయివేటు బస్సు వచ్చి ఢీకొనడంతో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి గాయాలయ్యాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కొటాంబి గ్రామ సమీపంలో వడోదర - హలోల్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. టైర్లలో గాలిని చెక్ చేసుకోవడానికి హైవేపై రోడ్డు పక్కన డ్రైవర్ ట్రక్కును పార్క్ చేశాడు. ఈ సమయంలోనే రాజస్థాన్ నుంచి గుజరాత్‌లోని సూరత్‌కి వెళుతున్న ఓ ప్రయివేటు బస్సు ఆగి ఉన్న ట్రకున్న బలంగా ఢీకొట్టింది.

2 లో

# అద్దాల మేడలో ఉంటూ రాళ్లేస్తే రాళ్లే పడతాయి

**వైఎస్సార్సీపీని తిట్టడానికే అనిత పనికొస్తున్నారు**

» గతంలో భారతమ్మ, విజయమ్మపై నీచపు వ్యాఖ్యలు » రోజాపై పవన్ , టీడీపీ నేత బండారు వ్యాఖ్యలేంటి ? » సాయికృష్ణది పోలీసులు చేసిన హత్యే » కొడుకు ఆచూకీ తెలియక తల్లి వ్యథ » పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం » శవం కూడా దొరక్కుండా కాల్చేశారు » పోలీసులే చంపేస్తే ఇక కోర్టులెందుకు ? » చనిపోయిన సాయికృష్ణపై దుష్ప్రచారాలు » ఎన్నికల్లో వాడుకున్నప్పుడు ఇవన్నీ గుర్తులేదా ? » సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ దర్యాప్తు చేయించాల్సిందే - మాజీమంత్రి పేర్ని నాని



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : విజయవాడలో క్షీణించిన శాంతిభద్రతలకు విజయవాడలో పోలీసుల చేతిలో హత్యకు గురైన సాయికృష్ణ ఉదంతమే నిదర్శనమని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. పోలీసులే ఎత్తుకొచ్చి,చంపేసి, శవం కూడా దొరక్కుండా కాల్చేస్తే.. ఇక చట్టం ఎందుకు ? కోర్టులెందుకని పేర్ని నాని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాయికృష్ణ హత్యపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని పేర్ని నాని డిమాండ్ చేశారు. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హోంమంత్రి అనితను కించ పరిచేలా మాట్లాడారంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రచారాలపై పేర్ని నాని ఫైర్ అయ్యారు. హోంమంత్రి అనిత గతంలో వైఎస్సార్సీపీ నేతలపై, జగన్మోహన్ రెడ్డి గారి కుటుంబంలో మహిళలపై చేసిన వ్యాఖ్యల్ని గుర్తుచేసుకోవాలని హితవు పలికారు.

**అమర్నాథ్ మాటల్ని పక్కదోవ పట్టిస్తారా ? :**

వైఎస్సార్సీపీ నేత గుడివాడ అమర్నాథ్... హోంమంత్రి అనితను కించపరిచారని, ఆమె మేకప్ గురించి మాట్లాడారని, తద్వారా రాష్ట్రంలో మొత్తం స్త్రీ సమాజాన్ని కించపరిచారంటూ కూటమి పార్టీలు నానా హంగామా చేస్తున్నాయి. నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ నాయకులు అతిగా స్పందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కూడా మహిళల కట్టుబొట్టు గురించి మాట్లారంటూ ట్వీట్లు కూడా పెడుతున్నారు. అసలు అమర్నాథ్ మాట్లాడింది మేకప్ గురించి మాత్రమే. కట్టు బొట్టు గురించి ఎక్కడా మాట్లాడలేదు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు హోంమంత్రి కూడా సంప్రదాయబద్ధంగా ఉండాలి కదా. రాజకీయాల్లో కొందరికి బలహీనతలు, దీర్ఘకాలిక రుగ్మతలు ఉంటాయి. ఇందులో ఓరల్ డయేరియా ఒకటి. హోంమంత్రి నోటి నుంచి మాటలు ఇలాగే ప్రవాహంలా వస్తుంటాయి.

» వివరాలు 2లో..

## జోన్-2 రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పి.తిమ్మప్ప



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : సమాచార పౌర సంబంధాల శాఖ జోన్-2, విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (రీజినల్ జాయింట్ డైరెక్టర్) పి. తిమ్మప్ప బుధవారం అధికారికంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు.

2 లో..

ప్రజాభూమి

గురువారం, జూన్ 18, 2026



## గుజరాత్ వడోదరలో రోడ్డు ప్రమాదం

దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా... 20 మందికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని వెంటనే చికిత్స కోసం ఆసుప్రతికి తరలించామని వడోదర ఎస్పి సుశీల్ అగర్వాల్ తెలిపారు. వడోదర గ్రామీణ ప్రాంతంలోని జరోద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అలాగే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన బస్సును రోడ్డుపై నుంచి తొలగించి.. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పి సుశీల్ అగర్వాల్ వెల్లడించారు.

## ఒప్పందం ఫైనల్ కాదు..

అలాగే ఇప్పటివరకు ఇరాన్‌పై జరిగిన యుద్ధం నేపథ్యంలో అమెరికా ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టదు. ఇరాన్‌లో పెట్టుబడులు పెట్టొద్దని గల్ఫ్ దేశాలని అమెరికా కోరలేదు. ఒకవేళ అవి పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకుంటే.. అమెరికా అభ్యంతరం తెలపదు అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## యోగా దినోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి

ప్రధాన ఈవెంట్‌గా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. అలాగే యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆయుష్ శాఖ అధికారులు, అలాగే ప్రకృతి వైద్యం, యోగా సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. వారు యోగా కార్యక్రమాల అమలు, ప్రజల భాగస్వామ్యం పెంపుపై ఈ సమావేశంలో చర్చించారు.

## ధైర్యం ఉంటే చర్చకు రావాలి

ఉండేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పులివెందుల ఎమ్మెల్యే అయిన మాజీ ముఖ్యమంత్రి జగన్.. బెంగళూరు, తాడేపల్లి, హైదరాబాద్ లూప్‌ను వీడి, ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తేనే ఇక్కడి అభివృద్ధి కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఎప్పుడూ రౌడీల మధ్య ఉండే వైసిపి అధినేత జగన్, మహిళలను కించపరిచే వారిని, తిట్టే వారిని తన చుట్టూ పెట్టుకుంటారని విమర్శించారు. గత ప్రభుత్వంలో కోడిగుడ్డుకు, పరిశ్రమకు తేడా తెలియని వాళ్లు మంత్రులుగా చేయడం వల్లే రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయంటూ నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమర్నాథ్‌పై జగన్ ప్రశంసలు దురదృష్టకరమని, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రెస్‌మీట్‌పై జగన్ ప్రశంసలు కురిపించడం దురదృష్టకరమని లోకేష్ వ్యాఖ్యానించారు. ఒకవేళ వైసిపి నేతలు హోం మంత్రి వంగలపూడ అనితని అవమానించినట్లే, జగన్ భార్య భారతీరెడ్డిని లేదా ఆయన ఇద్దరు కుమార్తెలను ఎవరైనా అవమానిస్తే జగన్ ఇలాగే శభాష్ అంటారా ? అని నిలదీశారు. టిడిపి పార్టీకి అలాంటి నీచమైన సంస్కృతి లేదని, అందుకే జగన్ కుటుంబ సభ్యులను సోషల్ మీడియాలో కించపరిచిన వారిపై కూడా తాము చర్యలు తీసుకున్నామని లోకేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయినందుకు చాలా బాధపడ్డాను. కానీ ఇక్కడి నుంచే నెగ్గాలని భావించాను. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లతో పోరాడి ఇదే సీటు తీసుకున్నాను. ఎపి లో టాప్ 3 మెజారిటీ నియోజకవర్గాల్లో ఒకటిగా మంగళగిరి నిలిచింది. తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నాం. అన్నా క్యాంటీన్లు తెరిచి తక్కువ ధరకు పేదల ఆకలి తీర్చుతున్నాం. అనాడు అన్న ఎన్టీఆర్ స్థాపించిన లైబ్రరీని అభివృద్ధి చేస్తున్నాం. చిన్న కార్పొరేషన్లో భూగర్భ డ్రైనేజీని తీసుకురావడంలో ఎంపి కృషి ఉంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో మంగళగిరి నియోజకవర్గం ముందుండేలా కృషి చేస్తానన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల ఫించన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. తల్లికి వందనంతో ఎంత మంది పిల్లలున్నా వారికి ఆర్థిక సాయం. అన్నదాతలకు కేంద్రం, రాష్ట్రం కలిపి 20 వేలు ఏడాదికి ఇస్తున్నాం. ా×= ఓటింగ్ ప్రక్రియపై అనుమానాలు వద్దన్నారు. కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని కొత్త వారికి సైతం సూచిస్తున్నామని' అన్నారు. ఎపి మెగా డీఎస్సీ నిర్వహణ, ఉపాధ్యాయ పోస్టుల నియామకాలపై ప్రతిపక్షాలకు ఉన్న అనుమానాలకు సమాధానం చెప్పేందుకు లోకేష్ జగన్‌మోహన్ రెడ్డికి చర్చకు రావాలని సవాల్ విసిరారు.

## జోన్-2 రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పి.తిమ్మప్ప

నగరంలోని ఎన్జీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ... సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, తోటి అధికారులు, కార్యాలయ సిబ్బంది, జోన్ -2 పరిధిలోని డి.ఐ.పి.ఆర్.ఓ లు , డిప్యూటీ డైరెక్టర్లు, డీఈ లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఏఈ లు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారుల (డీఐపీఆర్వోలు) , పిఆర్వోలు , ఇంజనీరింగ్ సిబ్బంది సహకారం, సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల ప్రచారాన్ని మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని పి. తిమ్మప్ప తెలియజేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిజం లో పీజీ పూర్తి చేసి ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా 1996 లో సమాచార శాఖ పిఆర్వో గా చేరిన తరువాత 30 సంవత్సరాల సర్వీసులో అనంతపురం, కడప, కర్నూలు, తిరుపతి, తిరుమల, చిత్తూరు, హైదరాబాద్ సెక్రటేరియట్ లో పనిచేసారు. సమాచార శాఖ మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి ఓఎస్డీ గా, సమాచార శాఖ కమిషనరేట్, కాకినాడ ఐ అండ్ పీ ఆర్ డీడీ గా పలు హోదాల్లో పనిచేయడంతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఉత్తమ అధికారిగా, 15 సార్లు ఉత్తమ అధికారిగా వివిధ కలెక్టర్ల నుంచి అవార్డులు పొంది, ఇటీవల జేడీ గా ప్రభుత్వ ఉత్తర్వులతో పదోన్నతి, పోస్టింగ్ ఆర్డర్స్ తో ఆర్ జె డి జోన్ -2 గా ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 8 జిల్లాలకు సమాచార శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ అధికారులతో, సిబ్బందితో సమావేశమై, ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, శాఖా పరమైన ప్రాధాన్యత అంశాలపై సమీక్ష నిర్వహించి, సమన్వయంతో పనిచేసి శాఖ పనితీరును మరింత మెరుగుపర్చాలని పి. తిమ్మప్ప సూచించారు.

## అది ఏర్పేడు రెవెన్యూ కార్యాలయమా..?



ఇది రెవెన్యూ శాఖలో అత్యంత ప్రాథమికమైనది.ముఖ్యంగా వీఆర్వో వ్యవస్థ గ్రామీణ ప్రాంతాలలో భూమికి సంబంధించిన అన్ని రకాల వ్యవహారాలను చక్కదిద్దడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు.గ్రామాల్లో భూముల విస్తీర్ణం, హద్దులు, మరియు వాటి యజమానుల వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేసి భద్రపరుస్తారు.కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు వంటివి జారీ చేయడంలో వీఆర్వో ప్రాథమిక పరిశీలన చేసి సిఫార్సు చేస్తారు. భూమి కొలతలు, సర్వేల సమయంలో సర్వేయర్లకు సహాయపడటం మరియు వివాదాలను పరిష్కరించడంలో సహకరిస్తారు. వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూస్తారు. సర్వేయర్ అంటే భూమి యొక్క కొలతలు, సరిహద్దులు మరియు విస్తీర్ణాన్ని కొలిచే మరియు అంచనా వేసే నిపుణుడు. వీరు భూమి యొక్క స్వరూపాన్ని మ్యాపుల రూపంలో తయారుచేస్తారు.

సర్వేయర్ భూమి యొక్క చట్టపరమైన సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి, ఆస్తి ఎక్కడ మొదలవుతుందో, ఎక్కడ ముగుస్తుందో గుర్తిస్తారు.ఏదైనా భవనం, రోడ్డు లేదా వంతెన నిర్మాణం చేపట్టే ముందు, ఆ స్థలం యొక్క కొలతలు, ఎత్తులు మరియు వాలులను కొలుస్తారు. భూమి, నీరు మరియు భౌగోళిక లక్షణాలను మ్యాపింగ్ చేయడం ద్వారా మ్యాప్‌లను తయారు చేస్తారు. డిప్యూటీ తహశీల్దార్ అనేది రాష్ట్ర ప్రభుత్వాల రెవెన్యూ శాఖలో తహసీల్దార్‌కు అధీనంలో పనిచేసే ఒక ముఖ్యమైన గెజిటెడ్ ప్రభుత్వ పదవి. తాలూకా లేదా మండల స్థాయిలో రెవెన్యూ పాలనను పర్యవేక్షించడంలో, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఈ అధికారి కీలక పాత్ర పోషిస్తారు.

డిప్యూటీ తహసీల్దార్ హోదాలో అధికారులు అనేక రకాల బాధ్యతలను నిర్వర్తిస్తారు.తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే దస్త్రాలను పరిశీలించి, తగిన ఆదేశాల కోసం సిద్ధం చేయడం.రెవెన్యూ సిబ్బందిపై పర్యవేక్షణ, కార్యాలయ నిర్వహణ మరియు క్రమశిక్షణను కాపాడడం.వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, నివేదికలు సమర్పించడం.ప్రభుత్వ భూములు, వనరుల తనిఖీ మరియు కీలకమైన రికార్డుల ధృవీకరణ బాధ్యతలు నిర్వర్తించడం.ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన విచారణలు నిర్వహించడం వీరి బాధ్యత. భారతదేశంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఒక ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్ స్థాయి అధికారి. తహసీల్దార్‌కు ప్రధాన అసిస్టెంట్‌గా ఉంటూ, మండల లేదా సర్కిల్ స్థాయిలో భూమి శిస్తు వసూలు, రెవెన్యూ రికార్డుల నిర్వహణ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పర్యవేక్షించడం వీరి ప్రధాన బాధ్యత.వీరు గ్రామ స్థాయిలో వీఏవో (గ్రామ రెవెన్యూ అధికారి) మరియు పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా రికార్డులు నిర్వహిస్తున్నారో లేదో తనిఖీ చేస్తారు. ప్రభుత్వానికి రావాల్సిన భూమి శిస్తు, పన్నులు మరియు ఇతర బకాయిలను సక్రమంగా వసూలు అయ్యేలా చూస్తారు. సర్వే రాళ్ళు తనిఖీ చేయడంతో పాటు, 100 శాతం పంటల వివరాలను పరిశీలిస్తారు.నీటిపారుదల మరియు భూముల సరిహద్దులకు సంబంధించిన వివాదాలను విచారించి పరిష్కరిస్తారు.సామాజిక సంక్షేమ పథకాలు, పెన్షన్లు, భూసేకరణ మరియు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలను పర్యవేక్షిస్తారు

ఇది సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఏర్పాటు చేసి పేద ప్రజల రక్త మాంసాలు చెమటగా మార్చి తినే తిండి త్రాగే నీరు పేల్చే గాలి ఇలా పంచవాయువులతో పాటు ఇతర వారికోసం వాడే వాహన వస్తు పన్నుల ద్వారా ప్రభుత్వం కు వచ్చే పేదల కష్టాన్ని ప్రభుత్వ అధికారులు అన్న హోదా ఇచ్చి చల్లటి చక్కటి వసతులు ఇచ్చి పేద ప్రజలకు సేవ చేయండని అంటుంటే ఆ పేదవాడి ప్రాణాలను కూడా తీసి వేయడానికి ఏమాత్రం వెనుకాడని స్థితిలో ఆయా ప్రాంత ప్రజలు ఉండటం వారు చేసుకున్న దౌర్భాగ్య మని చెప్పాలి. ఈ దేశానికి స్వాతంత్ర్యం రాకమునుపే పరాయి దేశస్తులు పాలించిన ఈ ప్రాంతంలో ఉన్న భూముల సరిహద్దులు, సర్వే నెంబర్ ఆధారంగా చక్కగా ఆర్ ఎస్ ఆర్ అనే రికార్డ్ ల ద్వారా చక్కగా ఏర్పాటు చేసి నప్పటికి అవినీతి అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేయని తప్పంటు లేదని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. ఆనాదిగా వస్తున్న వారసత్వపు భూములను సైతం భూ మార్పిడికి వెనుకాడని నేటి పరిస్థితులలో ఇక పేదలకు పంపిణీ చేసిన డికెటి బంజరు భూముల్లో బక్క చిక్కిన పేద బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు బజారుకీడుస్తూ వారి జీవన స్థితి గతులను చిన్నాభిన్నం చేయడానికి సిద్దమవుతున్నారు ఈ రెవెన్యూశాఖ అధికారులు.

ఇది ఎక్కడ ఏమిటే అన్న వివరాలలోకి వెళితే తిరుపతి జిల్లా ఎర్పేడు తహసీల్దార్ కార్యాలయం పలు వివాస్పద అంశాలకు దారి తీస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఉన్న డిప్యూటీ తహసీల్దార్ మండల సర్వేయర్, చిందే పల్లి గ్రామ విఆర్వో,ఎండి పొత్తూరు గ్రామాల విఆర్వో ల పై ఆవేక రకాల అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎండి పొత్తూరు కు చెందిన ఓ పేద దళిత మహిళ పుత్తూరు బత్తెమ్మ గత పదనాలుగు సంవత్సరాల నుండి తన పొలం కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి వేసారి పోయి చివరికి తనను లంచం ఇవ్వలేదని ఆ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్ ,విఆర్వో అవమానించారని తిరుపతి ప్రెస్ క్లబ్ సాక్షిగా కన్నీటి పర్యంతం అయినా కూడా ఉన్నతాధికారులు కనీస విచారణ చేయలేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. దళితుల పట్ల చిన్న చూపిన విషయం నిరూపితం అవ్వదన్న అహంకారంతో అధికారం తమకే చెల్లుబాటు అవుతుందని పేద ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్లే పలు పత్రికల వారికి ఇప్పటికే పలు చోట్ల విలువైన స్థలాలు కట్టబెట్టి తమ అవినీతి బైటికి రాకుండా చూసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇలాంటి దురదృష్టకర సంఘటనలు అనునిత్యం అక్కడ జరుగుతున్న కూడా ఆ అన్యాయాన్ని అరికట్టేందుకు పాటుబపడాల్సిన కొంతమంది పత్రికల వారు మరిన్ని పట్టాలు పొంది పబ్బం గడుపుకునేందుకు పక్కా వ్యహరచన చేసుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలి అవినీతి అధికారులతో అంటకాగుతూ ఉన్నారనేది అక్కడి ప్రజల ద్వారా వెల్లడి అవుతోంది. అయితే ఇది ఎంత వరకు నిజం అన్నది ఆలోచన చేస్తే జూన్ నెలలో చిందే పల్లి విఆర్వో నిర్వాహకం సంబ్రాచ్చర్యానికి గురిచేస్తోంది.పారి రవి అనే దళిత రైతు కు 1995 లో ప్రభుత్వం మంజూరు చేసిన సర్వే నెంబర్ 23/5/15లా నందు ఉన్న విస్తీర్ణం ఒక ఎకరం పద్దెనిమిది సెంట్ల పొలము కు సంబంధించి పట్టా ను మంజూరు చేసి మ్యూటెషన్ కు కూడా కాగితాలు ఇచ్చి పదిహేను రోజుల తరువాత ఆ సర్వే నెంబర్ లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ పట్టాలు మంజూరు చేసి ఉన్నారని నోషినల్ ఖాతా నుండి తొలగించుటకు వీలు కాదని ఒక ఎండార్స్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకొన్నారని బాధిత రైతు ఆవేదన చెందుతున్నారు. కేవలం పైన చెప్పబడిన అధికారులు పుత్తూరు బత్తెమ్మ విషయంలో ఏ విధంగా చేశారో పారి రవి పొలం విషయంలో అలానే చేసారని బాధితులు వాపోతున్నారు.

అయితే చిందేపల్లి గ్రామ విఆర్వో మునిస్వామి ఇచ్చే సమాధానం చాలా హాస్యాస్పదంగా ఉందని చెప్పాలి. ఉండేది 200 ఎకరాల పొలమయితే అదనంగా మరో 170 ఎకరాల పొలము కు సంబంధించి పట్టాలు ఇచ్చారని చెప్పుకు వస్తూ ప్రభుత్వం నోషనల్ ఖాతా సవరణలకు అనుమతులు ఇవ్వలేదనే దాటవేత సమాధానం చెప్పడం విడ్డురంగా ఉంది.అయితే ఈ విఆర్వో వెనుక సర్వేయర్ డిప్యూటీ తహసీల్దార్ ఉండి ముగ్గురు కలిసి ఇలా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని చులకన చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనే బలమైన ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఇదే అధికారులు ఇటీవల కాలంలో ఓ ఏడు ఎనిమిది మంది రైతుల పొలాలకు సంబంధించి వెబ్ ల్యాండ్ లో మార్చడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చూసి ఇది గ్రామ స్వరాజ్యమా లేక అవినీతి రాజ్యమా అన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఎవరి పొట్టకూటి కోసం పేదల పొట్ట కొట్టి వారి నోటి కాడి కూడును దూరం చేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏర్పేడు మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### టెలిగ్రామ్ పై నిషేధం ప్రధాని

## మోడీ కొత్త ఎత్తుగడ

లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌లో చదువుకుంటున్నారని అన్నారు. పేపర్ లీక్ లను అడ్డుకుంటామంటూ టెలిగ్రామ్ ను విద్యార్థుల నుండి దూరం చేయడం సరికాదని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌లో నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, చర్చలు, ప్రిపరేషన్ కోసం చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు ఎలా పరిష్కారం అవుతుందని ప్రశ్నించారు. అనంతరం వాట్సప్ పై నిషేధం విధిస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. నీట్ పరీక్ష రోజున విద్యార్థులను తనిఖీ చేస్తారని, వారి జేబులను కత్తిరిస్తారని, కానీ ప్రభుత్వ పర్యవేక్షణలోనే పేపర్ లీక్ మాఫియా పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రాలను ఐఎఎఫ్ విమానాల్లో తరలించడం, ఇదంతా కేవలం విద్యార్థులను మభ్యపెట్టే హడావుడి, నాటకీయ చర్యలు మాత్రమేనని విమర్శించారు. సమస్య మూలాలపై చర్యలు తీసుకోకుండా, విద్యార్థుల భవిష్యత్తును అంధ:కారంలో పడేస్తోందని మండిపడ్డారు. మోడీజి ఇకనైనా నాటకాలు ఆపాలని, విద్యార్థులపై కాదు మాఫియాపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేదంటే తమ హక్కులను ఎలా సాధించుకోవాలో దేశంలోని యువతకు బాగా తెలుసని హెచ్చరించారు.



# అద్దాల మేడలో ఉంటూ రాళ్లేస్తే రాళ్లే పడతాయి

సభ్యతా, సంస్కారం లేకుండా అందరినీ విచ్చలవిడిగా తిట్టేస్తుంటారు. కానీ సమాజం నుంచి మాత్రం మన్నన, గౌరవం కోరుకుంటారు. ఇది ఎంతవరకూ ధర్మం ? అద్దాల మేడలో కూర్చుని సమాజం మీద రాళ్లు వేస్తే తిరిగి రాళ్లే వస్తాయన్న విషయం లోకేష్, పవన్ కు తెలియదా ? లోకేష్, చంద్రబాబు చుట్టూ చండాలపు, దిగజారిన మనుషులు ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలి.

**హోంమంత్రి వ్యాఖ్యలు మర్చిపోయారా ? :** ఒక్క రోజైనా హోంమంత్రి బాధ్యతగా వ్యవహరించారా? సంస్కారవంతంగా మాట్లాడారా ? ఓ మాజీ మంత్రిని పట్టుకుని ఎవడో మాట్లాడుతున్నాడని హోంమంత్రి చెప్పలేదా ?, మీ ఇష్టం గుడ్లు కావాలంటే పగలగొట్టుకుని ఫ్రైడ్ రైస్ లు వండుకోండి. కానీ హోంమంత్రి గారి నోటికి హద్దు ఉండాలి కదా. ముందు మీరు సభ్యతగా విమర్శలు చేయండి. చంద్రబాబు, లోకేష్ మీకు హోంమంత్రి కుర్చీ ఇచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల్ని కించపర్చడానికి పనిముట్టుగా వాడుకుంటున్నారు. వాయనం ఇస్తే తిరిగి వాయనం ఇస్తారన్న విషయం టీడీపీ నేతలు గుర్తుంచుకోవాలి. వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతమ్మపై అనిత చేసిన వ్యాఖ్యలు పవన్, లోకేష్ కు గుర్తులేవా ? అనిత మాటల్ని ఏరోజూ తప్పని, మాట్లాడొద్దని ఏ రోజైనా చంద్రబాబు, లోకేష్ చెప్పారా ? మీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాజీ మంత్రి రోజాపై చేసిన జుగుప్సాకర వ్యాఖ్యలు ఇంకా జనం మర్చిపోలేదు. రోజాను నీచంగా తిట్టిన ఈ వ్యక్తిని పవన్ కళ్యాణ్ మెచ్చుకుని, అభినందించారని ఆయనే సిగ్గులేకుండా చెప్పుకుంటున్నాడు. ఇదేనా నీతులు మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ సంస్కారం ? మంత్రిగా ఉన్న రోజాను డైమండ్ అని సంభోదిస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయలేదా ? అంటే పవన్ కళ్యాణ్ కు మంత్రి పదవితో పాటు సంస్కారం కూడా కొత్తగా వచ్చిందన్నమాట. సుగాలి ప్రీతి కోసమే పార్టీ పెట్టానని పవన్ కళ్యాణ్ గతంలో చెప్పుకున్నారు. ఇప్పుడు హోంమంత్రి అనితను కూడా అమాయకురాలిని చేసి లోకేష్, పవన్ రాజకీయానికి వాడేసుకుంటున్నారు. అసలు అనిత కట్టుబొట్టు గురించి ఎవరు మాట్లాడారో పవన్ కళ్యాణ్ చెప్పాలి.

**అమర్నాథ్ కేసులకు భయపడే వ్యక్తి కాదు :** లోకేష్ గతంలో వైఎస్ భారతమ్మ గారి గురించి, ఆమె కుమార్తెల గురించి ఇష్టారాజ్యంగా మాట్లాడారు. కానీ ఇప్పుడు సంస్కారం గురించి, అమర్నాథ్ గురించి మాట్లాడుతున్నారు. మీ ఇంట్లో వాళ్లు తప్ప మిగతా వాళ్లు ఆడవాళ్లు కాదా ? లోకేష్ అధికార మదంతో జగన్మోహన్ రెడ్డి గారి గురించి, వారి ఇంట్లో మహిళల గురించి మాట్లాడొచ్చు. ఇతరులు మాట్లాడితే మాత్రం సహించలేరు. మీ చేతిలో ఎల్లో మీడియా ఉంది కాబట్టి ఇష్టారాజ్యంగా ఇతరులపై రాతలు రాయిస్తారు. ఓ మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి గారి గురించి, కుమార్తెల గురించి మీరు ఇలా మాట్లాడొచ్చా ? మీరు ఇలా రెచ్చగొడితే మీ ఇంట్లో ఆడవాళ్ల గురించి కూడా ఇతరులు మాట్లాడకుండా ఉంటారా ? రెడ్ బుక్ పేరుతో లోకేష్ ఈ రాష్ట్రాన్ని పూర్తిగా దిగజార్చారు. అమర్నాథ్ ఏ మహిళ గురించి ఏం మాట్లాడారు ? అమర్నాథ్ కు లోకం తెలియకముందే తండ్రి చనిపోతే అక్క సంరక్షణలో పెరిగినవాడు. తండ్రి లేకుండా పెరిగిన వాడు, తల్లి తాటున అక్క సంరక్షణలో పెరిగిన వ్యక్తి. అతను స్త్రీ సమాజం గురించి ఎలా మాట్లాడతారు ? మీరు కావాలనే నీచంగా దిగజారి మాట్లాడుతున్నారు. అమర్ పై రాష్ట్రంలో ఓ పది ప్రాంతాల్లో కేసులు పెట్టి తిప్పాలని పోలీసుల నుంచి ఇప్పటికే మాకు సమాచారం ఉంది. పది కాకపోతే 15 కేసులు పెట్టుకోండి, పోలీసు స్టేషన్లు తిప్పండి, ఇవన్నీ చేసి అమర్నాథ్ ను వైఎస్సార్సీపీలో పెద్ద నాయకుడిని మాత్రమే చేయగలరు. గుర్తుపెట్టుకోండి. అమర్నాథ్ ను మీ తప్పుడు కేసులు, అరెస్టులు ఏమీ అతని రోమం కూడా కదల్చలేరు. అతను రాజకీయంగా పెద్ద నాయకుడు అవుతారు అంతే. అంబటి రాంబాబు ఇంటి మీదకు ఇలాగే వెళ్లి ధ్వంసం చేసి ఎదురు కేసులు పెట్టి అరెస్టు చేస్తే మా కులానికి టైగర్ అయ్యాడు. మీ చర్యలతో అంబటి రాంబాబును ఈ రాష్ట్రానికి ఓ పెద్ద నాయకుడిని చేశారు. ఇప్పుడు అమర్నాథ్ నూ కేసులతో వేధించాలని చూస్తే అతను భయపడతాడా ? అతను గుడివాడ గుర్నాథరావు కొడుకు. ఎవరికీ భయపడడు.కుసంస్కారంతో రాజకీయాలు నడుపుతున్న మీరు. ఇప్పుడు అందరికీ సంస్కారం నేర్పుతానంటే ఈ సమాజం హర్షించదు.

**సాయికృష్ణను అన్యాయంగా చంపేశారు :** మే 9న గాదె విజయలక్ష్మి అనే మహిళ ఇంటికి విజయవాడ కృష్ణలంక పోలీసులు వెళ్లి దౌర్జన్యంగా ఫోన్ లాక్కున్నారు. ఫోన్ ఆధారంగా ఆమె కుమారుడు సాయికృష్ణను ప్రకాశం జిల్లా నుంచి ఎత్తుకొచ్చారు. రాత్రి అనుమానం వచ్చి కుమారుడికి ఫోన్ చేస్తే కలవలేదు.ఆమె మార్కాపురం వెళ్లి కొడుకు గురించి ఆరా తీస్తే సీసీ పుటేజ్ దొరికింది. 6 రోజుల పాటు స్టేషన్లకు తిరిగినా, పోలీసుల కాళ్లు పట్టుకుని ఏడ్చినా సమాచారం ఇవ్వలేదు. అరెస్టు చూపించకుండా, కోర్టులో ప్రవేశపెట్టకుండా ప్రతీరోజూ రేపు వస్తాడని చెప్పారు. సీఐ ఎవరితోనూ మాట్లాడుకుని, బలవంతంగా ఎత్తుకొచ్చి స్టేషన్లో గోళ్లు తీయించి వేధించారని అక్కడి కానిస్టేబుళ్లు చెప్పారు. సీఐ నాగరాజు బరితెగింపుకు కారణం విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు కాదా ? విజయవాడ సిటీ పరిధిలో పోలీసులు చట్టం, న్యాయం, కోర్టులంటే లెక్కలేకుండా ప్రవర్తిస్తున్నారంటే, నియంత పాలన సాగిస్తున్నారంటే రాజశేఖర్ బాబుకు బాధ్యత లేదా ? మిమ్మల్ని కలవడానికి వెళ్తే ఆ తల్లిని కలిసేందుకు కూడా మీరు ఇష్టపడలేదు. మీ పోలీసులు నా కొడుకుని చంపేస్తున్నాడని తల్లి ఫిర్యాదు చేసినా మీరు ఎందుకు అడ్డుకోలేకపోయారు ? విజయవాడ శాంతిభద్రతల్ని గాలికొదిలేసి, సిట్ ఛీఫ్ గా వైఎస్సార్సీపీ నేతలపై వేధింపుల్లో బిజీగా ఉన్నారా ? ఎవరి కళ్లలో ఆనందం కోసం మీరు ఇదంతా చేస్తున్నారు ? 35 రోజులుగా తన కొడుకు కోసం ఆ తల్లి మీ పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా, కన్నీరు మున్నీరుగా ఏడ్చినా ఎందుకు స్పందించలేదు? సీఐ నాగరాజు మనసు కరగకపోయినా, సీపీ రాజశేఖర్ బాబు మనసైనా కరగాలి కదా. దీనిపై మీరు మాట్లాడరు, హోంమంత్రి, డీజీపీలు కూడా మాట్లాడరు. ఆ తల్లి ఇప్పటికీ తన కొడుకు బతికున్నాడా అని అడుగుతోంది. బతికుంటే చాలు ఎలాగోలా చూసుకుంటాం అని అడుగుతోంది. చనిపోతే శవం అయినా ఇమ్మంటే కూడా మీ మనసు కరగడం లేదు. నా కొడుకుని కాల్చేస్తే అస్తికలు అయినా ఇవ్వండి, బూడిద అయినా ఇవ్వండని అడుగుతున్నా మీరు స్పందించడం లేదు. 15వ తేదీన కోర్టులు తెరుస్తున్నారని తెలిసి సీఐ నాగరాజును బదిలీ చేసి మురళీకృష్ణకు బాధ్యతలు ఇచ్చారు. అయినా హైకోర్టు, ఆ కుటుంబం, ఈ సమాజం ఊరుకుంటాయా ? విజయవాడ శాంతిభద్రతల్ని సీపీ రాజశేఖర్ బాబు వదిలేయడమే జరుగుతున్న అనర్థాలకు కారణం. రాజశేఖర్ బాబు సిట్ తప్ప శాంతి భద్రతలు కాపాడే బాధ్యతలు పట్టించుకోరా ? ఇప్పటికైనా సాయికృష్ణ కేసులో ఏడుగురిని సస్పెండ్ చేసి, ఐపీఎస్ తో విచారణ ఎందుకు చేయించట్లేదు ? 29వ తేదీన హెబియస్ కార్పస్ పిటిషన్ పై హైకోర్టుకు సమాధానం చెప్పాలన్న విషయం కూడా మీకు గుర్తులేదా ?

**సాయికృష్ణ కేసుపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జి విచారణ :** సాయికృష్ణ తరహాలో పోలీసులు ఎత్తుకొచ్చి చంపేసేలా ఉంటే ఇక కోర్టులెందుకు ? విజయవాడలో సాయికృష్ణ ఒక్కడే రౌడీ షీటరా ? ఒక్క వెస్ట్ జోన్ లోనే ఎంతో మంది రౌడీ షీటర్లు ఉన్నారు. గతంలో బుడ్డా శంతన్ అనే రౌడీ షీటర్ ను ఇలాగే తీసుకొచ్చి కాల్చేశారు. అలా చేసినా అప్పట్లో ఎఫ్ఐఆర్ ఉండేది, శవ పంచనామా ఉండేది. వాళ్లేదో న్యాయపోరాటం చేసుకునే వారు. కానీ ఇప్పుడు బూడిద కూడా లేకుండా చేసి విజయవాడ పోలీసులు కొత్త సంప్రదాయం తెచ్చారు. అంటే అప్ గ్రేడేషన్ అన్నమాట. ఇది ఆటవిక, పాశవిక చర్య కాదా సీపీ రాజశేఖర్ బాబు చెప్పాలి. ఇలాంటి ఘటనపై మీరు నోరు విప్పకపోవడం ఏంటి ? అంబటి రాంబాబు దీనిపై ప్రశ్నించగానే వెంటనే ట్విట్టర్ హ్యాండిల్స్ లో ఆయనపై ఎదురుదాడి మొదలుపెట్టేశారు. చనిపోయిన సాయికృష్ణ రౌడీ షీటర్, అతనిపై 22 కేసులు ఉన్నాయని ప్రచారాలు చేస్తున్నారు. ఈ రెండేళ్లలో సాయికృష్ణ జనసేన జెండా మోసినప్పుడు, ఎన్నికల్లో మీ గెలుపు కోసం పనిచేసినప్పుడు మీకు బాగుంది, కానీ చనిపోయాక రౌడీ అని గుర్తుకొచ్చిందా ? అతను రౌడీ అయితే అతనితో ఎందుకు పనిచేయించుకున్నారు ? ముంబై దాడుల్లో నిజాయితీగల పోలీసు అధికారుల్ని కాల్చేసిన కసబ్ ను కూడా చట్టప్రకారమే విచారణ ఉరితీశారు. కానీ కేసులున్న సాయికృష్ణను చంపేయడానికి సీఐ నాగరాజు ఎవరు, ఈ బెజవాడ పోలీసులెవరని అడుగుతున్నాను. మీ ఎమ్మెల్యే ఒకరిపై 95 కేసులున్నాయి, మరి సెల్యూట్ లు ఎందుకు కొడుతున్నారు. ఇదే సీఐ నాగరాజును అక్కడ డ్యూటీ చేసి చంపేయమని చెప్పండి. రౌడీ షీటర్లలో కేసులు ఉన్న వాళ్లు లేరా ? సాయికృష్ణ నేరం చేస్తే చట్టప్రకారం శిక్షించాలి. ఇప్పటికైనా పోలీసులు చట్టప్రకారం బాధ్యతలు నిర్వర్తించాలి. సాయికృష్ణ కేసులో సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

## మంత్రి కొల్లు రవీంద్ర

**'వైకుంఠపాళి' లాంటి తుగ్లక్ పాలనకు చరమగీతం పాడుదాం**
**జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తి మళ్లీ అధికారంలోకి రాకూడదు**
**అనకాపల్లి 'రెండేళ్ల ప్రగతి సభ'లో గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి స్పష్టం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
రాష్ట్రంలో గత ఐదేళ్ల 'వైకుంఠపాళి' అరాచక పాలనకు ప్రజలు శాశ్వతంగా చరమ గీతం పాడాలని, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిరంతరం కొనసాగించుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.అనకాపల్లి జిల్లాలో గురువారం నిర్వహించిన "రెండేళ్ల కూటమి పాలనలో సంక్షేమం - అభివృద్ధి" బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు భారీ ర్యాలీగా తరలివెళ్లి, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు.ఐదేళ్ల విధ్వంసం నుండి స్వర్ణాంధ్ర వైపు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ఐదేళ్ల కిరాతక పాలనలో సాగిన విధ్వంసం నుండి వికాసం వైపు ప్రయాణిస్తూ.. కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని ఆనందం వ్యక్తం చేశారు."2014లో విభజన గాయాలతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఇటుక ఇటుక పేర్చుకుంటూ చంద్రబాబు అభివృద్ధి బాటలో నడిపిం చారు. అమరావతి, పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా అడుగులు వేశారు. కానీ, కులం, మతం, ప్రాంతాల పేరిట ద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన జగన్.. తొలిరోజే 'ప్రజావేదిక'ను కూల్చి తన నైజాన్ని చాటుకున్నాడు." అని మంత్రి ధ్వజమెత్తారు.నాడు అణిచివేత - నేడు ప్రజాస్వామ్య పునరుద్ధరణగత వైసీపీ ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై దొంగ కేసులు పెట్టిందని, దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన ఘోరమైన చరిత్ర జగన్‌దని మంత్రి మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అరాచక శక్తి నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీల నాయకత్వంలో ఏర్పడిన కూటమికి ప్రజలు 94 శాతం సీట్లు (164 స్థానాలు) కట్టబెట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నారని కొనియాడారు. ఖజానా ఖాళీ చేసి, ఆస్తులన్నీ తాకట్టు పెట్టి జగన్ పారిపోయినా.. కూటమి ప్రభుత్వం పట్టువదలని విక్రమార్కుల్లా, పరిపాలనా దక్షతతో సంక్షేమాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు.రెండేళ్ల కూటమి పాలనలో 'సూపర్ సిక్స్' ప్రగతి ప్రస్థానం:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో సాధించిన ప్రగతి, పంపిణీ చేసిన సంక్షేమ ఫలాలను మంత్రి గణాంకాలతో సహా వివరించారు:సామాజిక పెన్షన్లు63 లక్షల మందిరూ. 65,000 కోట్లుతల్లికి వందనం68 లక్షల మందిరూ. 10,000 కోట్లు (త్వరలోనే మరో రూ.10 వేల కోట్లు)అన్నదాత సుఖీభవ47 లక్షల మందిరైతుకు రూ. 20,000 చొప్పున సహాయంమత్స్యకారుల సేవలో1.25 లక్షల మందిరూ. 250 కోట్లు విడుదలఉచిత విద్యుత్నాయీ బ్రాహ్మణులు, చేనేతలు200 నుండి 500 యూనిట్ల వరకు ఉచితంస్త్రీ శక్తి: మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాం.గీత, వడ్డెర కార్మికులకు అండ: మద్యం షాపుల్లో గీత కార్మికులకు 10% రిజర్వేషన్, లైసెన్స్ ఫీజులో 50% సబ్సిడీ కల్పించాం. వడ్డెరలకు బిల్డింగ్ మెటీరియల్ లీజుల్లో 33% రిజర్వేషన్ ఇచ్చాం.ఉత్తరాంధ్రకు పారిశ్రామిక కళ.. పోలవరం, అమరావతిపై స్పష్టతకేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ ద్వారా అన్ని ప్రాంతాలకు నీరందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. అమరావతి రాజధాని పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు.విశాఖ ఉక్కుకు పునర్జీవం: ఆంధ్రుల హక్కు అయిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం నుండి రూ. 11,000 కోట్లు తీసుకొచ్చి కాపాడుకున్నాం.రైల్వే జోన్ సాకారం: ఉత్తరాంధ్ర దశాబ్దాల కల అయిన ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించాం.భారీ పెట్టుబడులు: అనకాపల్లి జిల్లాలో రూ. 1.50 లక్షల కోట్లతో 'అర్సెలార్ మిట్టల్' పరిశ్రమకు, విశాఖలో 'గూగుల్' సంస్థ



కు శంకుస్థాపనలు చేసుకున్నాం.రోడ్ల పునరుద్ధరణ: రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రోడ్ల లక్ష్యాన్ని సాకారం చేసి చూపాం.మెగా డీఎస్సీపై వైసీపీ కుట్రలు.. పేకాటకు, బ్రిడ్జి గేమ్‌కు తేడా తెలియదా? ఎన్నికల హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 15,430 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తే, ఏడాది తర్వాత వచ్చి వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేకాటను స్పోర్ట్స్ కోటాలో చేర్చి ఉద్యోగాలిచ్చారంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. ఇంటర్నేషనల్ బ్రిడ్జ్ గేమ్'కు, 'పేకాట'కు తేడా తెలియని మేధావులు గతంలో మనల్ని పాలించ డం మన దౌర్భాగ్యం" అని ఎద్దేవా చేశారు. గతంలో డీఎస్సీల ప్రమోషన్లపై తప్పుడు ప్రచారం చేసినట్లే, ఇప్పుడు డీఎస్సీ ఉద్యోగాలపై సామాజిక వర్గాల రంగు పూస్తూ విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.హోం మంత్రి గారి పట్ల, ఆడబిడ్డల కట్టు బొట్టుపై వైసీపీ నేతలు చేస్తున్న నీచ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గతంలో దావోస్ సదస్సు గురించి అడిగితే 'అక్కడ చలి ఎక్కువ.. అందుకే వెళ్లలేదు' అన్న మంత్రి, కంపెనీల గురించి అడిగితే 'కోడి గుడ్డు పెట్టింది.. పొదగాలి' అని కథలు చెప్పిన అజ్ఞానులను ప్రజలు మళ్లీ రాజకీయాల్లోకి రానివ్వద్దని కోరారు. రూ. 3500 కోట్ల మద్యం కుంభకోణం జగన్‌దే.. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, ఐదేళ్లలో కల్తీ మద్యంతో దేశంలోనే అతిపెద్ద కుంభకోణానికి పాల్పడ్డాడని మంత్రి విమర్శించారు. వైసీపీ పాలనలో రూ. 3,500 కోట్ల లిక్కర్ స్కామ్ జరిగిందని కోర్టులు, దర్యాప్తు సంస్థలే తేల్చాయన్నారు. కల్తీ బ్రాండ్లతో వేలాది మంది ప్రాణాలు తీసి, మహిళలను వితంతువులను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే నూతన పారదర్శక విధానాన్ని తెచ్చి, కల్తీ బ్రాండ్లను తొలగించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచామని చెప్పారు.అభివృద్ధి నిరంతరం సాగాలంటే 'కూటమి' పాలనే శరణ్యం"గుజరాత్, ఒడిశా రాష్ట్రాలను చూడండి.. అక్కడ ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే స్థిరమైన అభివృద్ధి సాధ్యమైంది. మన దగ్గర కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తే, తర్వాత వచ్చే తుగ్లక్‌లు నాశనం చేస్తున్నారు. ఈ పాచికల ఆట (వైకుంఠపాళి) మనకొద్దు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే స్థిరమైన పాలన కావాలి. రాబోయే 20 ఏళ్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృ త్వంలోని కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు ఇప్పటికే స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుపుతాం." అని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి రైతుకూ, కౌలు రైతుకూ సమృద్ధిగా యూరియా అందిస్తాం



**యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**కొత్త 'యాప్' విధానంతో పారదర్శక పంపిణీ: కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టీకరణ**
**అవనిగడ్డ రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
రానున్న ఖరీఫ్ సీజన్‌కు కృష్ణా జిల్లాలో ప్రతి రైతుకు, కౌలు రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, ఎలాంటి కొరత ఉండబోదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. యూరియా పంపిణీలో పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ఆధారిత విధానంలో రైతులందరూ నమోదు చేసుకుని సహకరించాలని ఆయన కోరారు. బుధవారం ఉదయం కలెక్టర్ డీకే బాలా జి అవనిగడ్డ మండలంలోని 'అవనిగడ్డ గ్రామం-1' రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా సంద ర్శించారు. అక్కడ జరుగుతున్న రైతుల 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' ప్రక్రియ పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల తో ముఖాముఖిగా సమావేశమై, కొత్త యూరియా పంపిణీ విధానంపై వారికి స్వ యంగా అవగాహన కల్పించారు.నిజమైన రైతుకే మొదటి ప్రాధాన్యత: కలెక్టర్"ఈ ఏడాది ప్రభుత్వం యూరియా పంపిణీని పూర్తిగా యాప్ ఆధారంగా నిర్వహించే కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. గతంలో ఎవరైనా యూరియా కొను గోలు చేసే అవకాశం ఉండేది, కానీ ఇప్పుడు కేవలం నిజమైన రైతులకే మొదటి ప్రాధాన్యత దక్కేలా ఈ పారదర్శక వ్యవస్థను తెచ్చాం. రైతుల సమ స్యలను సత్వరమే పరిష్కరి స్తాం."రైతులు ఏం చేయాలి? కలెక్టర్ సూచనలు:తప్పనిసరి రిజిస్ట్రేష న్: రైతులు, కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా తమ వివరాలను ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాలి. స్మార్ట్‌ఫోన్ ఉన్నవారు: ఇంట్లో స్మార్ట్‌ఫోన్ ఉన్నవారు సమీప రైతు సేవా కేంద్రా నికి వెళ్లి 'విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్' సహా యంతో యాప్‌లో నమోదు చేసుకోవచ్చు.స్మార్ట్‌ఫోన్ లేనివారు: స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు, వారి కోసం రైతు సేవా కేంద్రాల్లోనే ప్రత్యా మ్నా య ఏర్పాట్లు ఉన్నాయి.అవసరమైన మేర సరఫరా: రైతుల పొలం విస్తీర్ణానికి అనుగుణంగా ఎంత యూరి యా అవసరమైతే అంత అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారిణి జ్యోతి రమణి, మార్క్‌ఫెడ్ డిఎం మురళీ కిషోర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు, మండల తహసి ల్దార్ బి. అంకాలు, ఏవో టి. హారిక, ఏడిఏ జే. జయప్రద, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. ఉదయ్ కుమార్, జి. తేజస్వి, ఉద్యాన అధికారి ఎన్. రమేష్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాలకు రక్షణ 'హెల్మెట్'.. ప్రయాణంలో వద్దు 'అజాగ్రత్త'



**మచిలీపట్నం కోనేరు సెంటర్‌లో రోడ్డు భద్రతపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక అవగాహన**
**కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఆదేశాలతో రంగంలోకి దిగిన బందరు ట్రాఫిక్ విభాగం**

మచిలీపట్నం/క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, వాహనదారుల ప్రాణాల రక్షణే ధ్యేయంగా మచిలీపట్నం కోనేరు సెంటర్ వద్ద మంగళవారం (లేదా రోజూ పేరు) రోడ్డు భద్రత మరియు హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు, ఆదేశాల మేరకు, బందరు సబ్ డివిజన్ ఇంచార్జి డీఎస్పీ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బందరు ట్రాఫిక్ సీఐ నున్నా రాజు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను, ఆటో డ్రైవ ర్లను ఆపి రోడ్డు నియమాలపై స్పష్టమైన అవగా హన కల్పించారు.వాహనదారులకు ట్రాఫి క్ సీఐ నున్నా రాజు కీలక సూచనలుతప్పనిసరి హెల్మెట్: ద్విచక్ర వాహనంపై బయటకు వస్తే తలకు హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం లాంటిదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ధరించాలని కోరారు.నో సెల్‌ఫోన్ డ్రైవింగ్: వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం మృత్యువును ఆహ్వానించడమేనని హెచ్చరించారు.మద్యం తాగి నడపొద్దు: మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పేనని పేర్కొన్నారు.వేగానికి బ్రేక్: అతివేగం ప్రమాదాలకు మూలమని, నియంత్రిత వేగంతోనే ప్రయాణించాలని సూచిం చారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక హెచ్చరికలు:ఆటో డ్రైవర్లు కేవలం సంపాదన కోసమే కాకుండా, ప్రయాణికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించకూడదు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.- జి. శ్రీనివాసరావు, బందరు ఇన్చార్జ్ డీఎస్పీప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి..రోడ్డు ప్రమా దాల నివారణ అనేది కేవలం పోలీసుల బాధ్య త మాత్రమే కాదని, సమాజంలో ప్రతి ఒక్క రూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు, ప్రజలకు కరపత్రాలు పంచుతూ, సున్నితంగా వివరిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అవనిగడ్డ మండలంలో ఇంటింటి సర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లాభారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)-2026 ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం ఆయన అవనిగడ్డ మండలంలోని వైశ్య కాలనీ, అశ్వరావుపాలెం గ్రామాలను సందర్శించి బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.తొలుత వైశ్య కాలనీలోని వి. రామ్మోహనరావు నివాసాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ బీఎల్ఓ ద్వారా సర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తన పరిధిలోని ఓటర్లందరికీ ఎన్నికల గణన ఫారాలను పంపిణీ చేసినట్లు బీఎల్ఓ వివరించారు. అనంతరం అశ్వరావుపాలెం గ్రామంలోని కొండవీటి కృష్ణకుమారి నివాసాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, బీఎల్ఓ ఐనంపూడి శుభవాణి ద్వారా పురోగతిని తెలుసుకున్నారు. గ్రామంలో నమోదైన 829 మంది ఓటర్లలో 828 మందికి గణన ఫారాలు పంపిణీ చేశామని, ఒకరు మరణించడంతో ఫారం పంపిణీ చేయలేదని ఆమె వివరించారు. ఓటర్ల



నుంచి తిరిగి స్వీకరించిన గణన ఫారాలను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ఏదైనా ఒకటి చేసి చూపించాలని సిబ్బందిని అడుగగారు. వారు కొండవీటి కృష్ణకుమారికి చెందిన గణన ఫారాన్ని చేసి చూపించగా, ప్రక్రియపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**బీఎల్ఓ శుభవాణికి కలెక్టర్ ప్రత్యేక ప్రశంసలు**

అశ్వరావుపాలెం గ్రామంలో సర్-2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్న బీఎల్ఓ ఐనంపూడి శుభవాణిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సేవలను గుర్తిస్తూ కలంకారి ఉత్పత్తులను బహుమతిగా అందజేశారు. ఇతర బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది కూడా ఆమెను ఆదర్శంగా తీసుకుని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన అంశమని, ఏ ఒక్క అర్హత గల ఓటరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు, మండల తహసిల్దార్ బి అంకాలు, బిఎల్ఓ లు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కాకర్లమూడిలో ఘనంగా విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

**ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పరసా లక్ష్మి కామేశ్వరరావు**

పెడన రూరల్ /ప్రజాభూమి ప్రతినిధి
పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" కిట్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, గ్రామ మాజీ సర్పంచ్ పరసా లక్ష్మి కామేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రితో కూడిన కిట్లను అందజేశారు.
చదువే పిల్లల భవిష్యత్తుకు పునాది: మాజీ సర్పంచ్ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పరసా లక్ష్మి కామేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యా భ్యాసంలో మరింత ముందుకు సాగడానికి, వారిని ప్రోత్సహించేందుకే ఈ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు. గ్రామంలోని ప్రతి బిడ్డ ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలవాలి. అప్పుడే గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుంది.
ప్రోత్సాహం: విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంచేలా నాణ్యమైన విద్యా సామగ్రి పంపిణీ.
భవిష్యత్తుకు భరోసా: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కిట్లు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కు, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమాచార శాఖ డీడీ వెంకటేశ్వర ప్రసాద్‌కు జేడీగా పదోన్నతి కలెక్టర్ డి.కె. బాలాజీ ఘన సన్మానం

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశేష కృషి**
**నిత్య యోగా సాధనతోనే మానసిక ప్రశాంతత, ఒత్తిడి లేని విధులు జేడీ వెంకటేశ్వర ప్రసాద్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయడంలో సమా చార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) యమ్. వెంకటేశ్వర ప్రసాద్ ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ కొనియాడారు. డీడీ వెంకటేశ్వర ప్రసాద్‌కు జాయింట్ డైరెక్టర్ (జేడీ)గా పదోన్నతి లభించిన సందర్భంగా బుధవారం నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాలులో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో వారిని కలెక్టర్ ఘనంగా సన్మా నించారు. ఉదయం నిత్య యోగ సాధన అనంతరం జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ డి.కె. బాలాజీ మరియు పలువురు వక్తలు మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...డీడీ వెంకటే శ్వర ప్రసాద్ సేవలపై కలెక్టర్ డి.కె. బాలాజీ ప్రశంసలు:సమయపాలన, క్రమశిక్షణ: వెంకటేశ్వర ప్రసాద్ ఎల్ల ప్పుడూ సమయపాలన పాటిస్తూ, అత్యంత క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారు.
మీడియా సమన్వయం: జిల్లా అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు.
వెన్నుదన్నుగా నిలిచారు: జిల్లాలో జరిగిన అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో తనకు వెన్నుదన్నుగా నిలిచి, విశిష్ట సేవలు అందించారు.యోగా ప్రచారంలో అగ్రగామి..ఏపీ యోగ సభ తరపున నిర్వహిస్తున్న ఉచిత యోగా కార్యక్రమాలలో వెంకటేశ్వర ప్రసాద్ గారు స్వయంగా పాల్గొ నడమే కాకుండా, వాటికి మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించారు. తద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచేందుకు ఆయన చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొని యాడారు.
యోగాతోనే ఒత్తిడి లేని జీవితం: జేడీ యమ్. వెంకటేశ్వర ప్రసాద్సన్మాన గ్రహీత, నూతన జేడీ వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ గారి ప్రోత్సాహంతోనే తాను గత రెండేళ్లుగా క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తున్నానని తెలిపారు. యోగా వల్ల తనకు చక్కని ఆరోగ్యంతో పాటు, ఎలాంటి ఒత్తిడి లేని మానసిక ప్రశాంతత లభించిందన్నారు. దీనివల్లే తన ఉద్యోగ విధులను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నానని చెబుతూ, తనకు మార్గదర్శిగా నిలిచిన కలెక్టర్ గారికి, ఉచితంగా యోగా నేర్పిస్తున్న గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ ఘన సన్మాన కార్యక్రమంలో యోగ గురువులు ఘంటసాల గురునాథబాబు, మద్దాల చింతయ్య, శీలం రమేష్, వడ్డీ శ్రీనివాస్, అశోక్ మాస్టారు, ఆర్.డి. ప్రసాద్‌తో పాటు పలువురు యోగ సాధకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల రిజిస్ట్రేషన్ శిబిరం



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మోర్ల మహీధర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం రైతు బజార్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నమ్మకం - అభివృద్ధి - పేదల సంక్షేమానికి 12 సంవత్సరాలు కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పేదల సంక్షేమ పథకాల రిజిస్ట్రేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, టీడీపీ పార్లమెంట్ ఆఫీస్ కార్యదర్శి బత్తిన దాసు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రధాని నరేం ద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైనఆయుష్మాన్ భారత్ (ఉచిత వైద్య బీమా)పీఎం సూర్య ఘర్ (ఉచిత సౌర విద్యుత్ పథకం)పీఎం స్వనిధి (వీధి వ్యాపారుల రుణ పథకం)లఖ్‌పతి దీదీ (మహిళా ఆర్థిక సాధికారత పథకం)వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర వంటి వివిధ పథకాలకు సంబంధించి పెద్ద సంఖ్యలో ప్రజల నుండి రిజిస్ట్రేషన్లు చేయించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మో ర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు లంకపల్లి నాగమల్లేశ్వరరావు, కంకిపాటి సురేష్, ఉపాధ్యక్షులు అంకం రాజు, గుల్లపూడి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, డొక్కు విష్ణు వర్ధన రావు, బండారు సోమేశ్వరరావు, కార్య దర్శి గంట సతీష్, వన్రెడ్డి ప్రసన్నకుమార్, సలాది రామ కృష్ణ, నల్లగోపుల అమ్మాజీ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.s

## ఘనంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు వేడుకలు.

### –శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ..



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు వేడుకలను పోలవరం నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంత్రి సుభాష్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం పోలవరం నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం కన్వీనర్ పిల్లి అరవాల రాజు పారిశుద్ధ్య సిబ్బందిచే కేక్ కట్ చేయించి, మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ, సామాజిక ఆరోగ్య కేంద్రం పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలవరం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా మంత్రి సుభాష్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్మిక సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ,, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కప్పల జోషి, శెట్టిబలిజ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు పితాని రవిశంకర్, మండల శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు సమ్మంగి సత్యనారాయణ, కార్యదర్శి జుత్తిక సుధాకర్, మేకర బోయిన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.

### ఓటరు జాబితాలో తప్పులేకుండా పారదర్శకంగా సవరణలు చేపట్టాలని అధికారులకు ఆదేశం.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు మండలం చోదిమెళ్ల గ్రామంలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,కొత్త ఓటర్ల నమోదు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి, ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకతతో సవరణలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రజల నుండి వచ్చే అభ్యర్థనలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత కీలకమని,ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జిల్లాపరిషత్ సీఈవో పి. జగదాంబ, నగర పాలక సంస్థ కమిషనర్ ఏ. భానుప్రతాప్, తహసీల్దార్ కె. గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం.



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లో ఆంధ్ర ప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏలూ రు జిల్లా నాయకులు జిల్లా సమస్యలపై కలెక్టర్ వెట్రి సెల్వి కి వినతిపత్రం ఇచ్చారు. ఆంధ్ర ప్రదే శ్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు కె మహాలక్ష్ముడు, ప్రధాన కార్యదర్శి డి.గంగాధర్ రావు, కోశాధికారి కె పద్మనాభరావు, ఏ అప్పలరాజు తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు. 11వ పిఆ ర్సి లో బకాయి ఉన్న డి ఏ లను చెల్లించాలని కోరారు. 12వ పిఆర్సి ని ప్రకటించాలని వారు కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బకాయి పడ్డ నాలుగు డిర్లను చెల్లించాలని, పెన్సనర్స్ కు రావలసిన అన్ని రకాల బకాయిలను కలిపి లెక్కగట్టి పిపిఓ స్లిప్ లో నమోదు చేసి ఇవ్వాలని వారు కలెక్టర్ ను కోరారు. విశ్రాంత ఉద్యోగుల కు సంబంధించి తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.

### ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని

## విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం పల్స్‌పోలియోపై టాస్క్ ఫోర్స్ జిల్లా స్థాయీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో ఈ నెల 28వ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖలు అధికారులు సమన్వయం తో పనిచేసి విజయవంతం చెయ్యాలని అన్నారు. ఇందుకు పటిష్టమైన ఏర్పాట్లు చెయ్యాలని అన్నారు. జిల్లాలో 0-5 సంవత్సరాలు వయస్సు కల గల 2,00,073 పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉందన్నారు. 1,094 పోలియో బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, రూరల్ 799, ట్రైబల్ ఏరియాలో 181, అర్బన్ 114, ట్రాన్సిట్ బూత్ లు 46, మొబైల్ టీమ్ లు 80 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు 4,814 మంది ఉద్యోగులకు విధులు కేటాయించడం జరిగిందన్నారు. 14,026 వైల్స్, 2,79,861 డోసులు సిద్ధం చేశామని తెలిపారు. ఆరోజు ఏ కారణం చేత అయినా తల్లి,దండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించకపోతే సిబ్బంది ఈనెల 29,30 తేదీల్లో ఇంటింటికి వెళ్ళి పిల్లలను గుర్తించి పోలియో వ్యాక్సిన్ అందించాలన్నారు. మూడు రోజలుపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో నూరుశాతం శాతం లక్ష్యాలను సాధించేందుకు వీలుగా ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమం జరిగే మూడు రోజులు జిల్లాలో ఎక్కడా కూడా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ అధికా



రులను ఆదేశించారు. వలస కూలీలు, అసంఘిటిత కార్మికులు పిల్లలుపై దృష్టి పెట్టాలన్నారు. ఊరు చివరిన గుడారాలు వేసుకున్న కుటుంబాలు పిల్లలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బస్సు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, తదితర ప్రాంతాల్లో పల్స్ పోలియో శిబిరాలు ఏర్పాటుచేసి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమాలు వద్ద చల్లని మంచినీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో అన్ని శాఖలు అధికారులు భాగస్వాములు కావాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో అనౌన్స్మెంట్ల ద్వారా ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యుశోభ, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యస్. పద్మావతి, డీసీహెచ్ఎస్ డా.సి.హెచ్. బేబికమల, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జెడి వై. విశ్వమోహన్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి యస్.కె.షబ్నమ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి. హెచ్.సూర్యచక్రవేణి, డీపీవో జి.మల్లిఖార్జున రావు, జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం ఆర్.వెంకట రావు, జిల్లా సంబంధిత వివిధ శాఖలు అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో విద్యార్థులతో ప్రత్యేకంగా యోగాంధ్ర కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

యోగ ఒక ఉత్తమ జీవనశైలి అని, విద్యార్థి దశనుండి యోగా ను తమ జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యోగా ఎన్నో శతాబ్దాలుగా భారతీయుల జీవన శైలి అన్నారు. యోగా ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించిన విదేశీయులు యోగా ను తమ జీవన విధా



నంగా మార్చుకున్నారన్నారు. యోగా ఏదో ఒకరోజు చేసి మానివేయకుండా, ప్రతీ రోజూ అర గంట నుండి గంట సమయాన్ని యోగాకు కేటాయించి అభ్యాసం చేస్తే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్నారు. యోగా ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. భారతీయ సంస్కృతి భాగమైన యోగా సంపదను భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలు యోగాను చేసుకుంటే ఒత్తిడిని నియంత్రించ వచ్చునని, చేస్తున్న వృత్తిలో మంచి ఫలితాలు సాధించి సంతృప్తిని పొంద వచ్చని అన్నారు. విద్యార్థి స్థాయి నుండి యోగ పై అవగాహన కలిగించి విద్యార్థులచే అభ్యాసం చేయిస్తే ఆరోగ్య భారతాన్ని సాధించవచ్చున్నారు. ఈనెల 19వ తేదీన పట్టిసీమలో పెద్దఎత్తున యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో సమాజంలో అన్ని వర్గాలు ప్రజలు భాగస్వాములు అయ్యి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యోగా లో భాగస్వాములు కావాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ ఓ దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, , డిపివో జి.మల్లిఖార్జున రావు, జిల్లా ఆయుష్ అధికారి బి.భాస్కర్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ భానుప్రతాప్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, తహసీల్దార్ గాయత్రీదేవి, మెప్మా పీడీ రాజబాబు, ఇంచార్జ్ డిఎస్ ఓ ప్రతాప్, పౌర సరఫరాల శాఖ జీఎం శివరామ మూర్తి, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, వివిధ శాఖలు విద్యార్థినీ విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేసి సమగ్ర నివేదికలు అందించాలి

### జిల్లా జాయింటు ఇన్‌స్పెక్షన్ కమిటీ( హాస్టల్స్) జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేసి పూర్తిస్థాయిలో నివేదికలు అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు పర్యవేక్షణకు సంబంధించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు మరియు వసతి గృహాలను వ్యాధులు వ్యాప్తి జరిగిన సందర్భాల్లో మాత్రమే కాకుండా, ఎటువంటి వ్యాధి ప్రబలకపోయినా కూడా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు (సర్‌ప్రైజ్ విజిట్స్) చేపట్టి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులు, వంటశాలలు, నిత్యవసర సరుకులు కాల పరిమితులు, ఆరోగ్య ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యపరిరక్షణకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి, అవసరమైన నివారణ చర్యలను ముందస్తుగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆహార భద్రత, తాగునీటి నాణ్యత, పరిసరాలు పరిశుభ్రత, దోమలు నివారణ చర్యలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.యు.శోభ, సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జి.మల్లి ఖార్జున రావు, జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల సరఫరా సక్రమంగా జరగాలి

### చోదిమెళ్ల రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బుధవారం ఏలూరు మండలం చోదిమెళ్ల గ్రామ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీఏఐయంఎస్ 2.0 వెబ్‌సైట్ ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల ఈ–క్రాప్ నమోదు వివరాలు, ఆధార్ అనుసంధానం, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైతు ఆధార్ నంబర్ నమోదు చేసిన అనంతరం ఓటీపీ ధృవీకరణతో పంట విస్తీర్ణం, పంట వివరాల ఆధారంగా యూరియా, డీఏపీ ఎరువులు దఫాల వారీగా కేటాయించబడుతున్నాయని అధికారులు వివరించారు. ఏపీఏఐయంఎస్2.0 ద్వారా రైతులు తమకు కేటాయించిన ఎరువులను సులభంగా పొందే అవకాశం ఉందని, మొబైల్ నంబర్ నవీకరణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ వ్యవస్థను వినియోగించుకుని ఎరువులను కొనుగోలు చేసుకో



వాలని సూచించారు. గత సంవత్సరం ఈ క్రాప్ నందు నమోదు చేసిన రైతుల వివరాలు ఏపీఎయంఎస్ 2.0 వెబ్బైట్ లో సదరు రైతు సేవా కేంద్రంలో గల వ్యవసాయ అసిస్టెంట్ తనిఖీ చేశారా లేదా రైతుల కొనుగోలు చేయు దుకాణాలను వెబ్బైటు లో అనుసంధానం చేసారా లేదా అని తనిఖీ చేసి చోదిమెళ్ల గ్రామ రైతుల ఎరువుల అవసరాలకు అనుసంధానమైన శనివారపుపేట సొసైటీ వారు లాగిన్ లో రైతుల ఆధార్ నెంబర్ ని ఎంటర్ చేయగా వారి పంట నమోదు వివరాలను కనుగొనగా పంటను బట్టి యూరియా, డి ఎపి బస్తాలు ఆన్లైన్ లో రైతులకు ఇచ్చే ప్రకీయను కలెక్టర్ పరిశీలించారు.రైతు ఆధార్ నెంబర్ ఎంటర్ చేయగా రైతుకు ఓటిపి వచ్చి రైతు సాగు చేయు భూమి విస్తీర్ణం, పంటను బట్టి యూరియా, డి ఎపి బస్తాలు మూడు దఫాలుగా కేటాయించడం జరుగుతుందన్నారు.”దఫాల వారీగా రైతులకు కేటాయించిన బస్తాలను కొనుగోలు చేసుకోవచ్చును. రైతులు మొబైల్ నెంబరు సొసైటీ వారి లాగిన్‌లో అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు కూడా కల్పించడం అయింది.

ఈ నూతనంగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా రైతులు పంట భూమి విస్తీర్ణాన్ని బట్టి వారికి కేటాయించిన యూరియా మరియు డీఏపీ బస్తాలు అందుబాటులో ఉండునని, ఈ యాప్ ద్వారా కొనుగోలు చేయవలసిందిగా రైతులకు తెలియజేశారు.రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతున్నాయా అనే అంశంపై ఆరా తీశారు. ఎరువుల నిల్వలు, పంపిణీ రికార్డులు, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించిన కలెక్టర్, రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడంతో పాటు పారదర్శకంగా పంపిణీ నిర్వహించాలని సూచించారు.వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని యూరియా, డీఏపీ తో పాటు ఇతర ఎరువుల నిల్వలు తగినంతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ఎరువుల కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హాబీబ్ బాషా,జిల్లా పరిషత్తు సీఇవో పి. జగదాంబ, తహసీల్దారు కె. గాయత్రీదేవి, ఏడీఏ అనిల్ కుమారి, మండల వ్యవసాయ అధికారి జీవన సంధ్య, టెక్నికల్ ఏవో వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు కోనేరు వంశీకృష్ణ, సొసైటీ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బంది, విస్తరణ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి జూలై 31 వరకు జిల్లాలో “స్టాప్ డయేరియా క్యాంపెయిన్- 2026” సమర్థవంతంగా నిర్వహించాలి

### గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం “ఈ నెల 16 నుండి జూలై 31 వరకు జిల్లాలో “స్టాప్ డయేరియా క్యాంపెయిన్ -2026” పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులకు క్యాంపెయిన్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వర్షా కాలంలో డయేరియా వ్యాధి ప్రబలుకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టేందుకు జిల్లాలో ఈనెల 16 తేదీ నుండి జూలై 31 వ తేదీ 2026 వరకు “స్టాప్ డయేరియా క్యాంపెయిన్ -2026” నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన క్యాంపెయిన్ గోడపత్రికలను విడుదల చేశామని, గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. వర్షాకాలంలో సాధారణంగా డయేరియా, నీటిద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు నివారణ చర్యలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.





ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులు డయేరియా బారిన పడకుండా కాపాడటం, డయేరియా వల్ల సంభవించే మరణాలను పూర్తిగా నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, జింక్ మాత్రలు వినియోగం పై అవగాహన కల్పించాలని అన్నారు. సురక్షిత తాగునీటి వినియోగం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహార పరిశుభ్రత వంటి అంశాలుపై విస్తృత ప్రచారం చెయ్యాలని అన్నారు. గ్రామ,వార్డు స్థాయిలో ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి డయేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వైద్య అధికారులు క్యాంపెయిన్ వివరాలు ఎప్పటికప్పుడు వివరాలను తెలియచేస్తూ, డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని వెంటనే వినియోగించాలని ప్రజలకు సూచించాలని తెలిపారు.జిల్లాలో ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా అన్ని శాఖలు సమిష్టిగా కృషిచెయ్యాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, డిప్యూటీ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యస్. పద్మావతి, డీసీహెచ్ఎస్ డా.సి.హెచ్. బేబి కమల, జిల్లా ప్రజా రవాణాధికారి యస్.కె.షబ్నమ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి. హెచ్. సూర్యచక్రవేణి, జిల్లా సంబంధిత వివిధ శాఖలు అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

గురువారం 18, జూన్ 2026


# ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు ఎగుమతి ప్రమాణాలను సాధించాలి




## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

ఆక్వా రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించి, ఉత్తమ సాగు పద్ధతులు పాటించడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు ఎగుమతి ప్రమాణాలను సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పాలకొల్లు ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో ఆక్వా రైతుల కోసం ఫార్మ్ రిజిస్ట్రేషన్, ఫార్మ్ ఎన్రోల్మెంట్, విత్తనాల నాణ్యత, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆక్వా రంగం జిల్లాలో ముఖ్యమైన జీవనాధార రంగమని, రైతులు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ఫార్మ్ రిజిస్ట్రేషన్ మరియు ఎన్రోల్మెంట్ ద్వారా ట్రేసబిలిటీ, నాణ్యత ప్రమాణాల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. నాణ్యమైన హ్యాచరీల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించి సాగు చేపట్టడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ ఆనంద్ ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించారు. కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ కన్సల్టెంట్ ఖగ్గేశ్వరరావు ఫార్మ్ రిజిస్ట్రేషన్ విధానం, నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించారు. నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ ప్రతినిధి ఎస్.బాలాజీ సుస్థిర ఆక్వాకల్చర్ పద్ధతులు, రైతులు పాటించాల్సిన ఉత్తమ యాజమాన్య విధానాల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ టి.సుగుణ నాణ్యమైన విత్తనాల ఎంపిక, చెరువుల నిర్వహణ, వ్యాధి నివారణ చర్యలపై సాంకేతిక సూచనలు అందించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సేవలు, నమోదు ప్రక్రియల గురించి వివరించారు. ఆక్వా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆక్వా రైతులు, మత్స్య శాఖ అధికారులు, సాంకేతిక నిపుణులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. రైతులు అడిగిన సందేహాలకు నిపుణులు సమాధానాలు అందించారు.

# ఓటరు సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 253 పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ ప్రక్రియను నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఫారంల పంపిణీ చేస్తున్న విధానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి పంపిణీ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, సీసీ జగదీష్, ఆర్ఐ యూనస్‌తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ కృషి



**ప్రజాభూమి – ఏలూరు**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యన్. శ్రీలక్ష్మి మంగళవారం స్థానిక పత్తేబాదలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వృద్ధులపై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెల పొడవునా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసతి గృహంలోని నిరాశ్రయ వృద్ధులకు వారి పిల్లల నుంచి అవసరమైన రక్షణ, ఆస్తుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది గంగాభవాని, వసతి గృహ మేనేజర్ రేణుక, పారా లీగల్ వాలంటీర్ ఎం. మోహనరావు పాల్గొన్నారు.

# పాఠశాల గేటుకు తాళం వేసిన గిరిజన సర్పంచ్



**ప్రజాభూమి – బుట్టాయిగూడెం**

పాఠశాల స్థాయిని కుదించి, గిరిజనులను విద్యకు దూరం చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ కారం లక్ష్మి పాఠశాల గేటుకు తాళం వేశారు. మండలంలోని లంక పాకల (కోయిదా) గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మూడు నుండి పదవ తరగతి వరకు పాత పద్ధతిలోనే యధావిధిగా కొనసాగించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో కుదించవద్దు అని అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఉపసర్పంచ్ చింతల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ స్కూల్ గేట్ కి తాళం వేసి, ఉపాధ్యాయుల విధులను అడ్డగిస్తూ, గేటు ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో, గ్రామస్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు విద్యను దూరం చేయడానికి రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను కుదించివేయడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ అధికారులు తీసుకొచ్చిన అస్తవ్యస్త విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వలన గిరిజన విద్యార్థులు హాస్టల్ సదుపాయాలను, హక్కులను, ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతాన్నారు. కావున విద్యా సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం పాత పద్ధతిలోనే లంకపాకల ఆశ్రమ పాఠశాలను మరియు ఇతర పాఠశాలలు అన్నింటిని పాత పద్ధతి మూడు నుండి పదవ తరగతి వరకు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ కారం లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేసే విధానాలు తీసుకురావడం సరైనది కాదని విమర్శించారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి అభివృద్ధి చెందడానికి దగ్గరగా ఉన్న పాఠశాలలలో అన్ని తరగతులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతర్వేది గూడెం ఎంపీటీసీ కొవ్వాసు గోవిందరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజనులు చదువుకోవడానికి కోసం స్థానికంగా గ్రామాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివలన విద్యార్థులు చదువుకుని సమాజం పట్ల అవగాహన, జ్ఞానాన్ని, ఉద్యోగ అవకాశాలు పొందారున్నారు. గిరిజనులు చదువుకునీ అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించకుండా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నారని రేషనైజేషన్ పేరుతో పాఠశాలల్లో ఉన్న తరగతులను కుదించి వేయడం హేయమైన చర్య అని లంక పాకల పాఠశాలను మూడు నుండి పదవ తరగతి వరకు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరకల పద్మ, గోగుల చంటి, గోగుల కళ్యాణి, చింతల చెల్లమ్మ, కరకాల సుశీల, కెచ్చేల రామ దేవి, కరకాల చిన్నారెడ్డి,కెచ్చల బాలకృష్ణారెడ్డి, గురుగుంట్ల గోపి, కరకాల చంద్రశేఖర్ రెడ్డి, కరకాల నడిపి రాజు, చింతల మహేష్, కరకాల సుధాకర్, పాల్గొన్నారు.

# దెందులూరులో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా



**ప్రజాభూమి – దెందులూరు**

నియోజకవర్గ ప్రజలు సచివాలయాల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.బుధవారం దెందులూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు స్లాట్ బుకింగ్ రసీదులు అందజేశారు.డ్రైవింగ్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన సూచించారు.పరిశీలన పూర్తైన 30 రోజుల్లో లైసెన్సులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే శుక్రవారంనుంచి దెందులూరు మండలంలోని సచివాలయాల్లోనే డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తులు నమోదు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాలలను యధావిధిగా కొనసాగిస్తాం

## ఐ టి డి ఏ అధికారుల హామీ



**ప్రజాభూమి – బుట్టాయగూడెం**

ఏజెన్సీలో పాఠశాలల స్థాయి కుదింపు పై పులిరామున్నగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బుధవారం సమావేశమై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధికారులను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాఠశాలల యొక్క స్థాయి తగ్గించకుండా పాత పద్ధతిలో నిర్వహించాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు పులిరామన్నగూడెం, రెడ్డి కోపల్లి పాఠశాలలను యధాతంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. పాఠశాలల యధావిధి స్థితిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిషనర్ కు స్పెషల్ పర్మిషన్ కోసం రిపోర్ట్ పంపించామని అనుమతి వచ్చిన వెంటనే ఆర్డర్స్ ఇస్తామని గ్రామ కమిటీకి అధికారులు తెలిపారని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాలు రాతపూర్వకంగా వచ్చిన తర్వాత మాత్రమే ఆందోళన విరమిస్తామని అంతవరకు ఆందోళన కొనసాగిస్తామని అధికారులకు గ్రామ కమిటీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉద్దండం ఏసుబాబు మూలం రమేషు, మడకం వెంకటేశ్వరరావు, జి లక్ష్మీనారాయణ, బండారు శ్రీను తదితరులు స్పష్టం చేశారు.

# శేషుబాబుపై అక్రమ కేసులు నిమ్మల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం



**ప్రజాభూమిప్రతినిధి – ఉండి**

పాలకొల్లు నియోజకవర్గంలో మంచినీటి ఇబ్బంది గురించి, కాలువల్లో కాలుష్యం, హామీల అమలు మంత్రి రామానాయుడుని ప్రశ్నించినందుకు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పై కేసులు పెట్టించడం మంత్రి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని వైస్సార్సీపీ ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి బడుగు బాలాజీ విమర్శించారు. మంత్రి రామానాయుడు ప్రోద్బలంతో దేవరపల్లి పోలీస్ స్టేషన్‌లో అవాస్తమైన, నకిలీ కంప్లైంట్ ఇప్పించి పోలీసులపై ఒత్తిడి చేసి కేసు నమోదు చేయించారని, పదే పదే విచారణ పేరుతో శేషుబాబుని పోలీస్ స్టేషన్‌కి పిలిచి ఇబ్బంది పెట్టడం, వేధింపులకు గురి చేయడం దుర్మా ర్గమని బాలాజీ పేర్కొన్నారు. గతంలో కట్టా శివయ్య హత్యానంతరం నరసాపురం పార్ల మెంటు ఎన్నికల్లోఏవిధంగా బలహీన వర్గాలు ఐక్యతగా పని చేసామో, అదేవిధంగా పాలకొల్లు నియోజకవర్గంలో రామానాయు డు ఓటమే ధ్యేయంగా పని చేసి ఓడిస్తామని హెచ్చరించారు.

# కూటమి విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 45 రోజుల ఇంటింటికీ కార్యక్రమం: ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి – ఏలూరు**

సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజలను స్వావలంబన దిశగా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, బడేటి చంటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 50 లక్షల కుటుంబాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాయని ఆయన పేర్కొన్నారు.ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన అన్నదాతా సుఖీభవ జిల్లాస్థాయి విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 45 రోజుల పాటు ఇంటింటికీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కూటమి విజయగాథలను లబ్ధిదారుల ద్వారానే ప్రజలకు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు.తమది మాటల ప్రభుత్వం కాదని, ప్రజలే ప్రభుత్వ పనితీరును ప్రశంసించే స్థాయిలో పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇంటింటికీ కార్యక్రమం సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,టిడిపి నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, లంకపల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

# జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి



**ప్రజాభూమి – ఏలూరు**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధ్యక్షతన బుధవారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్,ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి బి. రాంబాబు, కార్యదర్శి ఏ. ప్రమోద్ కుమార్, ఉమెన్ వింగ్ చైర్‌పర్సన్ గీతిక,ప్రధాన కార్యదర్శి భషీర్ పాల్గొన్నారు.సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని,డీఏ, పీఆర్సీ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే చెల్లించాలని కోరారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించడం,మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ తరహాలో రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్ అమలు చేయడం, ఉద్యోగుల బకాయిల వివరాలను పే స్లిప్‌లో చూపించడం, ఐదు రోజుల పనివారాన్ని అమలు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డుల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని,రెవిన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, సరెండర్ లీవ్ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించాలని కోరారు.అలాగే ఎన్నికలు ప్రోటోకాల్ విధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# మన గళం.. మన బలం.జయ ప్రదం చేయాలి



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

మన గళం.. మన బలం. రాజమండ్రి ప్రముఖ పురోహితులు భమిడిపల్లి రమణమూర్తి ఆధ్వర్యంలో.. జులై 19 వ తేదీన రాజమండ్రి, మన్యం గార్డెన్స్ నందు జరుగు రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశములో పాల్గొనవలసి నదిగా ఆహ్వానిస్తూ, బుధవారం పాలకొల్లు నియోజకవర్గం లోని స్థానిక యర్రమిల్లి నరసింహారావు ఇంటివద్ద సమావేశం ఏర్పాటుచేయటం జరిగినది. శ్రీ క్షీరా రామ బ్రాహ్మణ సంఘం, శ్రీ గాయత్రి స్మార్త పురోహిత సంఘం, శ్రీ మద్ రామానుజ శ్రీ వైష్ణవ సంఘం, అర్చక సంఘం మరియు ఆచంట నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ పెద్దలు అందరు బ్రాహ్మణ ఐక్యత కోసం తలపెడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం అవ్వాలని, మద్దతు తెలియజేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో రాజమండ్రి నుండి భమిడిపల్లి రమణమూర్తి, భాగవతి అయ్యప్ప, పాలకొల్లు బ్రాహ్మణ సంఘ పెద్దలు సోమంచి శ్రీనివాస శాస్త్రి, పెండ్యాల భవాని, యర్రమిల్లి నరసింహారావు, నుదురుమాటి శ్రీనివాస శర్మ, కోట అనిల్ శర్మ, మరుధూరి శ్రీనివాస్, గోటేటి ఫణి బాబా, విద్యాసాగర్, పన్నాల లక్ష్మి సంతోషి, కోలగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలు

## మదర్ తెరిసా ఆశ్రమంలో దివ్యాంగులకు భోజనాలు, పండ్ల పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలోని మదర్ తెరిసా ఆశ్రమంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి, పండ్లను పంపిణీ చేశారు. ఆలమూరు ఏఎస్ఐ డి. స్వామి, విక్టరీ రెస్టారెంట్ మేనేజింగ్ పార్ట్నర్ బోయిడి వెంకన్నబాబు (బద్రి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మంత్రి సుభాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా ఆశ్రమ వ్యవస్థాపకుడు దిడ్ల కిషోర్ మాట్లాడుతూ, మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలను ఆశ్రమంలోని చిన్నారులు, దివ్యాంగుల సమక్షంలో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మంత్రి ప్రజల ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల శివకుమార్ తదితరులు పాల్గొని మంత్రి సుభాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఎస్ఎల్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## మహిళ పొట్టలోని 9.5 కిలోల భారీ కణితి విజయవంతంగా తొలగింపు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

రావులపాలెంలోని ఏఎస్ఎల్ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ మహిళకు కొత్త జీవితం ప్రసాదించారు. పొట్టలో భారీ కణితితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళకు శస్త్రచికిత్స నిర్వహించి 9.5 కిలోల బరువున్న కణితిని తొలగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన జి. వెంకటలక్ష్మి (40) కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నారు. నాలుగు రోజుల క్రితం చికిత్స కోసం రావులపాలెంలోని ఏఎస్ఎల్ ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన గైనకాలజిస్టు డాక్టర్ టి. అనూష ఆమె పొట్టలో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితిని పరిశీలించిన వైద్య బృందం వెంటనే శస్త్రచికిత్స చేపట్టి, సుమారు 9.5 కిలోల బరువున్న కణితిని విజయవంతంగా తొలగించింది. ప్రస్తుతం వెంకటలక్ష్మి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ టి. అనూష మాట్లాడుతూ, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్లే సమస్యను గుర్తించి విజయవంతంగా చికిత్స అందించగలిగామని తెలిపారు. కడుపు నొప్పి, అసాధారణ వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ అనూషతో పాటు వైద్య బృందాన్ని రోగి కుటుంబ సభ్యులు అభినందించారు. వైద్యుల నైపుణ్యం, సమయోచితనిర్ణయం వల్లేమహిళ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు వారు పేర్కొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 18 జూన్ 2026

# జర్నలిస్టుల హక్కుల కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరాటం కొనసాగుతుంది

## - షఫీఉల్లా, రేపటి రామాంజనేయులు, అనిల్ కుమార్ రెడ్డి

- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా చింతకాయల సాయికుమార్..
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా జీమాని కేశప్ప
- అధ్యక్షుడిగా చలపతి.. ప్రధాన కార్యదర్శిగా టీసీ గంగాధర్



ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి: జర్నలిస్టులకు ఎలాంటి సమస్య ఎదురైనా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అండగా నిలుస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు షఫీఉల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, జిల్లా నాయకుడు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షుడిగా రంగప్ప (అనంతభూమి), అధ్యక్షుడిగా చలపతి (6టీవీ), ప్రధాన కార్యదర్శిగా టీసీ గంగాధర్ (సీమ వార్త), ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు (ప్రజాశక్తి), సహాయ కార్యదర్శులుగా కల్లూరి ప్రసాద్, బసప్ప, కోశాధికారిగా శ్రీరాములు (పుట్టపర్తి సమాచార్), కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, గంగాధర్, అనార్, మోహన్ కుమార్ నాయుడు, నారాయణస్వామిలను ఎంపిక చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా చింతకాయల సాయికుమార్ (బీఆర్‌కే న్యూస్), రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా జీమాని కేశప్ప (టీవీ9)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య భద్రత, పిల్లలకు విద్యా సదుపాయాల కల్పన కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, గృహ నిర్మాణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో డా. ఆర్.కే. సూర్య, సంతోష్ రెడ్డి, శివరామకృష్ణ, గోగుల చక్రపాణి, బాబ్జాన్, రాజేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కరాయసముద్రంలో చోరీ జరిగిన ఏటిఎం సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరిగిన ఏటిఎం బాక్సు చోరీ ఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ బుధవారం ఘటనా స్థలానికి చేరుకుని, చోరీ జరిగిన ఏటిఎం సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ ఏటిఎం సెంటర్ లోపల, వెలుపల ఉన్న పరిస్థితులను,



దుండగులు ఏటిఎం బాక్సును తరలించిన తీరును నిశితంగా పరిశీలించారు. కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేసును ఛేదించాలన్నారు. త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయాలని చేయాలని స్థానిక సి.ఐ, ఎస్సైలను సిసిఎస్ బృందాన్ని ఎస్పీ ఆదేశించారు. భద్రతా చర్యలు మండల కేంద్రాల్లో రాత్రి వేళల్లో గస్తీ పెట్రోలింగ్ ని మరింత ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. అంతేకాకుండా సాంకేతిక ఆధారాలు, సిసిటివి ఫుటేజీల ఆధారంగా కేసును వేగంగా విచారణ జరుపుతున్నామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఎస్పీతో పాటు పాల్గొన్న పోలీసు అధికారులు సిఐలు సుబ్బరాయుడు బుక్కరాయసముద్రం, జయపాల్ రెడ్డి సిసిఎస్, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, రాంప్రసాద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాల్గవ పట్టణ నూతన సి.ఐ. మస్తాన్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మస్తాన్ బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ సి.ఐ మస్తాన్ కు పలు సూచనలు చేశారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు.

# ఎన్.ఎస్.పి.ఆర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

## -22వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి తెలిపారు. ఆంగ్ల విభాగపు ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినులకు కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాసంపై ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థినులకు శిక్షణాకాలంలో హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేయనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలోనే విద్యార్థుల కోసం ఉచిత శిక్షణను ప్రారంభించి, వంద మందికి పైగా విద్యార్థినులకు విజయవంతంగా ముగించామన్నారు. జిల్లాలోనే ప్రతిష్టాత్మక నాక్ 'ఏ' గ్రేడ్ పొందిన ఏకైక కళాశాలగా గుర్తింపు పొంది, డిగ్రీ ఫలితాల్లోనూ, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలోనూ రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందిన తమ కళాశాలలో కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు విద్యార్థుల్లో మంచి పరివర్తన కోసం, తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు ఈ సంవత్సరం వ్యక్తిత్వ వికాసం పై కూడా నిష్ణాతులైన అధ్యాపకులచే కొన్ని ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణ జయప్రదంగా పూర్తిచేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 22 వ తేదీ నుంచి 45 రోజులపాటు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 1 వరకు జరిగే ఈ ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల విద్యార్థులు ఉచిత శిక్షణ కోసం కళాశాల కార్యాలయాన్ని సందర్శించి తమ పేరును ఈ నెల 22 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. పూర్తి వివరాలకు 7799142093, 6303432820, 9959224585 మొబైల్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారాన్ని పొందవచ్చన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన బిజెపి పార్టీ సిద్ధాంతాలు గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి-బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోనీ గ్రామాల్లో ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన బిజెపి పార్టీ సిద్ధాంతాలు గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ పుట్లూరు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సూచించారు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం సమస్యలు నమోదు చేసుకోవడం స్థానిక అవసరాలు గుర్తించడం చేయాలి, బూత్ లెవెల్ స్థాయి,నుంచి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి అని సూచించారు, రైతులను యువతను మహిళలను పార్టీ కార్యక్రమంలోకి భాగస్వాములు చేయాలి, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పథకాలు అమలుపై ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకోవాలి, స్వచ్ఛ భారత్ మిషన్ జన్ ధన్ యోజన పీఎం కిసాన్ పథకం,పీఎం గరీబ్ యోజన పథకం జిఎస్టి అయోధ్య రామ మందిర నిర్మాణం వందే భారత్ రైలు, నేషనల్ హైవేలు బిజెపి పార్టీ కి ప్రధాని నరేంద్ర మోదీ కి మంచి పేరు తెచ్చాయి, అదే విధంగా 2 ఎంపీలు ఉన్న బీజేపీ అత్యధిక ఎంపీలు ను గెలిపించుకున్న ఘనత మరియు 21 రాష్ట్రాలు బిజెపి అధికారంలో ఉంది అంటే కారణం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాలే,భారతదేశాన్ని అగ్రదేశం చేయడానికి విశ్వ గురువు స్థాయికి భారతదేశాని చేర్చడానికి ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం పని చేస్తున్నారు, 12 సంవత్సరాలప్రధాని నరేంద్ర మోదీ పాలన గురించి గ్రామ గ్రామాన తెలిసే విధంగా ప్రచారం చేసి ప్రజలకు యువత కు రైతులకు మహిళలకు అవగాహన కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ పుట్లూరు బిజెపి నాయకులు కార్యకర్తలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పుట్లూరు బీజేపీ మండల అధ్యక్షుడు గుజ్జారి సుబ్బారాయుడు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి సాంబశివుడు శింగనమల నియోజవర్గం మాజీ కో కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు రామయ్య యాదవ్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# నాణ్యమైన సేవలే లక్ష్యం నకిలీ ఆధార్ నమోదుపై కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఆధార్ కేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా పారదర్శకంగా, వేగవంతంగా అన్ని రకాలసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సూచించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు చంద్రా హాస్పిటల్ పక్కన పి. ఆర్. రెసిడెన్సి భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు, వృద్ధులు, మహిళలు విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల వారికి ఆధార్ సేవలను బాధ్యతాయుతంగా అందించాలని తెలిపారు. ఎవరైనా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో నకిలీ ఆధార్నమోదుకుప్రయత్నించినప్పుడు అట్టివారిని గుర్తించి ఆ కేసులను తన దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుతం ఈ కేంద్రం ఏర్పాటు వలన ఆధార్ సేవల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యాధునిక డిజిటల్ సేవలు ఇకపై అనంతపురం నగరంలోని ఈ కేంద్రంలో ప్రజలకు చేరువగా ఉంటాయని తెలిపారు. విజయవాడ, వైజాగ్, కాకినాడ, మచిలీపట్నం, ప్రకాశం వంటి నగరాల్లో అందించే విధంగా ఈ ప్రాంత ప్రజలకు కూడా ఆధార్ సేవలు విస్తరించబడినందున ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 9:30 గం"ల నుండి సాయంత్రం 5.30 గం" ల వరకు ఈ కేంద్రం పనిచేస్తుందని ముఖ్య పండుగ రోజుల్లో తప్పమిగతా దినాలలో ఎలాంటి సెలవులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఈ కేంద్రం ఉంటుందన్నారు. ప్రస్తుత ఈ ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు, మొబైల్ నంబర్ లింకింగ్, చిరునామా మార్పు, బయోమెట్రిక్ అప్డేట్లు వంటి అన్ని రకాల సేవలు లభిస్తాయని తెలిపారు. అనంతపురం నగరంలో ప్రజలకు అనుకూలమైన ప్రాంతంలో ప్రస్తుత యుఐడిఎఐ ఆధార్ సేవలను ప్రజలకు చేరుగా చేయడంలో కృషిచేసిన అధికారులకు జిల్లా కలెక్టర్అభినందించారు. ఆధార్ కేంద్రానికి వచ్చే సందర్శకులను మర్యాదగా మాట్లాడి వారి ఇబ్బందులను గుర్తించి ఎలాంటి సమస్యలు లేకుండా అత్యంత మెరుగైన పారదర్శకమైన సేవలు అందించాలని కేంద్ర నిర్వాహకులకు సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్, టోకెన్ విభాగాలు, ఆధార్ నమోదు కౌంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన ఆధార్ అప్డేట్ ను పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమంలో యుఐడిఎఐ పర్యవేక్షణ అధికారి జావీద్, ప్రోటీన్ టెక్నాలజీస్ సంస్థ రీజనల్ మేనేజర్ మహదేవ్, ఆపరేషన్ మేనేజర్ ప్రసాద్, అనంతపురం తాసిల్దార్ రాజా, త్రీ టౌన్ ఎస్ఐ నరసింహులు, ఆధార్ కేంద్రం ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి వారసులుగా ఎదగాలి

## -స్టెమ్ --రోబో--డ్రోన్, ఏ ఐ , సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌ల ప్రారంభంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున






ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు భవిష్యత్తు సాంకేతిక ప్రపంచంలో పోటీ పడే స్థాయికి ఎదగాలంటే చిన్ననాటి నుంచే ఆధునిక సాంకేతిక విద్యపై అవగాహన పెంపొందించుకోవాలని హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. పాంచజన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టెమ్, రోబోటిక్స్, డ్రోన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైన్స్, అండ్ మ్యాథ్స్ ల్యాబ్‌లను బుధవారం అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక అభ్యాసం ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో నేటి విద్యార్థులే రేపటి ఆవిష్కర్తలుగా నిలవాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి గంగప్ప మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా విధానంలోనూ నైపుణ్యాధారిత బోధనకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా మనస్తత్వం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే ల్యాబ్‌ల ఏర్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలు ఇలాంటి ఆధునిక సదుపాయాలను కల్పించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో స్టెమ్, ఏఐ, రోబోటిక్స్, డ్రోన్, సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు" అనే ఆశయంతో వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. విలువలతో కూడిన విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందించడం ద్వారా విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాల రజోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఇటువంటి అదనపు ఫీజులు వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా స్టెమ్ ల్యాబ్, రోబోటిక్స్, డ్రోన్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్, సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌లతో పాటు హ్యాండ్‌రైటింగ్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. యోగ విద్య, వ్యాయామ విద్య, ఏరోబిక్స్, కో–కరిక్యులర్ కార్యకలాపాలు, శాస్త్ర--సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు పాంచజన్య సందీప్, మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్, కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్, అకాడమిక్ డైరెక్టర్లు స్మితా కృష్ణ, నందిత, హెచ్‌ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, పాఠశాల సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్‌ఎంలు అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, శశికళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పేరుతో జరుగుతున్న సర్వే ను సక్రమంగా నిర్వహించండి

## -సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని అరకటవేముల గ్రామం నందు బూత్ లెవెల్ ఆఫీసర్(బి ఎల్ ఓ) ఎస్ ఐ ఆర్ పేరుతో ఓటర్ లిస్ట్ మార్పు చేర్పు చేపడుతున్న సందర్భంగా సిపిఐ పార్టీగ సర్వేనుసక్రమంగా జరపాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య కోరారు. ఈ సందర్భంగా డి పెద్దయ్య మాట్లాడుతూ! భారతదేశంలో ప్రతి సంవత్సరం ఎస్ ఎస్ ఆర్ చనిపోయిన వారివి, ఉద్యోగరీత్యా బదిలీలపై వెళ్ళిన వారివి, తొలగిస్తూ కొత్త ఓట్లు 18 సంవత్సరాల నిండి వారి ఓట్లు ఎక్కించేవారు. ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్షన్ రివెల్స్ ) ఎవరి స్వలాభం కోసం చేస్తున్నారు అని మేధావులు ఎన్నికల కమిషనర్ గారిని అడగగా ఎస్ ఎస్ ఆర్ సర్వే సరిపోలేదు కాబట్టి మరోసారి ఎస్ ఎస్ ఆర్ పేరుతో సర్వే చేస్తున్నావని ఎన్నికల సంఘం చేపుతుంది. కానీ వారి ఉద్దేశం అది కాదు. పౌరుని చంపడం కంటే పౌరసత్వాన్ని చంపటం సులువు అంటూ ఆర్ ఎస్ ఎస్ ఉద్దేశం ఇది, ఈమధ్య జరిగిన ఐదు రాష్ట్రాలలో ఎన్నికలలో 5,90 కోట్ల ఓట్లు తొలగించడం జరిగినది. అలాగే వారి టార్గెట్ అయిన నియోజకవర్గాలలో బెంగాల్ రాష్ట్రంలో 14 లక్షల 50 వేల ఓట్లు దొంగ ఓట్లు ఎక్కించడం జరిగినది. అడ్రస్ లేని ఒక్కొక్క కుటుంబంల పేర్లతో 857 ఓట్లు ఉన్నట్లు, ఇంకా కొన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్కకుటుంబాలలో 850, 853 ఓట్లు ఎక్కించడంతో మన మేధావులు ఒక కుటుంబంలో ఇన్ని ఓట్లు ఎలా సాధ్యమని ఓటర్ లిస్ట్ తీసుకొని వందలాది ఓట్లు ఉన్న కుటుంబాలను ఆ ఓటర్ లిస్ట్ అడ్రస్ ప్రకారం వెతకడం జరిగింది. కానీ అక్కడ ఎక్కడా అడ్రస్ లేవు. ఆ కుటుంబాలు కూడా లేవు ఇలా దొంగ ఓట్లు వారికి ఓట్లు పడని నియోజకవర్గాలలో బిజెపి ప్రభుత్వం ఓట్లు ఎక్కించుకోవడం జరిగింది. కావున ఇలాంటి అవకతవకలు జరగ కుండా సర్వే చేసి ఓటర్లు ఎవరిని తొలగించారో, అలాగే ఎవరి ఓట్లును ఎక్కించారో పూర్తి సమాచారం ప్రజలకు తెలియజేయవలసిందిగా బూత్ లెవెల్ ఆఫీసర్ గారికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఓబుళపతి, సత్య, టిడిపి పార్టీ, రాజు, వైయస్సార్ పార్టీ నాయకులు హరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున




ప్రజాభూమి, పుట్లూరు.

రైతాంగ సమస్యల పరిష్కారానికై జూన్ 30వ తేదీ విజయవాడ లో ధర్నా చౌక వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల జిల్లా స్థాయి నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రైతాంగం తీవ్ర సంక్షోభం లో ఉందని పంటలు అమ్ముకోలేక ఆర్థికంగా చితికిపోయి అనేకమంది అప్పుల ఊపులో కురుకుపోయారని అప్పులు కట్టలేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రైతన్నను ఆదుకోవాలని అలాగే పకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించి రైతులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే 10 లక్షల నష్టపరిహారం అందించి వారినిఆదుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాలుగా రైతాంగం 3వ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు ఎన్నికల ముందు కూటమినాయకులు రైతులకు ఇచ్చిన అనేక అహమీలు వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు కాకుండా అటకేక్కాయని విమర్శించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి అన్ని విధాన సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు తగినంత నీరు అందించాలని, వ్యవసాయ యంత్రాలు విత్తనాలు ఎరువులపై అధిక సబ్సిడీలు కల్పించాలని అంతేకాకుండా ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాలు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నప్ప యాదవ్ , ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, నరసింహులు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు జిల్లా కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ రైతు సంఘం నియోజకవర్గ నాయకులు మధు యాదవ్ పాల్గొన్నారు.

# కరుణించి కాపాడు హరిహరపుత్ర అయ్యప్ప

## -ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు.



బుధవారంఉదయా స్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యం లో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహ కులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

## ఇద్దరు నిందితుల అదుపులోకి.. 11 తులాల బంగారం, కేటీఎం బైక్ స్వాధీనం



ప్రజాభూమి, సిద్ధవటం: అంతరాష్ట్ర స్థాయిలో చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి 11 తులాల బంగారం, కేటీఎం ద్విచక్ర వాహనం, రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రాజంపేట ఏఎస్పీ రామనాథ్ హెగ్డే తెలిపారు. బుధవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. భాకరాపేట వద్ద వాహనాల తనిఖీ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అడ్డుకోవడంతో వారు తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఎస్సై హారిక, హెడ్ కానిస్టేబుల్ అంజీనాయక్, హోంగార్డు ప్రదీప్ కుమార్ వెంటాడి వారిని పట్టుకోగా, ఈ క్రమంలో ఇద్దరు పోలీసు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. విచారణలో నిందితులు సిద్ధవటం, ఒంటిమిట్ట, భాకరాపేట, బంగారుపాలెం ప్రాంతాలతో పాటు తమిళనాడులో నమోదైన పలు చైన్ స్నాచింగ్, దొంగతనాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించినట్లు ఏఎస్పీ తెలిపారు. వృద్ధ మహిళలు, ఒంటరిగా ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడినట్లు వెల్లడైందన్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన వెంకటేష్ బాలమురుగన్, ముత్తుపాండి ముత్తురామలింగంను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐలు వెంకటేశ్వర్లు, హాజీ వలి, ఎస్సైలు హారిక, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా, మలేరియాపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి, సిద్ధవటం:

మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం హ్యాపీ కిడ్స్ స్కూల్‌లో మలేరియా మాసోత్సవాల సందర్భంగా డయేరియా, మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ దోమకాటు వల్ల తీవ్రమైన వ్యాధులు వస్తాయని, ప్రతి ఒక్కరూ రాత్రివేళ దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి శుక్రవారం 'డ్రై డే--ఫ్రైడే' పాటించడం ద్వారా మలేరియాను నివారించవచ్చని తెలిపారు. అలాగే డయేరియా బారినపడిన చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలు జూన్ నెలాఖరు వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కళావతి, సూపర్వైజర్ రమణయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవనం పనులు ప్రారంభం -దాతలు సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాభూమి,పులివెందుల

సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం గా నిర్వహించేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నా యి అని స్నేహితుమృత సేవా సమితి అధ్యక్షుడు రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ భవనం పూర్తయిన తర్వాత రక్తదాన శిబిరాలు, నేత్ర సేకరణ కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, విద్యార్థులకు ఉచిత కోచింగ్, అవగాహన కార్యక్రమాలు, మహిళలు యువతకు స్వయం ఉపాధి శిక్షణలు, జరుగుతాయన్నారు. నిరుపేదలకు సేవా కార్యక్రమాలను ఒకే వేదికపై నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సేవాసమితి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇప్పుడు శాశ్వత భవనం నిర్మాణం ద్వారా సేవలను మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపా రు. ఇప్పటికే పలువురు దాతలు, ప్రజాప్రతినిధు లు, సేవాభావం కలిగిన వ్యక్తులు



భవన నిర్మాణా నికి తమ వంతు సహకారం అందించడం జరిగిం దన్నారు. అయితే భవన నిర్మాణాన్ని పూర్తిచేయడా నికి ఇంకా ఆర్థిక సహాయం అవసరమని, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న దాతలు ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందించాలని ఆయన కోరారు. ఒక చదరపు అడుగు నిర్మాణానికి రూ.2,200 చొప్పున విరాళాలు అందించవచ్చని తెలిపారు. చిన్న మొత్తంలో ఇచ్చే విరాళం కూడా సమాజ సేవకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రూ.20 వేల లేదా అంతకంటే ఎక్కువ విరాళం అందించే దాతల పేర్లను భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసే శాశ్వత శిలాఫలకంపై ప్రత్యేకంగా చెక్కిస్తామని వెల్లడించారు.భవనం పూర్తయిన అనంతరం పులివెందు

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

## ఇంటింటికి వెళ్లి ఓట్లు తనికి చేసిన బిఎల్ఓ, వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట 26వ వార్డు, బంగారం అంగళ్ళ వీధి ,9 వ వార్డులో బి ఎల్ ఓ , వీఆర్వో, వైకాపా నాయకులు పట్టాభి, పూజారి నవీన్ , కిరణ్ తదితర వైకాపా నాయకులు ఇంటింటికి వెళ్లి ఓట్లను వారి ఓట్లు ఓటర్ లిస్టులో ఉన్నాయా లేవా అని తనిఖీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో విలువైనది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓట్లు ఓటర్ లిస్టులో ఉండే విధంగా చూడాలన్నదే వైకాపా లక్ష్యం అన్నారు. ఎవరైనా ఓట్లు లేకుండా బి ఎల్ వోలు వచ్చినప్పుడు వారి ఓట్లను ఎక్కించ డం జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్కు ఏర్మిలేషన్ ఫామ్ ఇవ్వడం జరిగిం దన్నారు. ప్రతి ఒక్కరూ ఫోటోను కూడా కచ్చితంగా ఇవ్వాలన్నారు. 18 సంవత్సరాల నిండిన



వారి ఓట్లు కూడా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఓటర్ లిస్టులో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడడమే వైకాపాలక్షమన్నారు. కొంతమంది వ్యక్తులు ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నార ని చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.

# విద్యార్థిని ఉన్నత చదువుల కోసం కళాశాల బృందం చేయూత

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని వై ఎస్ వెంకట్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లా స్థాయి లో హెచ్ఈసి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సునీతకు ఉన్నత చదువులు చదివేందుకు కళాశాల బృందం, దాతల సహకారం తో సమకూర్చిన రెండు లక్షల



రూపాయలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు చేతులు మీదుగా విద్యార్థినికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ప్రతిభను గుర్తించి ఉన్నత చదువుల కోసం కళాశాల బృందం దాతలు అందించిన సహకారం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు, విద్యార్థిని ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం, మంచి ప్రతిభావంతురాలు కావడం చేత విద్యార్థిని ప్రోత్సహించాలని తామంతా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల బృందం లక్ష రూపాయలు, పట్టణానికి చెందిన వివేకానందా విద్యాసంస్థల అధినేత సోమశేఖర్ రెడ్డి 50 వేల రూపాయలు, అమెరికాలో స్థిరపడ్డ బోడి తిప్పన పాడు గ్రామానికి చెందిన వైద్యులు సదాశివారెడ్డి అందించిన యాభై వేల రూపాయల మొత్తం కలిపి విద్యార్థినికి రెండు లక్షల రూపాయలు అందజేసినట్లు ఆయన తెలిపారు. దాతల సహకారం గొప్పదని, విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల అధినేత సోమశేఖర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు నాగేంద్ర మ్మ,జయశ్రీ, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

## -రాజ్యాంగబద్ధ పదవుల పట్ల గౌరవం పాటించాలి -ఖండించిన దళిత నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పట్ల మాజీ మంత్రి అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను హిందూపురం పట్టణ దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం దళిత సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తుల పట్ల హుందాగా వ్యవహరించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతని పేర్కొన్నారు. రాజకీయ బేధాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే వాటి పేరుతో వ్యక్తిగతంగా అవమానించేలా లేదా సమాజంలోని వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ విలువలు, పరస్పర గౌరవం, రాజకీయ హుందాతనం కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.



ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ వ్యాఖ్యల విషయంలో సంయమనం పాటించాలని, రాజకీయ విమర్శలు విధానాలు, నిర్ణయాలకే పరిమితం కావాలని సూచించారు. ప్రజలను విభజించేలా లేదా సామాజిక వర్గాలను కించపరిచేలా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా తాము వ్యతిరేకిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దళిత నాయకులు బేకరీ గంగాధర్, కార్పొరేషన్ డైరెక్టర్ కే. సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్ జయసింహ, శివకుమార్, ప్రవీణ్ కుమార్, నాగరాజు, కిష్టప్ప, రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జామియా మసీదు ముతవల్లి మృతి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలయ్య
- మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన బాలకృష్ణ పీఏలు, టీడీపీ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని జామియా మసీదు ముతవల్లి అస్లాం భాష అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అస్లాం భాష మరణం ముస్లిం సమాజానికి, హిందూపురం పట్టణానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, అస్లాం భాష మైనార్టీల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. జామియా మసీదు ముతవల్లిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తనను కలిసి ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని కోరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. మంచి వ్యక్తి అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని, ఆయన ఆత్మకు అల్లా శాంతి చేకూరాలని ప్రార్థించారు. అస్లాం భాష మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్రబాబు, వీరయ్య హబాలాజీలు



మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, రాష్ట్ర రోడ్లు, భవనాల కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర, జేపీకే రాము, ఇందాద్, దుర్గా నవీన్, నయాజ్, అమీన్, భాష, ప్యారు సాహెబ్, నజీర్, మాజీ కౌన్సిలర్ అయూబ్ తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, అస్లాం భాష మృదుస్వభావి, సేవా తత్పరుడు అని కొనియాడారు. జామియా మసీదు ముతవల్లిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముస్లిం సమాజ సంక్షేమం కోసం విశేష కృషి చేశారని, ఆయన ఆకస్మిక మరణం అందరినీ తీవ్ర విషాదంలోకి నెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులతోపాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల పంపిణీ విధానంపై అవగాహన పోస్టర్ల విడుదల..



ప్రజాభూమి ప్రతినిధి,వై ఎస్ ఆర్ కడప:

రైతులకు ఎరువుల పంపిణీ విధానం, మీా యాప్ వినియోగం,యూరియా, డీఏపీ పంపిణీ నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన సమాచార పోస్టర్లను.. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రైతులు మీా యాప్ ద్వారా తమ పంటల వివరాలను నమోదు చేసుకోవడం, రైతు సేవా కేంద్రాలు ద్వారా ఎరువులు పొందడం, ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించడం వంటి అంశాలపై పోస్టర్ల ద్వారా విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు

# శిల్పారామం పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల శిల్పారామం పరిపాలనాధికారిగా సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పారామం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు. గతంలో కూడా ఇక్కడే పని చేస్తూ అనంతపురం



లోని శిల్పారామానికి బదిలీ కావడం జరిగిందన్నా రు. అనంతపురం నుండి పులివెందుల శిల్పారామా నికి బదిలీ కావడం చాలా సంతోషంగా ఉందన్నా రు. ఎప్పటిలాగానే శిల్పారామంలో ప్రత్యేక కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. అంతకుముందుగా బాధ్యతలు చేపట్టిన ఆయనను సిబ్బంది దుశ్యాసన దుశ్శాలవాతో , పూలబొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ..

## - నిబంధనలు పాటించాలని ఏపీవో సూచన

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఖాజీపల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఏపీవో నరసింహులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కూలీల హాజరు వివరాలను పరిశీలించి మస్టర్‌ను తనిఖీ



చేశారు. ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డు కలిగిన కూలీలు మాత్రమే హాజరుకావాలని, ఫీల్డ్ అసిస్టెంట్ సూచించిన ప్రదేశాల్లో నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే కూలి నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఖాజీపల్లెలో నిర్వహిస్తున్న కొండ కందకాల పనులకు 246 మంది కూలీలు హాజరైనట్లు వెల్లడించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# తాగునీటి సమస్య తీర్చండి మహాప్రభో...

## - రెండు నెలలుగా నిరుపయోగంగా మట్టటర్ పైపులు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం నీటి సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో భద్రావతి భావనారాయణ స్వామి ఆలయం సమీపంలోని నీటి సరఫరా మోటార్, పైపులను మరమ్మతుల కోసం తొలగించినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు నిత్యావసర పనులకు నీటి కొరత



కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే మరమ్మతుల కోసం తొలగించిన పైపులు రెండు నెలలుగా ఆరుబయటే ఉండటంతో అవి చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి మోటార్ మరమ్మతులు పూర్తి చేసి గ్రామానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.

# ఆటోను ఢీ కొన్న లారీ

## - అక్కడికక్కడే ఆటో డ్రైవర్ మృతి

## - మహిళకు తీవ్ర గాయాలు.. రిమ్స్‌కు తరలింపు

ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప--చెన్నై జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందగా, మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. ఒంటిమిట్ట దిగువ వీధికి చెందిన మహమ్మద్ రఫీ (51) తన ఆటోలో మాధవరం గ్రామానికి చెందిన పల్లె రేణుక అనే మహిళను ఎక్కించుకుని ఒంటిమిట్ట నుంచి కడప వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సీతారాముల కళ్యాణ వేదిక సమీపంలో కడప నుంచి చెన్నై వైపు అతివేగంగా వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మహమ్మద్



రఫీ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న రేణుకకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మహమ్మద్ రఫీకి భార్య ఆశ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 18 జూన్ 2026

## తిరుపతి జిల్లా చిలకావారి కండ్రిగలో ఘోర అగ్నిప్రమాదం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తిరుపతి జిల్లా, తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు చేసిన చర్యల వల్ల ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయలకు పైగా విలువైన స్కార్పియో వాహనం పూర్తిగా దగ్ధమై బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది రంజిత్, మునిశేఖర్ మరియు డ్రైవర్ చేసిన కృషితో గంటకు పైగా సాగిన ప్రయత్నాల అనంతరం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వాహనం పూర్తిగా కాలిపోవడంతో దట్టమైన పొగ పరిసర ప్రాంతాల్లో వ్యాపించింది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అగ్నిప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వ్యక్తుల కోసం దర్యాప్తు చేపట్టారు.

## సూళ్లూరుపేటలో యువకుడి మృతి



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి టెంపుల్ సమీపంలోని కాళంగి రివర్లో పడి యువకుడు నిన్న మృతి చెందాడు. మన్నారుపోలూరుకు చెందిన ఓంకార్ (31) డెడ్ బాడీ తేలియాడుతుండగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని డెడ్ బాడీని పరిశీలించిన స్థానిక గవర్నమెంట్ హస్పిటల్కి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోర్జరీ డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు, రిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి, కార్వేటి నగరం

ఎస్ఆర్ పురం గ్రామంలో తులసీరామ్ యొక్క ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం రెవెన్యూ వారు ఇచ్చినట్టుగా అనుభవం సర్టిఫికెట్ నకిలీ తయారుచేసి త్యాగరాజు అనే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం వెలుగు లోకి వచ్చింది.. ఆ విషయం ఎస్ఆర్ పురం మండలం తాహసిల్దార్ కి తెలిసి ఎస్ఆర్ పురం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా కార్వేటి నగరం మండలానికి చెందిన లవ కుమార్ మరియు ఎస్ఆర్ పురం మండలం వడ్డీపల్లి గ్రామానికి చెందిన యోగానంద్ అలియాస్ ఉమాపతి అనే వ్యక్తులను సోమవారం అరెస్టు చేసి వారి దగ్గర ఫోర్జరీ డాక్యుమెంట్స్ ను మరియు వివిధ మండలాలకు చెందిన రెవెన్యూ తాసిల్దార్ సీళ్ళు పంచాయతీ సెక్రెటరీ సీళ్లు కలిపి మొత్తం సుమారు 18 సీళ్లు స్వాధీనం చేసుకొని వారిని బుధవారం రిమాండ్ పంపించారు. . ఇంకా ఎంతమంది పాత్ర ఉన్నదో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. కార్వేటి నగరం సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేయడానికి పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎఫ్‌డబ్ల్యూఏ టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని గొల్లవానిగుంట క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన ఎఫ్‌డబ్ల్యూఏ టీ20 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి టూడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో బోర్డు సభ్యుడు, తిరుపతి జిల్లా టీడీపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు సూర్య, అచ్యుత్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి క్రీడా పోటీలు మంచి వేదికలుగా నిలుస్తాయని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందిస్తూ, పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల అడుగులు

### ఎం‌ఈఓ విజయ్ కుమార్ చొరవతో ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలంలోని తీపలపూడి, కొత్తూరు గ్రామాలలో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను చేర్పించడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఎంఈఓ విజయ్ కుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తీపలపూడి పాఠశాల కు విద్యార్థు లేక పాఠశాలను మోసే దశలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ ప్రోత్సహించడంతో తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు పిల్లలను మాన్పించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించారు, అదేవిధంగా కొత్తూరు గ్రామంలో మరో ముగ్గురు కొత్త పిల్లలను చేర్పించడం జరిగిందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్యను అందించడమే లక్ష్యం అని అన్నారు, ప్రభుత్వం పాఠశాలకు మెరుగైన వసతులు సౌకర్యాలను కల్పిస్తుందన్నారు, ఉపాధ్యాయులు కూడా పిల్లలకు విద్యాబోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు 550 పైగా మార్కులు తెచ్చుకున్నారన్నారు, రాబోవు విద్యా సంవత్సరంలో పదో తరగతిలో కార్పొరేట్ పాఠశాలలకు స్థాయికి మించి ప్రభుత్వ పాఠశాలలో మార్కులు తీసుకోవడం పై ఇప్పటి నుంచే ప్రత్యేక విద్యపై ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడారంగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారున్నారు.

# తిరుపతిలో ఫుడ్ కల్తీ నియంత్రించాలి

- ఫుడ్ కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మటన్ చికెన్ మార్కెట్ మరియు హోటల్ పై నిరంతరం పరివేక్షణ జరగాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

తిరుపతి నగరంలో విచ్చలవిడిగా అన్ని రకాలుగా ఫుడ్ కల్తీ జరుగుతున్న పట్టించుకోని నియంత్రణించలేని ఫుడ్ సేఫ్టీ మున్సిపల్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫుట్ కల్తీ చేనస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం తిరుపతి మున్సిపల్ కార్యాలయం ఎదుట తిరుపతి హోటల్స్ లో ఫుడ్ కల్తీ నివారించాలని కోరుతూ సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.

ఈ ధర్నాకు ముఖ్య అతిథులు గా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి నగరం విస్తరిస్తున్న కొద్ది చిన్న హోటల్ , స్టార్ హోటల్ లలో కుళ్ళిన మాంసం కుళ్ళిన చికెను వేడి చేసి వండుతూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ప్రధానంగా తలకాయ బోటి లివరు పాయ లాంటి మాంసం ఎన్నో రోజుల తరబడి గిడ్డంగులలో (పెద్ద పెద్ద ఫ్రీజ్ లలో)మగ్గపెట్టి పురుగులు పట్టి చీమలు పట్టినటువంటి మాంసాన్ని ప్రజలకు వండి పెట్టడం ఎంతవరకు సభ పని దీనిపైన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు మున్సిపల్ అధికారులు హోటల్ యాజమాన్యం కుమ్మక్కై ఇలాంటి అవినీతికి పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు హోటల్ యాజమాన్యం ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ అధికారులు అందరికీ అధికార పార్టీ నాయకులు వత్తాసు పలకడం వారి దగ్గర మామూలు తీసుకోవడం పరిపాటిగా మారడం వల్లే ఇంత పెద్ద ఎత్తున తిరుపతి మహానగరంలో కుళ్ళిన మాంసం మూటలు బయట పడ్డాయి అంటే అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు ఇంతటి అనారోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్న హోటల్ పై నిరంతరం పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు



సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇంతటి దారుణానికి వడిగట్టిందని అధికారులు కనుగొనకుండా సామాన్య ప్రజలు సమాచారం ఇచ్చిన మేరకే ఇప్పుడు బయటపడిందని ఇది ఎన్ని సంవత్సరాలుగా ఇలాంటి మాంసం వండి పెడుతున్నారో ప్రజలకు దీనివల్ల ప్రజలు ఎంత మంది అనారోగ్యపాలైనారో అధికారులు గమనించాలన్నారు తిరుపతి నగరానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు 75 వేలకు పైగా వస్తూ పోతూ ఉంటారు వారందరికీ ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత తిరుపతి ప్రజలపై ఉన్న భక్తుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని హోటల్ యాజమాన్యం ఇంతటి దుర్మార్గానికి పాల్పడడం మంచిది కాదని ఇలాంటి హోటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుపతిలో జరుగుతున్న ఫుడ్ కల్తీపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లా ఎస్పీ తదితరులు స్పందించి తిరుపతి మహానగరంలో ఇలాంటివి జరగనీయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి హోటల్స్ పై ప్రత్యక్ష దాడులకు పూనుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జే విశ్వనాథ్ మాట్లాడుతూ తిరుపతి మహా పుణ్యక్షేత్రం అనే పదాలు చెప్పేటటువంటి అధికారులు ప్రజల ప్రాణాలతో ఎందుకు చెలగాటమాడుతున్నారు. ఇది పెద్ద పెద్ద హోటల్లో మాత్రమే కాదు చిన్న హోటల్లో జరుగుతా ఉంది మరియు నాన్ వెజ్ కాకుండా వెజ్ హోటల్ అనే పేరుతో అందమైన బోర్డులను కట్టి ఆకలితో ఉన్న వారిని ఆకర్షించే వారందరికీ నాసిరకమైన కుళ్ళిపోయిన భోజనాలను పెడుతూ ధనార్జనే ధ్యేయంగా నడుపుకుంటున్నా హోటల్ పై చర్యలు తీసుకోవాలన్నారు మాంసం మాత్రమే కుళ్ళినవి కాదు వెజిటేరియన్ హోటల్లో కుళ్ళిన టమాటాలు కుళ్ళిన వంకాయలు కుళ్లిపోయిన బెండకాయలు తదితర వెజిటేరియన్ ఆహారాలన్నీ కూడా కల్తీమయం అయిపోయినాయి ఇంత దుర్మార్గంగా కల్తీ అవుతున్న వస్తువులను అప్పటికప్పుడు వేడి చేసి ప్రజలకు అందించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదన్నారు తిరుపతి నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నామమాత్రంగా ఉన్నారే తప్ప పూర్తిస్థాయిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి నియంత్రించే పరిస్థితులలో లేకపోవడం బాధాకరమన్నారు కుళ్ళిన మాంసపు మూటలు బయటపడితే సిగ్గుతో తలదించుకోవాల్సిన రాజకీయ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ప్రజల్ని ఇబ్బంది చేస్తున్నారని ఇది అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులకు తగదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి నదియా నగర సహాయ కార్యదర్శి బండి చలపతి నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి కె పద్మనాభరెడ్డి ఆర్ బలరాం ఎన్ శివా,ఏ ఐ టి యు సి నాయకులు ఎన్ శ్రీరాములు, శ్రీనివానులు, గోవిందస్వామి వెంకటేశు బాబు దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నంకాయ యూత్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ నాగరాజు విక్రమ్ డి రామచంద్రయ్య మునీశ్వర్ వినయ్ ఓం రాజ్ ప్రవీణ్ విజయ ప్రమీల వనిత తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి రాయులు వారి కోటలో జరిగిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చంద్రగిరి రాయలవారి కోటలో "యోగాంధ్ర--2026" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని పలువురు అధికారులు, నాయకులు, ప్రముఖులు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలు, సమాజాభివృద్ధిలో యోగా పాత్ర గురించి వివరించారు. ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ఉత్తమ మార్గమని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వారు సూచించారు. యోగా ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆందోళనలు, జీవనశైలి సంబంధిత వ్యాధులను అధిగమించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన ప్రాచీన భారతీయ సంస్కృతికి యోగా గొప్ప వారసత్వమని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన జీవన విధానమని కొనియాడారు. యోగ శాస్త్రం ప్రాముఖ్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం భారతీయ సంస్కృతికి దక్కిన గౌరవమని తెలిపారు. ప్రతి వ్యక్తి రోజుకు కనీసం ఒక గంట సమయాన్ని తన ఆరోగ్యం కోసం కేటాయించి యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యోగాసనాలు, ప్రాణాయామాలు, సూర్యనమస్కారాలు శరీరాన్ని దృఢంగా తీర్చిదిద్దడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. శ్వానకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రాణాయామం ఎంతో ఉపయోగకరమని, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి శరీరాన్ని మరింత బలంగా ఉంచుతుందని తెలిపారు. యోగా సాధన ద్వారా శరీరంలోని అన్ని అవయవాలకు మెరుగైన రక్త ప్రసరణ జరిగి, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో, ఆర్టీవో, తహసీల్దార్, ఎంపీడీవో, మండల రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై యోగాసనాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, ప్రముఖులు, యువత, మహిళలు పాల్గొని యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు. యోగం జీవన విధానం -- ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమం ప్రతి ఒక్కరిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించింది. యోగాను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని అధికారులు, ప్రముఖులు పిలుపునిచ్చారు.

# దామినేడు 22-ఏ భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రజల సహకారంతో త్వరతగత పరిష్కారానికి కృషి -జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.**

**ప్రజల సహకారంతో దామినేడు భూముల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం - : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

దామినేడు గ్రామంలో 22-ఏ జాబితాలో నమోదైన భూముల సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దామినేడు గ్రామ సమస్య అనేక సంవత్సరాలుగా కొనసాగుతోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, భూ యజమానుల సహకారంతో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దామినేడు, శెట్టిపల్లి, శ్రీనివాసపురం, పద్మావతిపురం, అవిలాల, సాయినగర్, చైతన్యపురం తదితర ప్రాంతాల్లో భూ సంబంధిత సమస్యలను దశలవారీగా పరిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇటీవల శెట్టిపల్లి సమస్య పరిష్కారానికి చేపట్టిన చర్యల మాదిరిగానే దామినేడు సమస్య పరిష్కారానికి కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. దామినేడు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. దామినేడు ప్రాంతంలో సుమారు 262 ఎకరాల భూమికి సంబంధించిన అంశం ఉన్నప్పటికీ, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేసిన సుమారు 1,500 మంది భూ యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూముల విలువ, సమస్య సంక్లిష్టత దృష్ట్యా అత్యంత జాగ్రత్తగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశం రెవెన్యూ శాఖకు కష్టంతో కూడుకున్నదే అయినప్పటికీ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులు కూడా ఈ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వెల్లడించారు. ప్రజలందరూ ఒకే అభిప్రాయంతో ముందుకు వచ్చి సహకరిస్తే నెలల వ్యవధిలో సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయగలమని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూ యజమానుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, స్పష్టమైన ఆదేశాలతో ముందుకు సాగుతామని తెలిపారు. సమావేశం సందర్భంగా దామినేడు ప్రాంత భూ యజమానుల సమస్యలను జిల్లా కలెక్టర్ కు వివరించగా భూ యజమానులు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దామినేడు గ్రామంలో 22-ఏ జాబితాలో నమోదైన భూముల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ, దామినేడు ప్రాంతంలో రైతులు, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పలువురు దశాబ్దాల క్రితమే చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ భూములు 22-ఏ జాబితాలో ఉండటంతో క్రయవిక్రయాలు జరపలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలువురు కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదని తెలిపారు. సమస్య తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని ఆదేశించారని వెల్లడించారు. దామినేడు ప్రాంతంలో సుమారు 1,500 మంది భూ యజమానులు ప్రభావితమవుతున్నారని, వారిలో చిన్నచిన్న స్థలాల యజమానుల నుంచి అధికముగా భూములు కలిగిన వారివరకు వివిధ వర్గాల ప్రజలు ఉన్నారని తెలిపారు. అందరూ చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారానే భూములు కొనుగోలు చేసిన విషయం వాస్తవమని పేర్కొన్నారు. శెట్టిపల్లి సమస్య పరిష్కారానికి అనుసరించిన విధానాలను పరిశీలిస్తూ, దామినేడు సమస్యకు కూడా చట్టబద్ధమైన, ఆచరణ సాధ్యమైన పరిష్కార మార్గాన్ని రూపొందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలందరూ ఒకే అభిప్రాయంతో సహకరిస్తే త్వరలో పరిష్కార ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ కూడా సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 262 ఎకరాల విలువైన భూములకు సంబంధించిన ఈ అంశం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమస్య పరిష్కారమైతే దామినేడు ప్రాంత అభివృద్ధికి దోహదపడటంతో పాటు భూ యజమానులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, స్పష్టమైన వివరాలతో ముందుకు వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ శారదా దేవి జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, రెవెన్యూ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, దామినేడు గ్రామ రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు
9
గురువారం 18 జూన్ 2026

# వర్ష ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట బుధవారం (రూరల్) మామిడి రైతుకు కిలోకు రూ.6 కంటే తక్కువ ధర చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. తుంకివాకం పంచాయతీ పరిధిలోని వర్ష ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి కొనుగోలు ప్రక్రియలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్. జిల్లాలో తోతాపురి మామిడి కొనుగోలు ప్రక్రియలు సజావుగా కొనసాగుతున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డితో కలిసి రేణిగుంట మండలంలోని వర్ష ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియలు, ధరల అమలు, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది అధిక దిగుబడి కారణంగా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించిందన్నారు. ఈ ఏడాది మార్కెట్ పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పటికీ, రైతులకు కిలోకు రూ.6 కంటే తక్కువ ధర రాకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 6 కంటే తక్కువ ధర చెల్లిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని,






అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల తిరుపతి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా రైతులతో సమావేశమై వారికి భరోసా కల్పించారని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద రైతులు, రవాణా వాహనాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా టోకెన్ విధానాన్ని అమలు చేయాలని అన్ని యూనిట్లకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్ష ప్రాసెసింగ్ యూనిట్ ఇప్పటికే కోడూరు ప్రాంత రైతులకు ముందస్తుగా టోకెన్లు జారీ చేయడం వల్ల వాహనాల రద్దీ గణనీయంగా తగ్గిందన్నారు. ప్రస్తుతం యూనిట్‌కు చేరుకునే వాహనాలు గరిష్టంగా 6 నుండి 12 గంటల వ్యవధిలో ఖాళీ అయి తిరిగి వెళ్తున్నాయని, కొనుగోలు ప్రక్రియలు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గత 10 రోజుల్లో వర్ష ప్రాసెసింగ్ యూనిట్ ఒక్కటే సుమారు 25 వేల టన్నులకు పైగా తోతాపురి మామిడిని కొనుగోలు చేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఇతర యూనిట్ల కొనుగోళ్లు కలిపి ఇప్పటివరకు సుమారు 80 వేల నుండి 90 వేల టన్నుల వరకు సేకరణ జరిగిందన్నారు. కోడూరు ప్రాంతంతో కలిపి ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 2.50 లక్షల టన్నుల తోతాపురి దిగుబడి నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే ప్రతి తోతాపురి మామిడి కాయను కొనుగోలు చేసేలా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారులు, వర్ష ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఐహెచ్‌లో ఐడియా ల్యాబ్, స్టూడియో రూమ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### ఆవిష్కరణలు సమాజ అవసరాలకు పరిష్కారాలు చూపాలి -: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

తిరుపతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ మరియు స్టూడియో రూమ్‌ను ఆర్‌టీఐహెచ్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి విజయవంత్ మాథుర్, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భానుప్రకాష్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఆర్‌టీఐహెచ్‌లో అభివృద్ధి చెందుతున్న వినూత్న ఆవిష్కరణలను పరిశీలించి, యువ ఆవిష్కర్తలు, స్టార్టప్ ప్రతినిధులను అభినందించారు. కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించగల కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత పరికరం, పక్షవాతం బాధితుల పునరావాసానికి ఉపయోగపడే స్మార్ట్ హ్యాండ్ గ్లోవ్, మురుగు కాలువల పర్యవేక్షణ మరియు శుభ్రత కోసం రూపొందించిన రోబోటిక్ పరికరాలు, ఇతర సాంకేతిక ఆవిష్కరణలను పరిశీలించి వాటి పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికతను ప్రజల అవసరాలకు అనుసంధానం చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యం, పారిశుధ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో వినూత్న ఆలోచనలకు అపార అవకాశాలు ఉన్నాయని, యువత తమ సృజనాత్మకతను సమాజ ప్రయోజనాలకు ఉపయోగించాలని సూచించారు. ఆవిష్కరణలు కేవలం ప్రయోగశాలలకే





పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం ఆర్‌టీఐహెచ్‌లో నిర్వహిస్తున్న డ్రోన్ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న శిక్షణార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా ముచ్చటించారు. డ్రోన్ సాంకేతికత వ్యవసాయం, విపత్తు నిర్వహణ, సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ వంటి అనేక రంగాల్లో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకొని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు. ఆర్‌టీఐహెచ్ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న అదానీ గ్రూప్, అమర రాజా గ్రూప్, నవయుగ సంస్థ, ఐఐటీ తిరుపతి మరియు ఇతర భాగస్వామ్య సంస్థలకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ–పరిశ్రమ–విద్యాసంస్థల భాగస్వామ్యంతో ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టీఐహెచ్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి విజయవంత్ మాథుర్ మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభించిన ఐడియా ల్యాబ్ విద్యార్థులు, పరిశోధకులు, ఆవిష్కర్తలు మరియు స్టార్టప్‌లకు తమ ఆలోచనలను నమూనాలుగా అభివృద్ధి చేసుకునేందుకు అత్యాధునిక సదుపాయాలను అందిస్తుందని తెలిపారు. అలాగే స్టూడియో రూమ్ ద్వారా విజయగాథలు, ఇంటర్వ్యూలు, సాంకేతిక అవగాహన కార్యక్రమాలు, శిక్షణా వీడియోలు రూపొందించి విస్తృతంగా ప్రజలకు చేరవేసే అవకాశం కల్పించామని వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఐహెచ్ ఇంక్యుబేషన్ విభాగాధిపతి డాక్టర్ డి. ప్రగతి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో వినూత్న ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తూ వాటిని విజయవంతమైన వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల అనుసంధానం, పెట్టుబడి అవకాశాలను కల్పించేందుకు ఆర్‌టీఐహెచ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట తహసిల్దార్ శ్రావణ్ కుమార్ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలు, మార్గదర్శకులు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు ఆర్‌టీఐహెచ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సమాజ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనది. ముఖ్యంగా కానిస్టేబుళ్ల నుంచి ఎస్‌ఐల వరకు ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ నిజమైన సేవాభావాన్ని చాటుతున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తూ, సమాజానికి రక్షణ కవచంలా నిలుస్తున్నారు. తీవ్రమైన ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా రోడ్లపై నిలబడి ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత కోసం సేవలందిస్తున్నారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టి సమాజానికి సేవ చేయడం పోలీసుల అంకితభావానికి నిదర్శనం. అయితే, విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో ఎస్ఎల్ఎస్‌లు, టీఏ బకాయిలు అందకపోవడం, బందోబస్తు విధులకు వెళ్లే సమయంలో సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కానిస్టేబుళ్ల నుంచి ఎస్‌ఐల వరకు బందోబస్తు విధులకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆర్టీసీ బస్సుల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో విధి నిర్వహణ నిమిత్తం ఎక్కడికైనా వెళ్లే పోలీసు సిబ్బందికి ప్రత్యేక ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే విధుల్లో ఉన్న సమయంలో సరైన ఆహారం అందకపోవడం వల్ల అనేక మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పోలీసులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటేనే సమాజం మరింత భద్రంగా ఉంటుంది. అందువల్ల ప్రభుత్వం పోలీసు సిబ్బంది సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను సకాలంలో చెల్లించడంతో పాటు వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని ప్రతి ఒక్కరూ గౌరవించి, వారి సేవలను గుర్తించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

# బీహార్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 15 ఎకరాల భూమి కేటాయింపు..!

### బీహార్ ప్రభుత్వానికి టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు కృతజ్ఞతలు..

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల :

ఉత్తర భారత దేశంలో సనాతన ధర్మ ప్రచారానికి, శ్రీవారి భక్తులకు ఆధ్యాత్మిక సేవలను మరింత చేరువ చేయడానికి మరో కీలక అడుగు పడింది. బీహార్ రాజధాని పాట్నా సమీపంలో గంగా నది తీరానికి దగ్గరగా, జాతీయ రహదారి పక్కన శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం బీహార్ ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి, శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో బీహార్ చీఫ్ సెక్రటరీ అమృత్ ప్రత్యయ్ పాల్గొన్నారు. ప్రతిపాదిత ఆలయ ప్రాంగణంలో ప్రధాన దేవాలయంతో పాటు కళ్యాణ మండపం, పుష్కరిణి, యాత్రికుల సౌకర్యాలకు అవసరమైన ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టనున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం ద్వారా సనాతన



ధర్మ ప్రచారాన్ని విస్తరించాలనే లక్ష్యంతో టీటీడీ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో అన్ని రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కార్యాచరణ కొనసాగుతోంది. ఇప్పటికే అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం 10 ఎకరాల భూమి కేటాయింపు పూర్తికాగా, ఇప్పుడు బీహార్‌లోని పాట్నా సమీపంలో ఆలయ నిర్మాణానికి భూమికేటాయించడం విశేషం. ఉత్తర భారత భక్తులకు తిరుమల శ్రీవారితో అనుబంధాన్ని మరింత పెంచడంతో పాటు, ఈ ఆలయం భవిష్యత్తులో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు టీటీడీ ప్రణాళికలు రూపొందిస్తోంది.

# ఘనంగా కూటమి రండేళ్ల పాలన విజయోత్సవ సభ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు పట్టణం ఎన్డీఏ కూటమి రెండేళ్ల నియోజకవర్గం విజయోత్సవం సభా కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ అధ్యక్షులు శ్రీమతి పనబాక లక్ష్మీ , నియోజకవర్గం పరిశీలకులు లక్ష్మీ ప్రసన్న లు ముఖ్యఅతిధులుగా... రెండేళ్లలో నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను పివిఆర్ కల్యాణ మండపం నందు కూటమి నాయకులకు కార్యకర్తలకు వివరించిన. డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా 43 కోట్ల రూపాయల పనులు చేసాం. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా 117 కోట్ల రూపాయల పనులు చేసాం. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా 35 కోట్ల 72 లక్షల తో పనులు చేసాం ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ద్వారా 27 కోట్ల 78 లక్షల తో పనులు చేసాం. గూడూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్, ఐమాక్స్ ల్యాంప్, రోడ్లు, డ్రైన్లు తదితర పనులను 8 కోట్ల 85 లక్షల రూపాయలతో పనులు చేసాం. అల్లూరు ఆదిశేషా రెడ్డి గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్, ఓపెన్ గ్యాలరీ, జిమ్ పరికరాలను 29 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసాం. క్రిస్ సిటీ ప్రాజెక్ట్ 1100 కోట్ల రూపాయలతో చేస్తున్నాం. సాగర మాల రోడ్లు 1356 కోట్లు దుగరాజ పట్నం పోర్ట్ – 3500 కోట్లు సీఎంఆర్ఎఫ్ – 5 కోట్లకు పైగా అందించాం. దాదాపుగా ఈ రెం డు సంవత్సరాలలో 6765 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేసిందని అన్నారు.





# చంద్రగిరిలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గంలోని సింగిల్ విండో చైర్మన్ శ్రీ వినోద్ కుమార్ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్–అఫీషియో బోర్డు సభ్యులు, తిరుపతి జిల్లా టీడీపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెరుమాళ్లపల్లిలో ఎస్ఐఆర్ ఓటరు ధృవీకరణ కార్యక్రమం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



పెరుమాళ్లపల్లి తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నమస్కారం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, చంద్రగిరి శాసనసభ్యుడు పులివర్తి నాని సూచనలతో పెరుమాళ్లపల్లి గ్రామ పంచాయతీలో ఈరోజు ఎస్ఐఆర్ ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు. బూత్ స్థాయి అధికారి, బూత్ స్థాయి ఏజెంట్ల ఆధ్వర్యంలో బూత్‌ల వారీగా ప్రజలకు ఫారాలు అందజేశారు. ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.

# కూటమి విజయోత్సవ సభలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాపరెడ్డి పురుషోత్తం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



గూడూరు పట్టణంలోని పీవీఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభలో వాకాడు మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌తో కలిసి ఆయన విజయోత్సవ సభలో హాజరై ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ రెండేళ్ల విజయాలను కొనియాడారు.

# టైలర్ల సమస్యలను పరిష్కరించండి : టైలర్స్ అసోసియేషన్

ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు



టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శ్రీకాళహస్తి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధుల బృందం టైలర్ల ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశ స్వామికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టైలర్ల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, అలాగే టైలర్ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఫెడరేషన్ తరపున టైలర్ల అభ్యున్నతికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఆకాశ స్వామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులు రెడ్డి, చెంగయ్య, వెంకటముని, రమణ, రమేష్, వెల్సన్ టైలర్ పాల్గొన్నారు. అనంతరం ప్రతినిధులు ఆకాశ స్వామికి శాలువా కప్పి సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. టైలర్ వృత్తిదారుల సంక్షేమం కోసం మరింత సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# డయేరియా పై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

జూన్ 15వ తేదీ నుండి జూలై 31 వరకు స్టాఫ్ డయేరియా కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం చెన్నూరు సచివాలయం 3లోని ఎస్టీ కాలనీ అంగన్వాడి కేంద్రం గూడూరు మండలం నందు ప్రజలకు డయేరియా పై అవగాహన కల్పించడం జరిగింది. పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరంలోపు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటం వలన డయారియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అందువలన డయేరియాను నివారించుటకు చేతులు శుభ్రపరచుకోవడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం పరిశుభ్రమైన నీటిని వాడటం పాఠం ఆరు నెలల్లో పిల్లలకు తల్లిపాలు క్రమము తప్పకుండా ఇవ్వడం ఆరు నెలల తర్వాత అదనప పౌష్టికాహారం ఇవ్వడం నివారించవచ్చని డయేరియా వచ్చినచో ఓ ఆర్ ఎస్ ద్రావణం మరియు జింక్ గ్రామం పిల్లలకు ఇవ్వవలసి వస్తుందని అవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం వద్ద అంగన్వాడీ సెంటర్లో ఉంటాయని వాటిని ఇవ్వడం వలన డయారియా తగ్గించవచ్చని తెలిపినారు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం జూలై 31 వరకు ఆశా వర్కర్లు ఏఎన్ఎం లో ఎం ఎల్ హెచ్ పి లో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో అవగాహన ఎంపీహెచ్ఎస్ మస్తానయ్య కల్పించారు ఈ కార్యక్రమాన్ని ఎంపీహెచ్వో వరప్రసాద్ గారు పర్యవేక్షించారు ఏఎన్ఎం దయామని ఎం ఎల్ హెచ్ పి పాల్గొన్నారు



## ఇంటింటికి సర్వేలో భాగంగా, ఓటర్లకు అవగాహన, సదస్సు - డాక్టర్ కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం వెదళ్ళ చెరువు గ్రామంలో , ఎస్ ,ఐ, ఆర్ సర్వేలో పాల్గొన్న కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా, ఓటర్ల జాబితాను రూపొందించాలి ఇంటింటి సర్వేలో ప్రజలకు అవగాహన, కల్పించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, 2026 (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం జూన్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైందని కలెక్టర్ అన్నారు శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డితో కలిసి రేణిగుంట మండలం,వెదుళ్లచెరువు గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ఓటర్లు ఫారాలను పూర్తిగా చేసి బీ,ఎల్,ఓ,లకు నేరుగా గానీ, బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ద్వారా గానీ అందజేయవచ్చని, ఇంటర్నెట్‌పై అవగాహన ఉన్నవారు స్వయంగా ఆన్‌లైన్‌లో కూడా





సమర్పించవచ్చని తెలిపారు. ఈ మూడు విధానాల్లో ఏదో ఒక రూపంలో సమర్పించిన వారి పేర్లు నమూనా ఓటర్ల జాబితాలో చేర్చబడతాయన్నారు. ప్రభుత్వం సూచించిన 12 రకాల కార్డులను సమర్పిస్తే ఓటు హక్కు కల్పిస్తామని అన్నారు. చివరిసారిగా 2002లో రాష్ట్రంలో ప్రత్యేక విస్తృత పరిశీలన నిర్వహించబడిందని, అప్పటి ఓటర్ల వివరాలను ప్రస్తుత ఓటర్ల వివరాలతో అనుసంధానం చేయడం జరుగుతోందని తెలిపారు. అప్పటి పోలింగ్ కేంద్రం లేదా ఎపిక్ ( ఈ ,పి ,ఐ, సి) నంబర్ వివరాలు అందుబాటులో ఉంటే వాటి ఆధారంగా ప్రస్తుత ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు నమోదులు కలిగిన వారు వంటి అనర్హుల పేర్లను తొలగించి ఓటర్ల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయడంతో పాటు, వివాహం లేదా ఇతర కారణాల వల్ల నివాసం మారిన వారికి ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలని, ఉద్దేశపూర్వకంగా రెండు చోట్ల ఓటు నమోదు చేసుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి సందర్భాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యంతో ఇంటింటి సర్వే జరుగుతోందని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, సందేహాలుంటే సంబంధిత బీఎల్ఓ, ఏఈఆర్ఓ (తహసీల్దార్), ఈఆర్ఓ (ఆర్డీఓ), జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ ( ఎన్ ,వి ,ఎస్, పి) మరియు ఎన్నికల హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగించుకోవచ్చన్నారు. సెప్టెంబర్ 22 నాటికి ఈ మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని, జిల్లా యంత్రాంగం సమన్వయంతో కచ్చితమైన, నమ్మకమైన మరియు సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి,రేణిగుంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది, బీ,ఎల్ ఓలు, బీ,ఎల్,ఏలు, కూటమి నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర పోషక యాజమాన్యం పై రైతులకు శిక్షణా కార్యక్రమము

### జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాల్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలము ఎల్లంపల్లి గ్రామమునందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే సమగ్ర పోషక యాజమాన్యం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునందు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, భూసార పరీక్ష ప్రాముఖ్యత భూమి ఆరోగ్యం పరిరక్షణ మరియు సేంద్రియ ఎరువుల వాడకం రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల కలిగే నష్టం, ఏపీఏ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా యూరియా, డిఏపి పంపిణీ విధానమును గురించి తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ సమన్వయకర్త ప్రసాద్,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం, అధిక యూరియా వాడకం వలన కలిగే నష్టాలు, రైతులు విత్తన గుళికలు తయారు చేసుకుని ఉపయోగించడం వలన కలిగే లాభాలు గురించి తెలియజేశారు. విత్తన గుళికలను తయారు చేసే విధానాన్ని రైతులకు తయారుచేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ విస్తరణ అధికారి రవి ప్రసాద్, రైతు సేవ కేంద్ర వ్యవసాయ సహాయకురాలు మీనాక్షి, ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం యజమాని ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యుపీహెచ్సీ సెంటర్ వైద్యులు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి మున్సిపాలిటీ నూతన కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డిని శ్రీరాంనగర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా. బాలు, గజేంద్రనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా. గిరిజా ప్రకాశం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కమిషనర్‌తో చర్చించారు. పట్టణంలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా మున్సిపల్ యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, తాగునీటి పరిశుభ్రత, డ్రైనేజీల శుభ్రత, చెత్తను సకాలంలో తొలగించడం, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.56.85 లక్షలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో భక్తులు శాశ్వత హుండీల ద్వారా సమర్పించిన కానుకలను జూన్ 17, 2026న లెక్కించారు. తిరుపతి జిల్లా దేవదాయ శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సి. వినోద్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన పరకామణిలో 33 రోజుల హుండీ ఆదాయంగా నగదు రూ.56,85,657 లభించింది. అదేవిధంగా 37 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 79 గ్రాముల 500 మిల్లీగ్రాముల వెండి భక్తుల కానుకల రూపంలో వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ పరకామణి కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, సేవా కుటుంబం సభ్యులు, ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ విషయాన్ని ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మాదకద్రవ్యాల ద్వారా భవిష్యత్తుని పాడు చేసుకోవద్దు: డీఎస్పీ నరసింహామూర్తి




ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

జిల్లా పోలీసు అధికారి ఆదేశాలు మరియు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఇంటర్నేషనల్ డే మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమాలకు వ్యతిరేకంగా ట్రాఫికింగ్ సందర్భంగా నాసా ముక్త్ భారత్ అభియాన్ మరియు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎల్. సుబ్బారాయుడు విడుదల చేసిన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్ ) మేరకు, ఈ రోజు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఇందులో ఈగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ . జి. ప్రసాద్ వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి టూ టౌన్, తొట్టంబేడు మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో మొత్తం 70 మందికి గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షలు (డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్స్ ) నిర్వహించగా, వారిలో ఇద్దరికీ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వారికి డీఏపీ (డ్రగ్ అబ్యూస్ ప్రివేన్షన్ ) సిబ్బంది ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి, వారి పూర్తి వివరాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా పోలీసు అధికారి జారీ చేసిన షెడ్యూల్ మేరకు విద్యాసంస్థలు, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోస్టర్ ప్రచారాలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు, డ్రగ్ స్క్రీనింగ్ పరీక్షలు, యువతతో అవగాహన సమావేశాలు మరియు ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహించబడనున్నాయి. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉన్నచో వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరడమైనది.

## తిరుమలలో స్థానిక దుకాణాల యజమానులతో పోలీసు, విజిలెన్స్, సెక్యూరిటీ శాఖల అవగాహన సమావేశం

- భక్తులకు నాణ్యమైన సేవలు, క్షేత్ర పవిత్రత పరిరక్షణకు ప్రత్యేక సూచనలు.
- ధరల ప్రదర్శన, అగ్నిమాపక భద్రత, సిబ్బంది ధృవీకరణపై స్పష్టమైన మార్గదర్శకాలు.
- శాంతిభద్రతలు, మత సామరస్యం పరిరక్షణకు దుకాణాల యజమానుల పూర్తి సహకారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి.



ప్రజాభూమి ప్రతినిధి: తిరుమల

తిరుమలలో భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించడం, క్షేత్ర పవిత్రతను పరిరక్షించడం, శాంతిభద్రతలను బలోపేతం చేయడం మరియు వ్యాపార కార్యకలాపాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం లక్ష్యంగా పోలీసు, విజిలెన్స్ మరియు సెక్యూరిటీ శాఖల ఆధ్వర్యంలో స్థానిక దుకాణాల యజమానులతో అవగాహన సమావేశం తిరుమల ఆస్థాన మండపంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో దుకాణాల యజమానులకు ధరల ప్రదర్శన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయడం, అనుమతి లేకుండా దుకాణాలను సబ్-లీజ్‌కు ఇవ్వకపోవడం, లైసెన్స్ లేని హాకర్లను ప్రోత్సహించకపోవడం, నిషేధిత లేదా అనుమతి లేని వస్తువుల విక్రయాన్ని నివారించడం, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం, అనుమతించిన పరిమితికి మించి నిల్వలను ఉంచకపోవడం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. అదేవిధంగా, దుకాణాల్లో పనిచేసే సిబ్బంది పూర్తి వివరాలను సంబంధిత అధికారులకు నిరంతరం అందించడం, వారి నేపథ్యం మరియు నేర చరిత్రను పరిశీలించిన అనంతరం మాత్రమే నియామకాలు చేపట్టడం, ఎన్యుమరేషన్ డేటాను సకాలంలో సమర్పించడం, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఎటువంటి వివాదాస్పద పరిస్థితులకు తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు జారీ చేయబడ్డాయి. తిరుమల క్షేత్ర పవిత్రతకు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ గౌరవానికి మరియు భక్తుల మనోభావాలకు భంగం కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడబోమని, మత సామరస్యాన్ని పరిరక్షిస్తామని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసు, విజిలెన్స్ మరియు సెక్యూరిటీ అధికారులకు సమాచారం అందిస్తామని దుకాణాల యజమానులు హామీ ఇచ్చారు. అలాగే, పోలీసు, విజిలెన్స్ మరియు సెక్యూరిటీ శాఖలు నిర్వహించే తనిఖీలు, భద్రతా చర్యలు మరియు ఇతర అధికారిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని, సంబంధిత శాఖలు జారీ చేసే నిబంధనలు, ఆదేశాలు మరియు మార్గదర్శకాలను విధిగా అనుసరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఐపీఎస్. ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ ఐ. రామకృష్ణ మార్గదర్శకత్వంలో, తిరుమల డీఎస్పీ విజయశేఖర్ మరియు టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగానికి చెందిన వీజీవో సురేంద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సుమారు 350 మంది దుకాణాల యజమా నులతో పాటు తిరుమల వన్ టౌన్, టూ టౌన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సెక్టార్-3 మరియు సెక్టార్-4 ఏవీఎస్‌వోలు, పోలీసు మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు. తిరుమలలో శాంతిభద్ర తలు, భద్రతా ప్రమాణాలు, క్షేత్ర పవిత్రత మరియు భక్తుల సంక్షేమ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## వేడం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

### కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా విత్తన గుళికల తయారీ -- రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రకృతి వ్యవసాయం రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను అందించే లాభదాయకమైన వ్యవసాయ విధానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం వేడం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఎ. పుష్పకు చెందిన మూడు ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన విత్తన గుళికల తయారీ విధానం, దాని ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బూడిద, విత్తనాలను కలిపి స్వయంగా విత్తన గుళికలను తయారు చేసి రైతు పొలంలో బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతిలో చల్లారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు పుష్పతో మాట్లాడిన కలెక్టర్ పశుగ్రాసం లభ్యత, నేల సారం పెంపు, ఉత్పత్తి వ్యయాల తగ్గింపు, రైతులకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఎరువుల నిల్వల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. అవసరమైన యూరియాను ముందస్తుగా యాప్ ద్వారా బుక్ చేసుకోవడం ద్వారా సమీప ఎరువుల దుకాణాల్లో సులభంగా పొందవచ్చని తెలిపారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి మడక సహాయంతో వరుసల వారీగా విత్తనాలు నాటిన కలెక్టర్, అనంతరం రైతులతో కలిసి హ్యాండ్ ట్రాన్స్‌ప్లాంటర్ సహాయంతో వరి నాట్లు వేశారు. రైతుల శ్రమను తగ్గించడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో నాట్లు వేయడానికి ఈ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా ఖర్చులు తగ్గి ఉత్పాదకత పెరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు రైతులకు ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్ వినియోగం, ఎరువుల బుకింగ్ ప్రక్రియ, యూరియా లభ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలలో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన సమావేశం

- ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి.
- భక్తుల భద్రత దృష్ట్యా ఇన్నర్ రింగ్ రోడ్డులో ట్రాక్టర్ల రాకపోకలకు పరిమితులు
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి :తిరుమల

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు తిరుమల ట్రాఫిక్ పోలీసులు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు మాట్లాడుతూ, తిరుమలలో నడిచే ప్రతి ట్రాక్టర్‌కు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అలాగే వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తిరుమలలో రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా ట్రాక్టర్లు వీలైనంత వరకు ఇన్నర్ రింగ్ రోడ్డులోకి ప్రవేశించకుండా, ఔటర్ రింగ్ రోడ్డును మాత్రమే వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా భక్తులు అధికంగా సంచరించే ప్రాంతాల్లో ట్రాక్టర్ల రాకపోకలను తగ్గించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రాక్టర్లలో అధిక లోడుతో ప్రయాణించరాదని, వాహనాల నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని, బ్రేకులు, లైట్లు, ఇండికేటర్లు వంటి భద్రతా పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. వాహనాలను నిర్లక్ష్యంగా లేదా అతివేగంగా నడపకుండా రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## టీబీ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### వాకాడు మండలంలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ జేమ్స్ రోహిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ పి. శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని 15 మంది టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మార్చి 24 నుంచి నిర్వహిస్తున్న “100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్ “ద్వారా టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతమైన చికిత్స అందించడమే లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వల్నరబుల్ గ్రామాల్లో 60 ఏళ్లకు పైబడిన వారు, ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉన్నవారు, మధుమేహం మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ప్రత్యేకంగా గుర్తించి ఎక్స్‌రే పరీక్షల ద్వారా స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.టీబీ లక్షణాలు కనిపించకముందే వ్యాధిని గుర్తించడం ద్వారా దాని వ్యాప్తిని అరికట్టడంతో పాటు మరణాల రేటును తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు. పూర్తి స్థాయి చికిత్స, నిరంతర ఫాలోఅప్ ద్వారా టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అలాగే “టీబీ ముక్త భారత్ అభియాన్ 2.4”లో భాగంగా అవగాహన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. టీబీ రోగులకు ప్రభుత్వం ప్రతి నెల రూ.1,000 ఆర్థిక సహాయం అందిస్తోందని, నిక్షయ మిత్రల సహకారంతో ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న పోషకాహారాన్ని కూడా అందజేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ అధికారులు సుకన్య, గోవిందు, ఏడుకొండలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## విద్యార్థినులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి,నాయుడుపేట, నాయుడుపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు, నిరంతర తాగునీటి సరఫరా, ప్రతి కొళాయికి ట్యాపుల ఏర్పాటు, ట్యూబ్‌లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడీ బల్బుల అమరిక, వంటగదిలో ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఏర్పాటు, స్టోర్‌రూమ్‌కు మెష్ ఏర్పాటు, కిటికీలకు దోమల నివారణ మెష్‌లు, తలుపుల మరమ్మత్తులు, గదుల్లో లీకేజీల నివారణ, ఫ్లోరింగ్ పనులు, ఆర్‌ఓ త్రాగునీటి ప్లాంట్ వంటి అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అందరూ క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కనీస మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తు పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించిన నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా వినియోగించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ, మరమ్మత్తు పనుల్లో నాసిరకం మెటీరియల్‌ను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి హరీష్, నాయుడుపేట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పజిలుల్లా, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ సాంఘిక సంక్షేమ అధికారిణి లక్ష్మీరాజ్యం, వార్డెన్లు సరిత, ఉమ, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ ద్వేషులతో నిండిన వైసిపి -తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్ తన పూర్వీకుల నుండి వారసత్వంగా పొందిన ఫ్యాక్షన్ గుణగణాలను నరనరాన జీర్ణించుకున్న జగన్ రెడ్డి మరియు అతని వైసిపి మొత్తం స్త్రీ ద్వేషులతో నిండిపోయిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు, దళిత మహిళా నేత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పై వైసిపికి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ, గుడివాడ అమర్‌నాథ్ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ, ఇటువంటి స్త్రీ ద్వేష భావజాలం పట్ల సమాజం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తన సొంత తల్లిని, చెల్లెళ్ళను వైసిపి ఉన్మాదులతో అవమానపరచి ఆనందించిన జగన్ రెడ్డికి మహిళా సమాజం పట్ల ఏపాటి గౌరవ అభిప్రాయం ఉంటుందో అర్థం చేసుకోవచ్చని గుర్తు చేశారు. తన ఐదేళ్ళ పరిపాలనలో లేని సంక్షేమం, శాంతిభద్రతలు, అభివృద్ధి... ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తుంటే, చూసి ఓర్చుకోలేక జగన్ రెడ్డి తన వైసిపి సైకో బృందాల చేత ఇలా మహిళల పైన వ్యక్తిగత దూషణలు చేయించడం,పెట్టుబడిదారీ వ్యవస్థలను బెదిరించడం, కులతత్వ దాడులకు ఉసిగొల్పి తన అసమర్థతను ఎవ్వరూ ప్రశ్నించకూడదని ప్రయత్నిస్తాడని ఆరోపించారు. జగన్ రెడ్డి పాలనాకాలంలో జరిగిన పలు కుంభకోణాలలో జరిగిన దోపిడీలో అంతిమ లబ్ధిదారులు తేలే సమయం దగ్గర పడుతుండటంతో, అందులో తను అరెస్టు కావచ్చునే అనే అనుమానంతో, జగన్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తెరతీశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, యం.సుబ్బయ్య, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు తొగురు హరి, గంగనపల్లి రమేష్,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు అమ్మవారి ఆలయంలో వైభవంగా ఆర్జిత సేవలు

## భక్తులకు ఐశ్వర్యం, ఆధ్యాత్మిక ప్రశాంతత ప్రసాదిస్తున్న శ్రీ పద్మావతి అమ్మవారు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నిత్యం నిర్వహిస్తున్న ఆర్జిత సేవలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. కలియుగంలో భక్తుల కోరికలను తీర్చే సిరుల తల్లిగా ప్రసిద్ధి చెందిన అమ్మవారి అనుగ్రహంతో భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక ప్రశాంతత కలగాలని సంకల్పిస్తూ ఈ సేవలను నిర్వహిస్తున్నారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర విధానాల ప్రకారం జరిగే ఈ సేవల్లో దేశ విదేశాల నుంచి వేలాదిమంది భక్తులు పాల్గొంటున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నిత్య, వారాంత, నెలవారీ, వార్షిక, శాశ్వత ఆర్జిత సేవలు నిర్వహిస్తూ భక్తులకు ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. ప్రతిరోజూ సుప్రభాత సేవ, సహస్రనామార్చన, కళ్యాణోత్సవం, కుంకుమార్చన, సహస్ర దీపాలంకార సేవ, ఏకాంత సేవలను నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం అష్టదళ పాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, లక్ష్మీపూజ, శనివారం పుష్పాంజలి సేవలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల మొదటి బుధవారం అష్టోత్తర శతకలశాభిషేకం, మే నెలలో వసంతోత్సవాలు, సెప్టెంబర్‌లో పవిత్రోత్సవాలు, నవంబర్‌లో బ్రహ్మోత్సవాలు, వరలక్ష్మీ వ్రతం వంటి ప్రత్యేక ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆర్జిత సేవల టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ముందుగానే ఆలయానికి చేరుకుని టీటీడీ నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. భక్తులు అమ్మవారి ఆర్జిత సేవల్లో పాల్గొని దైవానుగ్రహాన్ని పొందాలని టీటీడీ కోరింది.

# అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి

## - : తిరుచానూరు పోలీసులకు జనసేన వినతి

## స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు, అధిక వేగంతో ట్రాక్టర్ల సంచారంపై ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా, అధిక వేగంతో ఇసుక ట్రాక్టర్లు సంచరించడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొంటూ జనసేన పార్టీ నాయకులు తిరుచానూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. జనసేన పార్టీ తిరుపతి రూరల్ అధ్యక్షుడు వెంకట్ రాయల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని, ఇసుకతో నిండిన ట్రాక్టర్లు, టిప్పర్లు రహదారులపై నిర్లక్ష్యంగా, అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా ముళ్లపూడి రోడ్డులో ఇటీవల జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట్ రాయల్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాల కంటే అక్రమ ఇసుక రవాణాకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదన్నారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంలో స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయడం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవడం, అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయుడం, ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టడం, ప్రజల భద్రత కోసం రహదారులపై నిరంతర తనిఖీలు నిర్వహించడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి, సాయి ప్రసాద్, సమరసింహా రెడ్డి, యుగంధర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేటలో నూతన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం

## ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు

## - : జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు





ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పుల్లంపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ, మౌలిక సదుపాయాలు, పరిపాలనా విధానాలు, ప్రజలకు అందించనున్న సేవలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా పునర్విభజన అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని రెండు సర్కిల్ కార్యాలయాలు కూడా రైల్వే కోడూరులోనే కొనసాగు తున్నందున పుల్లంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లి మండలాల ప్రజలు వివిధ అవసరాల కోసం దూరప్రాంతాల కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం పుల్లంపేటలో రూ రల్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా పుల్లంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్ పోలీస్ స్టేషన్ల పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదుల స్వీకరణ, విచారణ, సమస్యల పరిష్కారం, అత్యవసర పరిస్థి తుల్లో స్పందన మరింత వేగవంతం అవుతుందని చెప్పారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తూ పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించడం తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. పుల్లంపేటలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు వల్ల ప్రజలకు సత్వర స్పందన, సమర్థవంతమైన పోలీసింగ్, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరమైన చర్యలు వేగంగా చేపడతామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, ఏ. శ్రీనివాసరావు, రేణిగుంట సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావు, వివిధ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో సంతృప్తికరంగా ఆహార పదార్థాలు అందించండి-కమిషనర్ (ఎఫ్.ఏ.సి)శారదా దేవి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి నగరంలోని అన్నా క్యాంటీన్లలో ప్రజలకు సంతృప్తికరంగా ఆహార పదార్థాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరంలోని న్యూ బాలాజీ కాలనీ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తింటున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నా కాంటీన్లకు వచ్చే ప్రజలకు సరిపడినంత ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. అన్నా కాంటీన్లలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. పక్కనే ఉన్న చెత్త నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఇంటింటి నుండి ఎంత చెత్త తీసుకువస్తున్నారు, తూకివాకం చెత్త నిర్వహణ కేంద్రానికి ఎంత తరలిస్తున్నారనేది పక్కాగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రమణ, ఏసిపి పార్వతిప్రియ, సర్వేయర్ గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నిర్మాణ వేగం పెంచాలి

## -నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జేఈవో డా. ఏ. శరత్ ఆదేశాలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి జేఈవో డా. ఏ. శరత్ అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో శ్రీ ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రి భవనం పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# వేదాంతపురంలో ఇవిరా గ్లోబల్ ప్రీ-స్కూల్ ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలంలోని వేదాంతపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవిరా గ్లోబల్ ప్రీ-స్కూల్‌ను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, చిన్నారులకు ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయాలని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# బుచ్చినాయుడుకండ్రిగలో విద్యాసంస్థల భవనాలపై ఆకస్మిక ఇంటి పన్ను తనిఖీలు

## పన్ను వసూళ్ల వేగవంతం కోసం క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడుకండ్రిగ బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని వికాస్ జూనియర్ కాలేజ్, ఎస్‌వీఆర్ స్కూల్ మరియు కాలేజీ భవనాల్లో స్థానిక డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి కలిసి ఆకస్మిక ఇంటి పన్ను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచడం, పన్నుల వసూళ్లను వేగవంతం చేయడం లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. తనిఖీలలో భాగంగా విద్యాసంస్థల భవనాల విస్తీర్ణం, గదుల సంఖ్య, ఖాళీ స్థలాలను అధికారులు స్వయంగా కొలిచి రికార్డులతో సరిపోల్చారు. అలాగే డిమాండ్ రిజిస్టర్లు, పాత పన్ను రసీదులు, పన్ను మదింపు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నియమాలను ఉల్లంఘించే భవనాలపై పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం రూరల్ మండలంలో తడి-పొడి చెత్త సేకరణ ట్రక్కుల ప్రారంభం

## -పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

## - : చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి కుప్పం కుప్పం రూరల్ మండలంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. తడి, పొడి చెత్త సేకరణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ట్రక్కులు గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. బుధవారం కుప్పం రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో తడి-పొడి చెత్త సేకరణ కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన ట్రక్కులను దగ్గుమళ్ల ప్రసాదరావు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పీకేఎం హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం పలు రంగాల్లో ముందంజలో ఉందని, ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో కుప్పం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు కుప్పం రూరల్ మండలానికి చేరుకున్న ఎంపీకి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజులమండ్యంలో శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు

## ఈనెల 23 నుంచి 25 వరకు వైభవంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట రేణిగుంట మండల పరిధిలోని గాజులమం డ్యం గ్రామంలో వెలసిన సీతా, లక్ష్మణ, హనుమత్ పరివార సమేత శ్రీ పట్టాభిరామ స్వామి దేవాలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ ధర్మకర్తలు రెడ్డివారి గోపాలకృష్ణారెడ్డి, దినకర్ రెడ్డి, వేద కిషన్ రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేక కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, జలాధివాసం, ధాన్యాధివాసం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 25వ తేదీన జరిగే ప్రధాన మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు.

# గంగమ్మ...చల్లగా చూడమ్మా

## గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం. గంగమ్మ నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడమ్మా అంటూ సి రామాపురంలో గంగ జాతర సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించినందుకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను మండల వాయిద్యాలు, డప్పులు, బాణాసంచాలు పేలుస్తూ ఊరేగింపుకో అమ్మవారి గుడి వద్దకు తీసుకెళ్లి సారె సమర్పించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యే పులివర్తి నానికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, ఉమాపతి నాయుడు మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు, కే నరసింహారెడ్డి, కే ధనంజయ రెడ్డి, ముని రాంరెడ్డి, ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, కే గిరిధర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, సి రవికుమార్, హరి ప్రసాద్, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

గురువారం, జూన్ 18, 2026



# సమష్టి కృషితో ఆదర్శ బ్లాకుగా ఆకాంక్షిత బ్లాకు

**- ఇప్పటికే 27 ప్రగతి సూచికల్లో 100 శాతం ప్రగతి**
**- మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధికి చర్యలు**
**- జల్‌జీవన్ మిషన్ పనులపై ప్రత్యేక దృష్టి**
**- పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్‌టీఆర్ జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చదిద్దేందుకు సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. పెనుగంచిప్రోలులో సంతృప్తి స్థాయికి తీసుకెళ్లాల్సిన 38 సూచికల్లో ఇప్పటికే 27 సూచికల్లో 100 శాతం పురోగతి సాధించినట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు తెలిపారు. వీలైనంత త్వరగా మిగిలిన 11 సూచికల్లోనూ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు బుధవారం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించారు. పెనుగంచిప్రోలులో జెడ్‌పీ బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాల స్థితిగతులను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి.. సుస్థిర అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. జల జీవన్ మిషన్ పనులను కూడా పరిశీలించి పనుల పూర్తికి దిశానిర్దేశం చేశారు.
గుమ్మడిదుర్రు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. లింగగూడెం గ్రామంలోని పీఎంఏజీవై (గ్రామీణం) ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. తోటచెర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్నిపరిశీలించారు. శనగపాడులోని జీకేపీకే ఇన్నొవేటివ్ హబ్‌ను సందర్శించి.. ఆధునిక సాంకేతికత ద్వారా రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్‌బాబు ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో ప్రగతి సాధించేలా గౌరవ ప్రధాని దార్శనికతకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా 500కు పైగా బ్లాక్‌లను కేంద్రం ఆకాంక్షిత బ్లాకులుగా ప్రకటించిందని.. ఇందులో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో 15 బ్లాకులు ఉన్నాయన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత, భూగర్భ జలాల పెంపు, జలజీవన్ మిషన్ అమలు, వైద్యారోగ్యం-పోషణకు సంబంధించి కొన్ని సూచికల్లో కూడా పూర్తిస్థాయి ప్రగతి సాధనకు కృషిచేయడం జరుగుతుందన్నారు.
ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్తున్నామని, ఈ దిశగా అడుగులు వేస్తూ ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సారథ్యంలో బ్లాకు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అన్ని సూచికల్లో ప్రగతి దిశగా తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. తన మొదటి పర్యటన నాటికి రెండో పర్యటన నాటికి పోల్చితే చాలా అంశాల్లో ప్రగతి కనిపించిందని.. మిగిలిన అంశాల్లోనూ అభివృద్ధి చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులతోనూ సమన్వయం సమావేశం నిర్వహించామని అశోక్‌బాబు వెల్లడించారు.
కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, ఏబీపీ కోఆర్డినేటర్ జి.మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, జి.కొండూరు ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామీణ



నీటి సరఫరా ఎస్‌ఈ బాలశంకరరావు, డీవైఎస్‌వో ప్రసాద్, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్లు మోహన్ సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం

**-నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశంలో బాలకృష్ణ పీఏలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు జూన్ 19న నిర్వహించనున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విజయోత్సవ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యేలా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై చర్యలు ఎప్పుడు?

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
ఏబీసీడీలు నేర్పించడానికి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం సమంజసమేనా? విద్యను అంగడి సరుకుగా మార్చిన ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు



చర్యలు తీసుకోవడం లేదు? నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్న విద్యాసంస్థలను నియంత్రించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది? ప్రభుత్వ పాఠశా లల బలోపేతం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందించడంపై అధికా రులు ప్రత్యే క దృష్టి ఎందుకు సారించడం లేదు?ఈ ప్రశ్న లను లేవనెత్తుతూ చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి తిరు పతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను నిలదీశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు విద్యతో పాటు రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

ప్రజాభూమి ప్రతినిధి ఓజిలి




విద్యార్థులు నాణ్యమైన విద్యాతో పాటు దేశ రాష్ట్ర రాజకీయ ప్రభుత్వ పాలనా అభివృద్ధి కార్య క్ర మాల పై అవగాహనా నైపుణ్య తను పెంపొందించుకునేందుకు ప్రభుత్వంమాక్ పార్ల మెంట్ కార్యక్రమంలను నిర్వ హిస్తుందని విద్యాతో పాటు రాజకీ యంగా ఉన్నత శిఖ రాలకు ఎదగాలని సూళ్లూరు పేట నియోజకవర్గం శాసన సభ్యురాలు నెలవల విజయ్ శ్రీ పేర్కొన్నారు.ఓజిలి ఏకలవ్య మోడల్ స్కూల్ లో జాతీయ యూత్ మాక్ పార్లమెంట్ సమావేశం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమం ను ప్రారంభించారు.కళాశాల అధ్యాపకులు సాగరంగా ఆహ్వానించి శాలువాలుకప్పి ఆహ్వానించారు.తెలంగాణ, ఒరిసా, దాద్రాహవాలి ప్రాంతాలనుంచి ట్రైబల్ పాఠశాలలో ని 150 మంది విద్యార్థులు, విచ్చేసి దేశ ప్రధాని పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రులుగా పాత్రలను పోషించి వివిధ సమస్యలపై గళ మెత్తారు. దేశ పార్లమెంట్ సమావేశంలో లాగా ప్రదర్శించారు.వీరి ప్రదర్శన సభికులను ఆనందింప చేసింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లలితమ్మ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కూటమి నాయకులు.మినిస్ట్రీ ఆఫ్ డైరెక్టర్ బీపీ ఆచార్య,డిప్యూటీ కమిషనర్ కుముద్ కుశ్వహా,జి కృష్ణారావు దర్మేంద్ర కుమార్ సింగ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా




ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ సిబ్బంది కు టుంబ సభ్యులకు ఆయన పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు నానా అవస్థలు పడ్డారని, నాటి అరాచకాలపై తొలిసారి గళం విప్పింది కూడా ఉద్యోగులేనని గుర్తు చేశారు. గత పాలకులు ఎక్సైజ్ శాఖను రెండు ముక్కలు చేసి వ్యవస్థను దెబ్బతీస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవస్థ మొత్తాన్ని ఏకం చేసిందని పేర్కొన్నారు.బాధితులకు అందిన ఆర్థిక సహాయం వివరాలు:ఏ.వి.వి. సత్యన్నారాయణ (పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్): విధి నిర్వహణకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఈయన కుటుంబానికి ఎస్బీఐ (SBI) నుండి మంజూరైన రూ. 1 కోటి నష్టపరిహారం చెక్కును అందజేశారు.సి.హెచ్. పిచ్చేశ్వరరావు (విజయవాడ): ఈయన కుటుంబానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ. 1 కోటి ఆర్థిక సహా యాన్ని అందించారు.ఎల్. సింహాచలం నాయుడు (విశాఖ సీతమ్మధార హెడ్ కానిస్టేబుల్): ఈయన కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ. 10 లక్షలు, SBI ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు, ఎక్సైజ్ కానిస్టే బుల్స్ & హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ నుండి రూ. 22.72 లక్షలు అందించారు. ప్రభు త్వం నుండి మరో రూ. 1 కోటి త్వరలోనే అందబోతోంది.ఎ. రెడ్డయ్య (అన్నమయ్య జిల్లా రామస ముద్రం చెక్‌పోస్ట్ కానిస్టేబుల్): విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన ఈయన కుటుం బానికి ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ తరఫున రూ. 10 లక్షల బీమా, శాఖ నుండి రూ. 5 లక్షలు, సిబ్బంది విరాళాల ద్వారా రూ. 5 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ కాపు సేన సభ్యుడి అదృశ్యం కేసు సిఐ నాగరాజును పదవి నుంచి తొలగించాలి

**బాధిత కుటుంబానికి ₹5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలి**

**హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: రాష్ట్ర కాపు సేన లీగల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ డిమాండ్**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడకు చెందిన కాపుసేన సభ్యుడు సాయి కృష్ణ (నాగరాజు) అదృశ్యం/మరణానికి కారణమైన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) నాగ రాజును పదవి నుంచి శాశ్వతంగా తొలగించాలని రాష్ట్ర కాపు సేన లీగల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నడిబొడ్డున జరిగిన ఈ అదృశ్యం ఉదంతం ప్రభుత్వంపై మచ్చ తెచ్చిందని, ఈ విషయంలో కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మె ల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు మరియు డిమాండ్లు:సిఐపై హత్య నేరం నమోదు చేయాలి: ప్రాథమిక ఆధారాలు ఉన్నప్పటికీ సీఐ నాగరాజును కేవలం వీఆర్ (వేకెన్సీ రిజర్వ్)కు పంపడం సరైన చర్య కాదని, తక్షణమే ఆయనపై హత్య నేరం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లాకప్ డెత్ అనుమానాలు: మాజీ మంత్రి అంబటి రాంబాబు విలేకరులకు చూపించిన ఫోటోలను బట్టి చూస్తే, ఇది స్పష్టంగా లాకప్ డెత్ లాగే కనిపిస్తోందని బాలాజీ ఆరోపించారు.కోర్టు ఆదేశాల ఉల్లంఘన: హైకోర్టు సూచనల ప్రకారం నాగరాజును కోర్టు ముందు ప్రవేశపెట్టాల్సి ఉండగా, అందు కు భిన్నంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబ సభ్యులపై ఒత్తిడి తీసుకు వచ్చి కేసును ఉపసంహరించుకునేలా చేయడం సమంజసం కాదన్నారు.న్యాయ విచారణ జరగాలి: నాగరాజు ఆచూకీ మరియు ఈ కేసు తీవ్రతపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తిస్థాయి ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు.పోలీసు వ్యవస్థ ప్రక్షాళన: "రౌడీషీటర్లను కాల్చివేయమని ఏ చట్టం, ఏ పోలీసు మాన్యువల్ చెప్పలేదు. గత ప్రభుత్వం కొంతమంది పోలీసు అధికారుల చట్టవ్యతిరేక చర్యల వల్లే పూర్తిగా నష్టపోయింది. ఇప్పటికైనా పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయాలి" అని బాలాజీ పేర్కొన్నారు.హెచ్చరిక: రాష్ట్రవ్యాప్తంగా కాపు సామాజికవర్గానికి నష్టం చేకూర్చేలా చర్యలు సాగితే చూస్తూ ఊరుకోమని, బాధిత కుటుం బానికి ప్రభుత్వం తక్షణమే ₹5 కోట్ల భారీ నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాపు సేన హెచ్చరించింది. కొడుకు కోసం తల్లి చేస్తున్న ఆర్తనాదాలు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను కన్నీరు పెట్టిస్తున్నాయని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు.

## గుడివాడలో రూ 22.50 కోట్లతో తాగునీటి వ్యవస్థల అభివృద్ధి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**ధనియాల పేటలో రూ.2.38 కోట్లతో 1000 KL రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

గుడివాడ/ ప్రజాభూమి ప్రతినిధి



గుడివాడ వ్యాప్తంగా రూ.22.50 కోట్లతో తాగునీటి వ్యవస్థల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన ఉద్ఘాటించారు. గుడివాడ పట్టణం 30వ వార్డు ధనియాల పేటలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. అమృత్ 2.0 నిధులు రూ.2.38 కోట్లతో నిర్మించనున్న 1000 KL ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం సాయంత్రం కూటమి నాయకులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. కాలనీ ఏర్పడి రెండు దశాబ్దాలు గడిచినా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిశీలించని పరిస్థితి ఉండేదని స్థానికులు గుర్తు చేశారు. తొలిసారిగా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాము నివాసితులు ధన్యవాదాలు తెలిపారు. మిగిలిన చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ధనియాల పేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. కాలనీలో డ్రైనేజీల అభివృద్ధికి ఇప్పటికే 5 కోట్లతో ప్రపోజల్స్ ప్రభుత్వానికి పంపినట్లు స్థానికులకు తెలిపారు. ఆధునిక పద్ధతుల్లో తాగునీటి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా అంతర్గత సందుల్లో సైతం ఇంటింటి సర్వీస్ కనెక్షన్లు అందిస్తామని చెప్పారు. నూతన వ్యవస్థపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని స్థానికులకు సూచించారు.అనంతరం మీడియాతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు...గుడివాడ పురపాలక సంఘ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రతి ఇంటికి నాణ్యమైన నీరు అందించేందుకు పట్టణ వ్యాప్తంగా 22 కోట్లతో తాగునీటి వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.
ఏళ్ల తరబడి పేరుకుపోవడంతో ప్రతి వ్యవస్థలో సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో వేలాదిమంది నివసించే ధనియాల పేటలో టెండర్లు పూర్తయ్యాయి, జీవోలు వచ్చాయని చెప్పుకున్నారే తప్ప ఒక్క గుప్పెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. ఇప్పటివరకు 3 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.నేడు శంకుస్థాపన చేసిన రిజర్వాయర్ ద్వారా 22, 26, 30 వార్డుల పరిధిలో పూర్తిస్థాయిలో నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని, ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ప్రజలను సంతోషంగా ఉంచేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, పబ్లిక్ హెల్త్ డి.ఈ.పాండురంగ, డిఇ శివాజీ, ఏ ఈ దిలీప్, ఏయి శ్రవణ్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ ,లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు,పార్టీ నాయకులు రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ,దేవాది నాగేశ్వరరావు, కోడూరి ప్రభు, సింగవరపు ప్రభాకర్, దత్తి రామారావు, నిరంజన్,జనసేన సుహాసిని,మెగా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పెద్ద ఎత్తున స్థానిక నివాసితులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

**ఒకే సబ్జెక్టుపై కొన్ని రోజుల పాటు దృష్టి సారిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

ప్రజాభూమి ప్రతినిధి ,అవనిగడ్డ
విద్యార్థులలో ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు నాణ్యమైన బోధన అందించాలని, ఒకే సబ్జెక్టును కొన్ని రోజుల పాటు నిరంతరంగా బోధించడం ద్వారా వారు విషయాన్ని మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి విద్యా వాలంటీర్లకు సూచించారు.బుధవారం అవనిగడ్డ మండల పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, గ్రామంలోని విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధిస్తున్న విద్యా వాలంటీర్లు టి. హేమ, షేక్ రేష్మ తో ముఖాముఖి మాట్లాడి వారి సేవలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3వ, 5వ తరగతి విద్యార్థులు అయాజ్, చమన్‌లతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యా వాలంటీర్లు తమకు ఏమేమి బోధిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు లెక్కల్లో కూడికలు, తీసివేతలకు సంబంధించిన ప్రశ్నలు ఇచ్చి వాటిని పరిష్కరించమని అడిగారు. చిన్నారులు వాటిని సరిగా చేసి చూపించడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యా వాలంటీర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉచితంగా అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాల పెంపుపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.కలెక్టర్ తో పాటు అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కొబ్బరి రైతులకు వరం పూర్తి రాయితీతో కిట్లు, ఎరువుల పంపిణీ




**చిన్నగొల్లపాలెంలో 400 ఎకరాల్లో ఉద్యాన శాఖ సదస్సు**
**'పిసిసిఎస్' కింద హెక్టారుకు రూ.42 వేల సాయం**
**పీఎండీఎస్ విధానంతో వాతావరణ మార్పుల అధిగమనం**
**చెట్లెక్కే కార్మికులకు రూ.7 లక్షల ప్రమాద బీమా**

కృతివెన్ను/ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా ఉద్యానశాఖ, కొబ్బరి అభివృద్ధి మండలి (సిడిబి) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కృతివెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామంలో కొబ్బరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొబ్బరి సాగులో ఉత్పాదకత పెంపు, వాతావరణ మార్పుల ప్రభావాల నిర్వహణ, రైతులు-కార్మికుల సంక్షేమ పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు.
హెక్టారుకు రూ.42,000 రాయి తీఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖాధికారి జె. జ్యోతి మాట్లాడుతూ.. కొబ్బరి అభివృద్ధి మండలి అమలు చేస్తున్న ఉత్పాదకత పెంపుదల పథకం (PICCS) కింద అర్హులైన రైతులకు ఉచితంగా ఎరువులు, పోషకాల కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. తోటల ఉత్పాదకత పెంపు కోసం హెక్టారుకు ఏడాదికి రూ.21,000 చొప్పున, రెండేళ్ల కాలానికి మొత్తం రూ.42,000 విలువైన ఎరువులు, ఇన్‌పుట్లు పూర్తి రాయితీపై ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. ఐదేళ్లు పైబడిన లేదా ఐదేళ్ల లోపు కాపుకు వచ్చే కనీసం 10 కొబ్బరి చెట్లు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని, గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు ఈ లబ్ధి వర్తిస్తుందని వివరించారు. దీనివల్ల స్థిరమైన దిగుబడులు వచ్చి రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.సూపర్ ఎల్-నినోను తట్టుకునేలా పీఎండీఎస్ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి మాట్లాడుతూ.. కొబ్బరి తోటల్లో ముందస్తు రుతుపవన పొడి విత్తన పద్ధతి (PMDS) విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.
కొబ్బరి తోటల మధ్య అంతర పంటలుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా నేలపై ఎల్లప్పుడూ పచ్చ దనం ఉంటుందని, నేలలో తేమ, సేంద్రియ పదార్థాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది సూపర్ ఎల్-నినో ప్రభావం వల్ల ఏర్పడే అధిక ఉష్ణోగ్రతలు, తేమ కొరత పరిస్థితులను అధిగమించడంలో ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రూ.43 ప్రీమియంతో రూ.7 లక్షల బీమాకొబ్బరి చెట్లెక్కే కార్మికుల సామాజిక భద్రత కోసం అమలు చేస్తున్న 'కేరా సురక్ష' పథకం వివరాలను ఉద్యాన అధికారి జె. కీర్తి వివరించారు. ఈ పథకం కింద కార్మికులకు రూ.7 లక్షల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. వార్షిక ప్రీమియం రూ.956 కాగా, అందులో సిడిబి రూ.813 (85 శాతం) భరిస్తుందని, మిగిలిన మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం లేబర్ వెల్ఫేర్ ద్వారా రూ.100 చెల్లిస్తుండగా, లబ్ధిదారుడు కేవలం రూ.43 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు ఎరువుల బుకింగ్ కోసం ఉద్దేశించిన ఎఫ్ఎఫ్ఎస్ (FFS) యాప్ వినియోగ విధానాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. రమాదేవి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం నాగమల్లేశ్వరి, మండల వ్యవసాయ అధికారి పి.ఎమ్. కిరణ్, ఎంపీటీసీ సాధనాల బాబ్జీ, దిశ డైరెక్టర్ టి. బలరామ్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677

# విద్యార్థులకు అండగా వంటిపల్లి పాపారావు

కేతరాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కేతరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థులకు ఆయన ఆర్థిక సహకారంతో సమకూర్చిన నోట్స్ బుక్స్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వంటిపల్లి పాపారావు, విద్యార్థులు విద్యనే ప్రధాన ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి నోట్స్ బుక్స్ అందించిన వంటిపల్లి పాపారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లమెల్లి జగన్మోహన్, కాసా విజయసాగర్, గంధం రామాంజనేయులు, వాస సోమన్న, జంజం సత్యనారాయణ, ఏలూరు సూర్యనారాయణ, గంధం సత్తిబాబు, గంధం చిరంజీవి, గంధం సాల్మన్ రాజు, కాసా సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీ నుండి ఎవ్వరు టిడిపి పార్టీలో చేరలేదు: వైసిపి

## కూటమి ప్రభుత్వంలోని నాయకులను టిడిపిలో చేర్చుకొనుట జరిగింది.



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కొన్ని గ్రామాలలో కొన్ని కుటుంబాలను టిడిపిలో చేర్చుకొని మా పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని చెప్పిన టిడిపి నాయకులకు నిన్న జరిగినటువంటి మండలంలో కరకగూడెం పంచాయతీలో పొట్లవాయిగూడెం టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పొట్లవాయి గూడెం గ్రామం నుండి వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి 15 కుటుంబాలు చేరాయి అన్నమాట అవాస్తవం వెళ్ళింది బిజెపి పార్టీ నుంచి మండలం బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు గా పని చేసిన మడకం లక్ష్మీనారాయణ తనతోపాటు తన కుటుంబాలను టిడిపిలో జాయిన్ అయ్యారు గతంలోనే కరక గూడెం మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు గతంలోనే టిడిపి పార్టీలో జాయిన్ అయ్యారు ఒక వ్యక్తికి ఎన్నిసార్లు కండవ కప్పుతారు బిజెపి నుంచి టిడిపిలోకి వచ్చిన కుటుంబాలను దీనిని వక్రీకరించి వైసిపి నుంచి వచ్చినట్టు ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటు దీనిని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఆలూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు మండలంలో నిన్న జరిగినటువంటి చేర్పుల విషయంలో వైయస్సార్సీపీ కుటుంబం నుంచి ఇంతవరకు ఎటువంటి వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ వీడి ఎల్లలేదని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, ఆవుల మరియదాసు, బిసి మాజీ డైరెక్టర్లు. అరవ వెంకట రామారావు, దీకొండ గంగాధర్ గారు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, అరవ దివాకర్ గారు, డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడు, నోముల కొండలరావు, వైసిపి నాయకులు కుడియం మోహన్, చామంతుల వెంకన్న, ఐతం రాజు శ్రీను, చిలకం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రావులపాలెం మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చ

## ఎస్ఐఆర్ కార్యక్రమం, కార్పొరేషన్ రుణాలు, హైవే పక్కన వైన్ షాపుల అంశాలపై సభ్యుల ప్రశ్నలు.




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల అధ్యక్షురాలు కర్రి లక్ష్మి వెంకట నాగదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజా సమస్యలు, వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై తహసీల్దార్‌ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన తహసీల్దార్, ఎస్ఐఆర్ ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మక కార్యక్రమమని, ఓటరు నమోదుకు సంబంధించి బీఎల్ఓలదే ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలున్నా తనను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. గత ఏడాది ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా రుణాలు మంజూరు కాలేదని జెడ్పీటీసీ సభ్యుడు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), జిల్లా స్థాయి అధికారులతో సంప్రదించి పూర్తి వివరాలు సేకరించి తెలియజేస్తామని చెప్పారు. జాతీయ రహదారికి సమీపంలో వైన్ షాపులు ఉండ కూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ రావుల పాలెం మండల పరిధిలో హైవేకు ఆనుకుని పలుచోట్ల మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయని, వాటి సంఖ్య కూడా అధికంగా ఉందని సభ్యులు ఎక్సైజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ అంశం తమ దృష్టికి ఇప్పటివరకు రాలేదని, విషయాన్ని పరిశీలిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

ప్రజాభూమి

జనరల్ 13

గురువారం 18, జూన్ 2026

# బొగ్గవారి గుంపులో చేతి పంపుకు సెంకుస్తాపన



ప్రజాభూమిప్రతినిధి–వి.ఆర్.పురం.

రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి సారధ్యంలో వాళ్ళ రంగారెడ్డి జడ్పిటిసి నిధులతో వి ఆర్ పురం మండలం ములకనపల్లి పంచాయతీ ములకనపల్లి గ్రామంలో బొగ్గవారి గుంపులో మండల కార్యదర్శి పాయం రామారావు ఆధ్వర్యంలో బుధవారం చేతి పంపు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి ఆకోజు భాగ్యలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ బీరకా సూర్య ప్రకాష్ రావు, మండల కార్యనిర్వహణ కార్యదర్శి తెల్లం అప్పారావు, సీనియర్ నాయకులు బొగ్గ కన్నయ్య , నాగమ్మ, సోమయ్య, రమేష్, జల్లి దూలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

ప్రవేట్ పాఠశాలకు ఎక్కడ తీసిపోకుండా వాటికి ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలు విద్యా అభివృద్ధి కల్పనలో అన్ని ఫలితాల్లో అగ్రగామిగా ఉన్నాయని, విఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో విద్యలో ఏవిధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై పలు చూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యులు అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వం ఎన్నడు లేనివిధంగా మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు మెరుగైన క్రమశిక్షణ, సువిశాలమైన పాఠశాల ప్రాంగణం, విఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొంతం అని ఆయన అన్నారు. పిల్లలు చదువులు కేవలం ఒక్క ఉపాధ్యాయులు మాత్రమే కాదని, వారి విద్యా అభివృద్ధిలో తల్లిదండ్రులు బాధ్యత కూడా అవసరం ఉందని గుర్తించాలని హెచ్ఎం సూచించారు. ప్రవేట్ పాఠశాలకు రాని పలితాలు ప్రభుత్వ విద్యాలయాలు నూటికి నూరు శాతం ప్రథమ స్థానం ఉంటుందని అటువంటి పాఠశాలలో చదివే అవకాశం ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులు భవిషత్ ప్రణాళిక బోధన విధివిధానాలు పై ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు వెంకటలక్ష్మీ, రాజేశ్వరి అనురాధా, సత్తిబాబు, ప్రసాద్, సుబ్బారావు, రాజేష్, చైతన్య, అన్వర్, శ్యామల, శ్రావణి, నవీన్, కృష్ణ, రమేష్, ఎ స్ చంద్రరావు, శిరోమణి, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని తప్పుదోవ పట్టిస్తున్న టిడిపి మండల ప్రెసిడెంట్..

## అబద్ధాల చేరికలపై తెలుగుదేశం మండలం కమిటీ' సమాధానం చెప్పాలి...!

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలో సీపీఎం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కర్ చౌకబారు రాజకీయాలకు తెరలేపారని సీపీఎం మండల కార్యదర్శి బాబు బోరయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం. సీతారామయ్య, మేకల నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు ఆవుల ఉపేంద్ర, మురళి, కర్నాటి శ్రీనివాసరావు, తాలూరి శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తరు.ఒక గిరిజన మహిళా ఎమ్మెల్యేను, కావాలనే తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తూ, ప్రజల్లో ఆమెను పలచన చేసేందుకు భాస్కర్ కుట్రలు పన్నుతున్నారని సీపీఎం నాయకులు మండిపడ్డారు.పొట్లవాయిగూడెం, కరకగూడెం, గొమ్ముఅయ్యవారిగూడెం గ్రామాల్లో సీపీఎం నుంచి భారీగా చేరికలు జరిగాయంటూ విడుదల చేసిన ప్రెస్ నోట్‌ను సీపీఎం మండల కమిటీ ఖండించింది. సీపీఎం నుండి టీడీపీ లో చేరింది ఎవరు, గొమ్ము అయ్యావారిగూడెం లేదా పరిసర గ్రామాల్లో సీపీఎం జెండా పట్టుకుని నడిచిన ఏ ఒక్క కార్యకర్త అయినా మీ పార్టీ కండువా కప్పుకున్నారా, చేరిన ఆ వ్యక్తులెవరో నిరూపించగలరా. సీపీఎం కుటుంబాలు అని ప్రస్తావించడం ఎంతవరకు సమంజసం పార్టీకి ఎలాంటి సంబంధం లేని అమాయక ప్రజలను, ఇతర పార్టీల వారిని చేర్చుకుంటూ.. వారిపై సీపీఎం' ముద్ర వేసి ప్రచారం చేసుకోవడం మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం కాదా. పేరుతో సహా బహిర్గతం చేయాలి,సీపీఎం పార్టీ నుండి చేరికలు జరిగాయని అధికారికంగా ప్రకటించారు కాబట్టి. చేరిన ఆ సీపీఎం నాయకులు లేదా కుటుంబాల పేర్లను తక్షణమే ఆధారాలతో సహా బహిర్గతం చేయాలి. ఎడవల్లి భాస్కర్ కుట్రలు ఎవరి కోసం, గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ అంటే గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కి మంచి గౌరవమే ఉంది. కానీ, స్థానిక టిడిపి మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కర్ తన ఉనికిని చాటుకోవడం కోసం, ఎమ్మెల్యే ని అభాసుపాలు చేయడానికి ఇలాంటి అబద్ధపు చేరికల డ్రామాలు రచించారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు, కేవలం పత్రికల్లో, సోషల్ మీడియాలో హైప్ తెచ్చుకోవడం కోసం ఇలాంటి అడ్డగోలు కట్టుకథలు అల్లితే చూస్తూ ఊరుకోం.



**ఎమ్మెల్యే గారి గౌరవాన్ని పోగొట్టొద్దు,**

గిరిజన మహిళగా ఈ ప్రాంత శాసనసభ్యురాలిగా ఎమ్మెల్యే శిరీష దేవి పై మాకు గౌరవం ఉంది. కానీ, ఆమె పక్కనే ఉంటూ సొంత లాభం కోసం చూసే ఎడవల్లి భాస్కర్ లాంటి నాయకులు రాసే తప్పుడు రాతలను నమ్మి, సీపీఎం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదు. గిరిజన ఎమ్మెల్యే గౌరవాన్ని పోగొట్టే పద్ధతిలో స్థానిక టిడిపి నాయకత్వం వ్యవహరిస్తోంది. ఇకనైనా అధికార బలాన్ని చూసుకుని ఇలాంటి మైండ్ గేమ్స్ ఆడటం మానుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడే సీపీఎం కార్యకర్తలను కదిలిస్తే ఊరుకునేది లేదని సీపీఎం మండల కమిటీ నాయకులు తెలియజేశారు.

# మాతృవియోగంతో బాధపడుతున్న జెడ్పిటిసికి ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి తల్లి ఇటీవల వయోభారంతో మృతి చెందారు, మాతృవియోగంతో బాధపడుతున్న జెడ్పిటిసి నీ బుధవారం రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి, మండల టిడిపి కుటుంబ సభ్యులు రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, బీరకా సూర్య ప్రకాష్ రావు, ఐ టి డి పి ఆకోజు భాగ్యలక్ష్మి, బొర్రా నరసింహారావు, జంగాల మల్లికార్జునరావు, ముత్యాల చంద్రశేఖర్, సవలం రాజేంద్రప్రసాద్, బొర్ర ఆదినారాయణ , భాను, రేపు శివ, పెట్ట ముత్యాలరావు, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రజల ప్రయాణాలపై ఎందుకీ వివక్ష

## –సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొండఈశ్వరులు



ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

గత నాలుగు రోజులుగా నిబంధనలకు విరుద్ధంగా పడవ నడుపుతున్నారని కారణంతో అధికారులు పడవని నిలుపుదల చేయటం జరిగింది పడవ వేలంపాట మొదలై గుత్తేదారునికి అవకాశం కల్పించి రెండు నెలలు దాటిన తర్వాత అధికారులకు ప్రయాణికుల భద్రతపై దృష్టి ఉంచడం అభినందనీయం కానీ ఈ ప్రాంత ఆదివాసి ప్రజలు సామాన్య ప్రజానీకులు పడవ నిలుపుదల చేయటం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పడవని నిలుపుదల చేసిన అధికారులు ప్రయాణికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తగ్గిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం ఇట్టి విషయాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వివారణ ఇచ్చే గుత్తేదారుడు అన్ని సౌకర్యాలు కల్పించే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా పడవ తిప్పాలని లేనిపక్షంలో స్థానిక ఎంపీడీవో ఆఫీసు సచివాలయాన్ని ప్రయాణికులతో ముట్టడిస్తామని ఇకనైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి ప్రత్యాయమ్మ ఏర్పాట్లు చేయాలని మండల సిపిఎం పట్టణ కార్యదర్శి కొండఈశ్వరులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు తాలూరి శ్రీనివాసరావు గడ్డిపాటి షణ్ముఖరావు తెల్లగాని నాగరాజు నోముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు 57 మేకలు మృతి.



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

పోలవరం జిల్లా వి,ఆర్ పురం మండలం రామవరం పంచాయతీ కోప్పల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం వచ్చిన బారి గాలి వానకు పిడుగు పడి 57 మేకలు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆకస్మాత్తుగా పెద్ద గాలివానతో పాటు ఉరుములు మెరుపులతో పాటుగా పిడుగు పడటంతో గిరిజన రైతులకు చెందిన మేకలు మృతి చెందాయి. కోప్పల్లి గ్రామానికి చెందిన కారం మరయ్య, సీతారామయ్య, సీతయ్య ఉయిక లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య, ఆసు సినమ్మి లకు చెందిన మేకలు పిడుగు పాటుకు మృతి చెందాయి. అప్పటి వరకు మంచిగా ఉన్న మేకలు ఒక్కసారిగా పిడుగు పడి మేకలు మృతి చెందాయని బాధితులు తీవ్రంగా విలపిస్తున్నారు. ఎంతో మంచిగా పెంచుకుంటున్న మేకలు మృతి చెందడం మమ్మలిని తీవ్రంగా నష్టపోయామని, మాజీవనాధారం మేకలు అని వాపోతున్నారు. పిడుగుపాటుకు మేకలు మృతి చెంది తీవ్రంగా నష్టపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ప్రజల సంతృప్తే కూటమి ప్రభుత్వానికి గీటురాయి

- రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం” జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థ రూపురేఖలు మారుతున్నాయని మంత్రి దుర్గేష్ ప్రశంస




ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా “రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం” కార్యక్రమంలో భాగంగా “విద్య”ను ప్రధాన అంశంగా కేటాయించి రాజమహేంద్రవరంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, లబ్ధిదారుల జీవితాల్లో వచ్చిన మార్పులను ప్రజలకు, నాయకులకు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, పారదర్శక పాలన, విద్య, వ్యవసాయం, మౌలిక వసతులు, మహిళా సాధికారత, ఉపాధి కల్పన తదితర రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు చేరవేసేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోందన్నారు. విద్యారంగంలో సాధించిన పురోగతి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల విశేషాలను ప్రతిబింబించే స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు ఒక మంచి సుపరిపాలన అందుతోందని చెప్పుకొచ్చారు. గత సర్కారు అసమర్థ నిర్వాకాలు.. నేటి ప్రభుత్వం సాధిస్తున్న అద్భుత ఫలితాల వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిఒక్క హామీని అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామని.. లబ్ధిదారుల ముఖాల్లో ఆ ఆనందం స్పష్టంగా కనిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఊహించిన దాని కంటే.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి రెండేళ్లలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపినట్లు తెలిపారు. ముఖ్యంగా దేశంలోనే ఓ విజనరీ ముఖ్యమంత్రిగా పేరుపొందిన నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈ విభజిత ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళుతోందని చెప్పుకొచ్చారు. ఓవైపు చంద్రబాబు దార్శనికత, మరోవైపు పేదల కోసం పరితపించే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్., ఇంకోవైపు కేంద్రం నుంచి సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు కితాబిచ్చారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, పింఛన్ల పంపిణీ, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు ఇలా రెండేళ్లలో 20 ఏళ్లకు సరిపడా సంక్షేమాభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చూపామన్నారు. . గతంలో పదవ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వం యూనిఫాం అందించేదని.. కానీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా యూనిఫాం, సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనూ శాస్త్ర సాంకేతిక, ఆవిష్కరణ నైపుణ్యాలను పెంపొందించేలా కృత్రిమ మేధ(ఏఐ) పాఠ్యాంశాలు వంటివి చేర్చడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థుల నైపుణ్యాల పెంపు, మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించడం వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఏనాడూ డీఎస్సీ గూర్చి ఆలోచన చేయలేదని.. ఈ ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ ప్రకటించి, 16,393 టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు వివరించారు. ఇలా పేదలు, విద్యార్థులు, రైతులు, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అన్నారు. 2029 నాటికి పేద యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఓ కమిటీని ఏర్పాటు చేయగా.. అందులో తాను ఓ సభ్యుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో నూటికి నూరు శాతం సఫలీకృతమవుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇటువంటి అద్భుత కార్యక్రమాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం పదికాలాల పాటు చల్లగా ఉండేలా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆడంబరాలుకు దూరంగా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదినోత్సవ వేడుకలు ఆడంబరాలకు దూరంగా కూటమి శ్రేణులు, అబిమానులు , అధికారులు మద్య ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, అధికారులు, కూటమి నాయకులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి సుభాష్ జన్మదినోత్సవం వినూత్నంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండి ప్రజలకు మేలు చేసే సేవా పనులు చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఏఎంసీ డైరెక్టర్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్య నారాయణ దంపతులు, నియోజకవర్గ పరిశీలకులు మజ్జి పద్మావతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) పలువురు ప్రముఖులు మంత్రి సుభాష్‌ను కలిసి పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభిమానుల కోరిక మేరకు భారీ కేక్ కట్ చేసి అభిమానులతో ఆనందం పంచుకున్న మంత్రి సుభాష్.

**సేవా కార్యక్రమాలతో వినూత్నంగా జన్మదిన వేడుకలు**

మంత్రి సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు, దంత వైద్య శిబిరం, జనరల్ మెడిసిన్ మెడికల్ క్యాంపు, పేదలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించారు.మహిళా సాధికారత లక్ష్యంగా మహిళా అడ్డా కార్యక్రమం ద్వారా సుమారు 100 మంది మహిళలకు చిరు వ్యాపార అవకాశాలు కల్పించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, సహారా సంస్థల సహకారంతో రూ.20 లక్షల వ్యయంతో స్థానిక వి ఎస్ ఎమ్ కళాశాల సమీపంలో "సూపర్ మిల్లెట్ కేఫ్"ను ప్రారంభించి మహిళలకు అందజేశారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన లక్ష్యంగా మిల్లెట్ కేఫ్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



**త్వరలో రూ.2 కోట్లతో పరిశ్రమ స్థాపన**

స్ప్రైసెస్ కంపెనీ భాగస్వామ్యంతో సుమారు రూ.2 కోట్ల పెట్టుబడితో పరిశ్రమను ఏర్పాటు చేసి మరింత మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి ప్రకటించారు. వసుధ ఫార్మసీ సీఎస్ఆర్ నిధుల ద్వారా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేస్తామని తెలిపారు. అలాగే స్వచ్ఛమైన తాగునీటి కోసం పట్టణంలో 50 వరకు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



జన్మదిన వేడుకల వేదికపై కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం పితానివారి పాలెం కు చెందిన అన్నా చెల్లెలు కుప్పల నాగ శేఖర్, ఒత్తుల భవాని ఇరువురు కిడ్నీ బాధితులకు రూ.1.50 లక్షల విలువైన చెక్కును మంత్రి సుభాష్ అందజేశారు. ముఖ్యమంత్రి జీవన ధార కార్యక్రమం ద్వారా కిడ్నీ మార్పిడికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.కళాశాలకు వెళ్లే విద్యార్థులు సురక్షితంగా బస్టాండ్‌కు చేరుకునేందుకు మూడు ఆటోలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, చైర్మన్ సహారా ఎన్జీవో ఎం శంకర్, ప్రాజెక్టు మేనేజర్ తాడూరి సాహిత్ గౌడ్, వాసంశెట్టి శ్రీ సత్య, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జగ్గంపేట సీహెచ్సీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

## వైద్య సేవలు, సదుపాయాలపై రోగులతో ఆరా!

ప్రజాభూమి ప్రతినిధి – జగ్గంపేట

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఆసుపత్రి ద్వారా అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఇతర సదుపాయాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలతో మాట్లాడు వివరాలు ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అక్కడి ప్రధాన వైద్యులు డాక్టర్ ప్రణీత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలపై వైద్య సిబ్బందితో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ వైద్య సేవ నిమిత్తం ఆసుపత్రికి వస్తున్న ప్రజలకు నూరు శాతం నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రి జాతీయ రహదారికి కొద్దిగా దూరంగా ఉండటం వల్ల రోగులు, గర్భిణీలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని నివారించడానికి త్వరలోనే ఆసుపత్రి సమీపంలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రిలో పోస్టుమార్టం కేంద్రం వద్ద



ఫ్రీజర్ బాక్స్ సౌకర్యాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, అత్యవసర సమయాల్లో రోగులను తరలించడానికి ఆసుపత్రి ఆవరణలోనే నిరంతరం అంబులెన్స్ (108) అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆసుపత్రిలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వర లోనే స్టాఫ్ నర్సుల నియామకం చేపడతామ న్నారు.ప్రజలకు మరింత నాణ్యమైన, వేగవం తమైన వైద్య సేవలు అందించేలా వైద్యాధికా రులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 లక్షలతో లెప్రసీ బాధితులకు 36 ఇళ్ల మరమ్మతులు

## మంత్రి సుభాష్ జన్మదిన వేడుకల్లో గృహాల పునఃప్రారంభం.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో సువార్తపేట లెప్రసీ కాలనీలో 36 ఇళ్లు వర్షాకాలంలో కారిపోతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, తమ సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల స్పందించిన ఆయన రూ.12 లక్షల వ్యయంతో 36 ఇళ్లకు మరమ్మతులు చేయించారు.దీంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మరమ్మతులు పూర్తయిన గృహాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



సుభాష్ మాట్లాడుతూ ఇళ్లు పాడైపోయి అవస్థలు పడుతున్న 36 కుటుంబాలకు గృహాలను మరమ్మతులు చేయించి తన పుట్టినరోజు సందర్భంగా పునఃప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో వివక్షకు గురవుతున్న లెప్రసీ బాధితుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం సంతోషకరమని పేర్కొన్నారు. గడిచిన 30 సంవత్సరాల్లో ఏ రాజకీయ నాయకుడు తమ వైపు చూడలేదని, తమ బాధలను అర్థం చేసుకుని ఇళ్లను బాగు చేయించిన ఈ సేవను జీవితాంతం గుర్తుంచుకుంటామని బాదిత కుటింబీకులు అన్నారు.ఈసందర్భుగా మంత్రి సుభాష్ జన్మదిన సందర్భంగా రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు జాస్తి విజయలక్ష్మి, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీశంకర్, వాసంశెట్టి బాల, కుడిపూడి ఫణితేజ, వాసంశెట్టి చంద్రశేఖర్, చింతాకుల ప్రకాష్, కాంద్రేగుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులకు వాకర్స్ క్లబ్, పాలకొల్లు సాయం

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణం బిఆర్ఎంవిఎం ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న పేద విద్యార్థి కె.మధుసూదన్ బాబు కు 7 వేల రూపాయల విలువైన సైకిల్‌ను మరియు అనారోగ్యం తో బాధపడుతున్న డి ఎన్ ఆర్ మహిళా కళాశాల లో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని బాలి ధన లక్ష్మి కి అవసరమైన 7 వేల రూపాయల విలువైన మందులను బుధవారం కొత్త కుళాయి చెరువు వద్ద వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,సభ్యులు జవ్వాజి కల్యాణ్, నంబూరి గంగాపవన్, కఠారి నాగేంద్ర కుమార్,సోమంచి శ్రీనివాస శాస్త్రి ధనాని సూర్య ప్రకాష్, కర్రి కిరణ్ తదితరులు పాల్గొన్నారుద.

# లొల్ల హైవే ఛానల్ పూడికతీతకు శ్రీకారం

- ఈతకోట చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన.
- నియోజకవర్గంలో రూ.3 కోట్లతో డ్రైన్ల ఆధునీకరణ చేపడుతున్నాం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో నీటి పారుదల వ్యవస్థ బలోపేతం, చెరువుల ఆధునీకరణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం మండలం సీఆర్సీ రోడ్డులో రూ.7 లక్షల వ్యయంతో చేపట్టిన లొల్ల హైవే ఛానల్ పూడికతీత పనులను బుధవారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువల్లో పూడికతీత చేపట్టడం ద్వారా చివరి ఎకరా వరకు సాగునీరు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జల వనరులను కలుషితం కాకుండా ప్రజలంతా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఈతకోట గ్రామంలో సహస్ర ప్రాపర్టీస్ ఆధ్వర్యంలో



రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న చెరువు ఆధునీకరణ, సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చెరువు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసి పార్కును సుందరీకరించడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.3 కోట్లతో డ్రైన్ల ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడించారు. వ్యవసాయం, నీటి పారుదల వ్యవస్థలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే డేటాపై అభ్యంతరాలకు అవకాశం

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



గత డిసెంబర్‌లో ప్రారంభమై పూర్తయిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) డేటాను ప్రజల పరిశీలనార్థం ఈ నెల 18న సంబంధిత స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి సలాం తెలిపారు. అనంతరం ఈ నెల 19న మండలంలోని అన్ని స్వర్ణ గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో సదరు డేటాకు ఆమోదం పొందనున్నట్లు పేర్కొన్నారు. డేటాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు అర్జీల రూపంలో సమర్పించవచ్చని తెలిపారు. అందిన అభ్యంతరాలను పరిశీలించి, కులేతర అంశాలకు సంబంధించినవి ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు, కుల సంబంధిత అంశాలకు సంబంధించినవి ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకు ధృవీకరించి పరిష్కరిస్తామని చెప్పారు. కావున మండల ప్రజలందరూ ఈ నెల 19న తమ స్వర్ణ గ్రామాల్లో జరిగే గ్రామసభలకు హాజరై, తమ కుటుంబాలకు సంబంధించిన వివరాలను పరిశీలించి అవసరమైతే అభ్యంతరాలను తెలియజేయాలని సలాం కోరారు.

# డయేరియా నియంత్రణలో క్షేత్రస్థాయి సిబ్బందే కీలకం

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఈనెల 16 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా (ప్రతిసార ఆపండి) ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పాత్ర అత్యంత కీలకమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. టీనా తెలిపారు. బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డయేరియా నివారణ, లక్షణాల గుర్తింపు, ఓఆర్ఎస్ ద్రావణం వినియోగం, జింక్ మాత్రల పంపిణీ, చిన్నారుల్లో




డీహైడ్రేషన్ గుర్తింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారుల కుటుంబాలను సందర్శించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందజేయడంతో పాటు పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం ప్రాధాన్యంపై తల్లిదండ్రులకు సూచనలు చేయాలని చెప్పారు. అలాగే ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తుగా అర్హులైన చిన్నారులను గుర్తించి 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు హెచ్.వి. రమణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భుక్య నాగమణికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండలం పరిధిలోని బూరుగువాయి గ్రామానికి చెందిన భుక్య నాగమణికి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.బాధితురాలు భుక్య నాగమణికి రూ. 30,786/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరవగా , ఆ చెక్కును గ్రామంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఏటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కనితి మధు పాల్గొని బాధితురాలికి చెక్కును అందజేసి పరామర్శించారు.ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తుందని , అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ సకాలంలో అందేలా చూస్తాం అని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షులు ఉండేటి రమేష్ , ఉండేటి వెంకన్న తేజావత్ బిక్షం , బోడ లింగయ్య , బాదవాత్ సూర్యం , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. సాయం అందుకున్న భుక్య నాగమణి ప్రభుత్వానికి ,రంపచోడవరం యం యల్ ఎ శిరీష దేవికి , టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 12 రోజులుగా కనిపించని చిన్నారి జ్ఞానేశ్వరి.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



ప్రజాభూమి ప్రతినిధి–తుని

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం దొండవాక పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన చిన్నారి జ్ఞానేశ్వరి గత 12 రోజులుగా కనిపించకపోవడం ఎంతో బాధాకరమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు శ్రీ దాడిశెట్టి రాజా ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఆయన అగ్రహారం గ్రామంలోని చిన్నారి నివాసానికి వెళ్లి, తీవ్ర ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, పాప కచ్చితంగా క్షేమంగా దొరుకుతుందని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ... పసికందు అదృశ్యమై ఇన్ని రోజులైనా ఇంకా ఆచూకీ లభించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు, పోలీస్ యంత్రాంగం మరింత చురుకుగా స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను వేగవంతం చేసి, చిన్నారి జ్ఞానేశ్వరిని త్వరగా సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని ఆయన కోరారు.

## 195 మంది రైతులకు లబ్ధి.. ఖాతాల్లోకి రూ.23.50 కోట్లు..

### –హామీ నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ యనమల దివ్య..

ప్రజాభూమి ప్రతినిధి–తుని



తుని నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్ఈజడ్ భూనిర్వాసితుల సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య చొరవతో భూనిర్వాసితులకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్న ఎమ్మెల్యే, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఈ ఆర్థిక పరమైన సమస్యకు ముగింపు పలికారు. ఎస్ఈజడ్ భూసేకరణలో భాగంగా 195 మంది రైతులకు సంబంధించిన 129 ఎకరాల భూమికి గతంలో ప్రభుత్వం ప్రకటించిన పరిహారంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నాటి ధరలకు అంగీకరించక, ఎకరానికి రూ.10 లక్షల నుండి రూ.30 లక్షల వరకు డిమాండ్ చేస్తూ పరిహారం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో రైతులకు పూర్తి న్యాయం చేయడమే ధ్యేయంగా ఎమ్మెల్యే యనమల దివ్య ప్రత్యేక చర్యలు చేపట్టారు.సమస్య తీవ్రతను గమనించిన సీనియర్ నేత యనమల రాజేష్ నేతృత్వంలో రైతులు, అధికారులు, ఎస్ఈజడ్ ప్రతినిధులతో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుదిరిన రైతుల అంగీకారాన్ని యనమల దివ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పం దించిన ముఖ్యమంత్రి, ఎకరానికి రూ.18 లక్షల చొప్పున చెల్లింపు జరిపేందుకు అంగీకరిస్తూ జీవో జారీ చేశారు.దీని ద్వారా 129 ఎకరాలకు గానూ సుమారు రూ.23 కోట్ల 50 లక్షల పరి హారం త్వరలోనే నేరుగా ఆయా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానుందని యనమల దివ్య తెలి పారు. చాలా కాలంగా నలుగుతున్న ఈ కీలక సమస్యను పరిష్కరించి, రైతు పక్షపాతంగా నిలిచి న ఎమ్మెల్యేకు ఎస్ఈజడ్ రైతులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు..

## కూటమి పాలనలో మిత్ర అధర్మం చేస్తున్న టిడిపి

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం.



మండలంలోని మిత్రధర్మం, మండల తెలుగుదేశం పార్టీ. చాలా బాగా పాటిస్తుంది. మా క్రియ శీల సభ్యులను, పార్టీ లో జాయించేసుకొని, ఎన్డీఏ కూటమికి, కార్యకర్తలకు ఏ సంకేతం పం పించాలను అనుకుంటున్నారు. కూటమి కార్యకర్తలను ప్రలోబ పెట్టి జాయిన్ చేసుకోవటం వల న, టీడీపీ రాష్ట్ర పార్టీ సూచనగా భావించాలా, మా పార్టీని నిర్వీణ్యం చేయమని అధిష్టాన ఎజెం డా నా, బహిర్గతం చేయండి. ముస్కులో గుద్దులాట ఎందుకు, వివరణ ఇవ్వండి అంటూ మం డల బిజెపి సీనియర్ నాయకులు నోముల రాంబాబు పార్టీ మండల అధ్యక్షుడు పవన్ ఒక పత్రి క ప్రకటనలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నోముల సత్యనారాయణ దారయ్య పాల్గొన్నారు.